శ్రీ పి. వి. నరసింహారావు.— మొన్న రాష్ట్రపతిగారి వెంట నేను విశాఖపట్నం వెళ్ళినప్పుడు నేవల్ అథారిటీస్ నన్ను అడిగారు-ఆ హాస్పిటల్ భవనం మీరు మాకు ఇచ్చేయండి, మేము కూడా అక్కడ ఒక హాస్పిటలు నడుపుకుంటాము. అవసరమున్నది. కొన్ని వేల మంది కార్మికులు మా వారు ఉన్నారు. కాబట్టి హాస్పిటలు నడుపుకోడానికి మాకు అమ్మినా సరే లేకపోతే ఏదో విధంగా యిచ్చినట్లయితే హాస్పిటల్ పెట్టుకుంటాము అన్నారు. అప్పటికి నాకు యీ 30 బెడ్స్, తక్కువ స్టాఫు విషయం నాకు తెలియదు. నేను వారితో పరిశీలిస్తాను అని చెప్పాను. ఒక వేళ వీరి దగ్గర డబ్బు లేక హాస్పిటల్ నడిపించే పరిస్థితి లేకపోతే అక్కడ ప్రజానీకానికి పనికివచ్చే విధంగా నేవల్ అథారిటీస్ నడిపేటట్లు వుంటే సంప్రతించి ఏర్పాటు చేస్తే బాగుంటుందని నాకు యిప్పుడు వారు చెప్పిన దానిని బట్టి తోస్తున్నది, దానిని పరిశీలిస్తాను.

శ్రీ వి. సన్యాసిరావు:— నేవల్ వారికి అప్పగిస్తే వారు సివిలియన్సును రానివ్వరు. సివిల్ హాస్పిటల్‌గానే వుంచితే మంచిదికదా?

శ్రీ పి. వి. నరసింహారావు — ఇ. ఎస్. ఐ. హాస్పిటల్ కూడా సివిలియన్సుకు ఉపయోగపడేది కాదు. అదీ వర్కర్సుకు మాత్రమే. మన వారికి నష్టం చేసుకొని వారికి యివ్వడం కాదు కాని రెండు మూడు సంవత్సరాలనుంచి అవసరం లేదు, నడపమనే పద్ధతిలో. స్కెలిటన్ స్టాఫుతో 30 బెడ్స్ హాస్పిటల్ అంటే అంత పెద్ద భవనాన్ని ఇతర సౌకర్యాలనూ వృథా చేయడం కంటే ఏ విధంగా సద్వినియోగం చేయాలనేది ఆలోచిస్తే మంచిదనుకుంటున్నాను.

WAGES PAID TO AGRICULTURAL LABOUR IN THUMMALAGUNTA ESTATE

923—

* (2485—(Q) Q — Sri R. Satyanarayana Raju (Narasapur) :- Will hon the Chief Minister be pleased to state

(a) the number of agricultural labourers (Palerlu) working in the Thummalagunta Estate in Katuru, Thummalagunta, Bonupalli and Kutipudi villages of Sri Kalahasti Taluk.

(b) the rates at which monthly wages are being paid to them and

(c) the number of times the Dist Labour Officer visited these villages during 1971 and examind their conditions ?

Sri P V Narasimha Rao —

(a) & (b)

	No of permanent Farm Servants	No of casual Labour.	Annual wages for permanent servants.	Wages paid to casual labour
Estate lands at Thummalagunta & Kutipudi villages.	7	15 (for 4 months) in a year	Rs 750 to Rs- 850.	Rs. 2 50 to Rs 5 00 per day.
Lands owned by Private Ryots.				
at Katuru village	21	139	Rs. 700 to Rs 800	—do—
at Bonupalle village.	14	65.	—do—	—do—

(c):- These villages were not visited previously during 1971 or during the previous years by the Dist. Inspector of Labour.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— ఎస్టేటులో వున్న వర్కర్సుకు ప్రస్తుతం వున్న రేట్సుకూ గవర్నమెంటు నిర్ణయించే రేట్సుకూ వ్యత్యాసం ఎంత వున్నది? నేను యీ ప్రశ్న పంపిన తరువాత లేబరు ఆఫీసరు వెళ్లివుంటాడు తప్ప అంతకు ముందు వెరిఫికేషను చేయడంగాని. అమలు చేయడానికి చర్యలు తీసుకోవడం కానీ జరగక అశ్రద్ధ జరుగుతోంది, వర్కర్సు కంప్లయింటు కూడా యిదే. తగు చర్య తీసుకుంటారా?

Sri P. V. Narasimha Rao .— "These villages were not visited previously during 1971 or during the previous years by the District Inspector of Labour,', .. నేను చెప్పాను కదా. అంతే. వారు ప్రశ్న పంపిన తరువాతనే హడావిడిగా వెళ్లి తీసుకువచ్చి వుంటాడు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అగ్రికల్చరల్ లేబరుకు మినిమం వేజెస్ యాక్టు చేశారు. రోజుకు ఒక రూపాయికూడా పడని పరిస్థితులలో కొన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. ఆ వున్న చట్టాన్ని కూడా అమలు చేయించడానికి మెషినరీ లేదు. గత అయిదు సంవత్సరాలుగా యీ శాసనసభ ఫ్లోర్‌మీద మొత్తుకుంటున్నాకూడా అమలు కావడం లేదు. వీరు యెక్కువ పాపులేషను కలిగివుండగా కూడా వీరికి నోరు లేదనే కారణంతో వీరిని నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నదా? మినిమం వేజస్ యాక్టును సవరించి అమలు చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఇప్పుడు సవరించడం గురించి ఏమీలేదు కాని అమలు జరపడానికి యింతకంటే గట్టి చర్యలు ఏమి తీసుకోవాలో పరిశీలిస్తాము.

LOSS OF MILK IN VIJAYAWADA DEPOT

924—

* 2306 Q — Sri Vavilala Gopala Krishnaiah :— Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the quantity of milk lost in the Vijayawada Depot during the month of June, 1971 due to spoiling or loss in transit in trains and the cost of the same; and

(b) what are the reasons for the loss ?

The Minister for Agriculture (Sri Kakani Venkataratnam) :-

(a) Nil Sir

(b) Does not arise.

శ్రీ కె. వెంకటరత్నం :— ఎ. రైలు రవాణాలవల్లగానీ యితర రవాణాలవల్లగానీ పాలు ఏమీ చెడిపోలేదు.

బి. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య .— నిజంగా చెడిపోలేదా లేక చెడిపోయినట్లు లెక్కలలో వ్రాయలేదా?

శ్రీ కె. వెంకటరత్నం :— ఏమి చెడిపోలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— పత్రికలలో వచ్చింది, కావలసినంత ఆందోళన జరిగింది. చాలా నష్టపడ్డాము అనుకున్నాము, ఆఫీసర్సుమీద చర్య తీసుకోవడం జరిగింది. ఇప్పుడు ఏమీలేదంటే ఏమి చేస్తాము ?

శ్రీ కె. వెంకటరత్నం :— గౌరవ సభ్యులకు ఎట్లా తెలిసిందో కాని రవాణాలో గానీ, వానలో వచ్చినప్పుడు గానీ ఎప్పుడు కూడా పాలు చెడిపోలేదు. ఏదైనా వారికి తెలిసివుంటే వివరంగా మాకు అందజేస్తే దానిని గురించి యెంక్వయిరీ చేస్తాము. ఇంత వరకు ఏమి చెడిపోలేదని మాత్రం చెబుతున్నాను.

శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :— ట్రాన్సిట్‌లో చెడిపోయినట్లు కాదు. కానీ సవరేజ్ అని, స్పాయిలింగు అని కూడా రేటు కట్ చేసి యివ్వడం జరుగుతున్నది. పాలు పులిసి పోయాయని - టెస్ట్ చేయడానికి కలెక్టింగ్ సెంటర్సులో ఎక్విప్‌మెంటు లేదు. సవరేజస్‌వల్ల - చెడిపోతున్నాయనేది మంత్రిగారి దృష్టికి వచ్చిందా ?

శ్రీ కె. వెంకటరత్నం :— గ్రామాలలో పాలు పులిసిపోవడం వేరు. బెజవాడ డిపోకు వచ్చిన తరువాత హైదరాబాదుకు పంపించేటప్పుడు కానీ, మరొకప్పుడు కానీ ఏమీ చెడిపోలేదు గ్రామాలలో యెక్కడైనా లాస్ అయితే - క్రొత్తగా యీనిన గేదెల పాలు కలిస్తే యెప్పుడైనా చెడిపోతాయి. అంతకంటే ఏమీ లేదు.

శ్రీ వై. వెంకటరావు :— గ్రామాలలో పాలు బాగానే వున్నాయని తీసుకుంటు న్నారు. కాని ఇక్కడ సవరేజస్ అనీ మరొకటని రేటు కట్ చేస్తున్నారు. డబ్బు తక్కువ యిస్తున్నారు. కదా'

శ్రీ కె. వెంకటరత్నం :— అది వేరే ప్రశ్న.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) .— నెల్లూరు మిల్క్ ప్రాజెక్టులో లక్ష రూపాయలు గల్లంతు అయినట్లు నాకు జ్ఞాబు వచ్చింది. మిల్క్ ప్రాజెక్ట్సు వున్నచోట్ల లోకల్ యూనిట్సులో వుండనీయకుండా మొత్తం అంతా విజయవాడకు తరలించడంలోని భావమేమిటి ?

శ్రీ కె. వెంకటరత్నం :— దానికి వేరే ప్రశ్న వేయాలి.

శ్రీ ఎ. మాధవరావు :— అనంతపురం, కృష్ణా, నెల్లూరు జిల్లాలనుంచి విజయవాడకు సెంట్రలైజు చేసి తేవడంలోని ఉద్దేశం యీ లాసెస్ కోసమని చెప్పే పరిస్థితి వున్నది కదా ?

శ్రీ కె. వెంకటరత్నం :— అదేమీ లేదు.

శ్రీ ఎ. మాధవరావు :— మేము వున్నాయని చెబుతున్నాము. నెల్లూరులో ప్రాజెక్టు వున్నది కదా. అక్కడనుంచి బెజవాడకు ఎందుకు తీసుకురావాలి?

శ్రీ కె. వెంకటరత్నం:— నెల్లూరునుండి పాలు తేవడం లేదు. నెల్లూరులో మిగడతో కూడుకున్న పాలు వుంటే వెన్న తీయడానికి అక్కడ పనిముట్లు లేవు కనుక యిక్కడకు వస్తూ ఉంటాయి: అట్లా వస్తాయి కాని పాలుగా మాత్రం తేవడం లేదు.

STARTING OF AUTONOMOUS MILK CORPORATION

925—

* 2381 Q — Sarvasri S. Vemayya, R. Satyanarayana Raju and Dhanenkula Narasimham (Udayagiri) :— Will the hon. Minister for Agriculture be pleased to state ·

(a) whether there are any proposals with Government to start an autonomous Milk Corporation for the production, Processing and marketing of Milk and Milk products in the State now ; and

(b) if so, the details of the scheme ?

(Sri Kakani Venkataratnam) ,—

(a) & (b) Proposals are under consideration of the Government

శ్రీ కాకాని వెంకటరత్నం:— ఎ. బి. ప్రతిపాదనలు ప్రభుత్వం ఆలోచనలో ఉన్నాయి.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి.— ఇప్పటికే ఈ పురాలు, అంతఃపురాలతో వేగలేక పోతున్నాము. కార్పొరేషన్స్ అంటే ప్రభుత్వంలో వేరే ప్రభుత్వాలు, అవి ఇష్టా రాజ్యాలుగా ఉన్నాయి. కేవలం వ్యాపార సంస్థలుగా మాకు లాభం లేదు, కాబట్టి నష్టం వస్తున్నది కాబట్టి పెంచుతున్నాము అనే పద్ధతిలో ఆలోచిస్తున్నారు. మిల్క్‌కు సంబంధించి కార్పొరేషను పెట్టడం చూసుకుంటారా ?

శ్రీ కాకాని వెంకటరత్నం — ఆలోచనలో ఉంది. ఫైనల్‌గా తేల్చలేదు.

శ్రీ టి. ఎన్ మూర్తి : — మొదట మిల్క్ కార్పొరేషన్ పెడతాము అన్నారు. క్రితంసారి వదిలి వేసాం అన్నారు. మరల ఆలోచనలో ఉంది అంటున్నారు. ఏమిటి రోజు రోజుకు ఈ మార్పులు ?

శ్రీ కాకాని వెంకటరత్నం.— రోజు రోజుకు ఒక పాలసీ అవలంబించ లేదు. కార్పొరేషన్ చేయాలి అని అన్నప్పుడు రీజనల్ కమిటీవారు మా పర్మిషన్ లేకుండా చేస్తున్నారని వారు అభ్యంతరం చెప్పారు. ఈ శాసనసభలోనే శాసనసభ్యులు కలిసి ఒక పెద్ద మహజరు బ్రహ్మానందరెడ్డిగారికి యిచ్చారు. అది ఆలోచనలో ఉంది. ఇంతవరకు కేబినేట్ ఏమి డిసైడ్ చేయలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మేము ఆలోచన విరమించుకున్నామని అప్పటి ముఖ్యమంత్రిగారు చెప్పారు. మరల ఆలోచనలో ఉందా? మినిష్ట్రీ మారినప్పుడు పాలసీలు మారవచ్చును అనుకోండి. అటువంటిదేదైనా జరిగిందా?

శ్రీ కాకాని వెంకటరత్నం:— అప్పుడు కూడా మానుకోలేదు. ఆలోచనలో పెట్టాము. మరొకసారి ఆలోచనలో ఉంచారు.

STOCKS OF CHEMICAL FERTILISERS ETC MISSING FROM AGRICULTURE DEPOT AT NANDYAL

926—

* 2472 Q — Sri G Thimma Reddy (Allagadda) — Will the hon Minister for Agriculture be pleased to state .

(a) whether the Government are aware that paddy, chemical fertilisers, insecticides etc , worth one lakh rupees were found missing from the Agriculture Depot at Nandyal, Kurnool District

(b) if so, the persons responsible for this, their designations and the places where they are working at present

(c) the period in which the said losses had occurred

(d) whether any official had inspected the depot during the said period.

(e) if so, their remarks :

(f) if not, the reasons therefor ;

(g) whether the Government are aware of the letter left behind by Sri V. Subbaiah, Depot Clerk, who was working at Nandyal and transfered to Thangedancha, and who died due to drinking of endrine, explaining about the missing of the above stocks , and

(h) if so, the action taken thereon ?

(Sri Kakani Venkataratnam) —

(a) Yes The estimated loss is about Rs 83,000-51

(b) Sri K M Eswara Rao, former Agricultural Assistant, Nandyal now working as Agricultural Extension officer, Adoni, in Kurnool District.

2 Sri N. Anjaneya Sarma, former Agricultural Asst., Nandyal now working as Agricultural Assistant, Multiple Cropping, Kurnool

(c) The loss is reported to have occured during 12-5-69 to 11-11-70

(d) No

(e) Does not arise.

(f) Physical verification was conducted by the District Agricultural Officer on 11-5-69 Hence no inspection was made during the period 12-5-69 to 11-11-70

(g) Yes

(h) The Farm Superintendent, Tangadancha has informed the Director of Agriculture that late Sri V. Subbaiah has left behind a letter stating that no one was responsible for his death. This letter was reported to have been taken away by the Police for their enquiries As such no action could be initiated in this regatd by the Department The Police Department after enquiries have concluded that this was a clear case of suicide and hence dropped further action in the matter. However a copy of the letter under reference is obtained by the Director of Agriculture to examine as to what further action is to be taken on the basis of this letter in relation to the deficits that have been noticed in the depot at Nandyal

శ్రీ కాకాని వెంకటరత్నం .— ఎ - తెలుసును. నష్టపడిన వాటి విలువ రు. 51941-49 లు. బి - నంద్యాలలో ఇదివరకు వ్యవసాయ అసిస్టెంటుగా ఉన్న కె. ఎమ్ ఈశ్వరరావు అనే ఆయన ఇప్పుడు కర్నూలు జిల్లా ఆదోనిలో వ్యవసాయ విస్తరణాధికారిగా పనిచేస్తున్నారు. రెండవవారు, నంద్యాలలో ఇదివరకు వ్యవసాయ అసిస్టెంటుగా ఉన్న అంజనేయ శర్మ అనే ఆయన ఇప్పుడు కర్నూలులో బహుళ పంటల వ్యవసాయ అసిస్టెంటుగా పనిచేస్తున్నారు. సి- 12-5-69 నుంచి 11-11-71 కాలములో పోయినట్లు తెలియచేయబడింది. డి- లేదు. ఇ- ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎఫ్- 11-5-69 న జిల్లా వ్యవసాయ అధికారి ఎ. జయరాం స్టాక్ సరిచూసారు. అందుచేత 12-5-69 - 11-11-70 మధ్య కాలంలో తనిఖీ జరగలేదు. జి. తెలుసును. హెచ్. స్వర్గీయ వి, సుబ్బయ్య తన మరణానికి ఇతరులు బాధ్యులు కారని తెలియజేస్తూ 12-11-70 న ఒక ఉత్తరం వ్రాసి ఉంచినట్లు తంగిడంచలోని ఫారం సూపరింటెండెంటు వ్యవసాయ డైరెక్టరుకు తెలియచేసినాడు. ఆ ఉత్తరాన్ని పోలీసులు దర్యాప్తు కోసం తీసుకెళ్ళినట్లు తెలుస్తున్నది,

శ్రీ సి వి. కె. రావు:— హెచ్ కి సమాధానం లేదు. ఇటువంటి సమాధానాలు టేబిల్‌పై పెడితే బాగుంటుంది.

శ్రీ కాకాని వెంకటరత్నం.— హెచ్ గురించి చెప్పాను. ఆ విషయమై ఉత్తరము తీసుకువెళ్ళి పోలీసులు ఎంక్వైరీ చేసి ఆయన ఆత్మహత్య చేసుకుని చనిపోయారని నిర్ధారణ చేసి చెప్పారు.

శ్రీ సి. వి. కె రావు:— ఇంత గోల్మాల్ జరిగింది కదా. లక్షలు మాయమైనాయి కదా. ఏమి చర్య తీసుకున్నారు? ఆత్మహత్య చేసుకుని చనిపోయాడనేది ఏమి సమాధానం?

శ్రీ కాకాని వెంకటరత్నం:— పోలీసులు తీసుకువెళ్ళారు. ఎంక్వైరీ చేసారు. ఈ విషయంలో వ్యవసాయశాఖ ఏట్టి చర్య తీసుకోడానికి వీలుకాలేదు. ఆయన వ్రాసిన

ఉత్తరం బట్టి ఏమి చేయడానికి వీలులేక ఆగారు. పోలీసులు దర్యాప్తు చేసిన మీదట సుబ్బయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారణ అయినది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి — లక్ష రూపాయల గల్లంతు గురించి విచారణ జరగాలి కదా.

శ్రీ కాకాని వెంకటరత్నం — ఆగండి చెబుతున్నాను కదా. ఆ కారణం చేత ఈ విషయమై తదుపరి పోలీసు చర్య విరమించడం జరిగింది. నంద్యాల డిపోలో కను గొన్న వాటిని గురించి ఉత్తరంలోని అంశాలను ఆధారం చేసుకొని ఎటువంటి చర్య తీసు కోవాలో వ్యవసాయ డైరెక్టరు పరిశీలించుచున్నాడు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి.— ఎంతకాలం పరిశీలించడం? యాక్షన్ ఎప్పుడు?

శ్రీ కె గోవిందరావు — ఇటువంటి కేసులు జరిగినప్పుడు ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకుంటున్నదనే భావం ప్రజలలో లేదు. ఇంతకుముందు ఎరువులు కుంభకోణం రాష్ట్రం మొత్తం మీద జరిగింది. సి. బి. ఐ ఎంక్వైరీ వచ్చింది. ఏమి జరుగుతోంది?

Mr. Speaker — It is not a part of the question His question is more general It should be answered by a separate question

Sri C V. K Rao — The guilty were not booked

శ్రీ కాకాని వెంకటరత్నం — 11-11-70 నుంచి 5-12-70 వరకు జిల్లా అగ్రి కల్చరల్ ఆఫీసరుగారు తనిఖీ చేసారు. 54 వేల వరకు తరుగు ఉంది. కర్నూలు డిప్యూటీ డైరెక్టరుగారి ద్వారా యాక్షన్ ఇద్దరిపై తీసుకున్నారు. ఆంజనేయ శర్మ, కె. ఎమ్. ఈశ్వరరావుగార్లపై చర్య తీసుకొని సస్పెన్షన్‌లో ఉంచారు. ఇంకా ఎంక్వైరీ చేస్తున్నారు. దీనిపై వారు హైకోర్టుకు వెళ్ళారు. హైకోర్టులో రిట్ పిటిషన్‌పై వారు ఉద్యోగంలో కంటిన్యూ చేయాలని అన్నారు. ఇంకా ఎవరెవరు ఇందులో సంబంధం కలిగి ఉన్నారనే దానిపై డిప్యూటీ డైరెక్టరు బేగ్‌ను వేసి ఎంక్వైరీ చేస్తున్నారు. రిపోర్టు వచ్చిన తరువాత చర్య తీసుకుంటారు.

డా. టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ-ఈస్టు) :— సూయిసైడ్ కమిట్ చేసిన ఆయన లెటరులో ఏమి వ్రాశారు? కంటెంట్స్ ఏమిటి?

శ్రీ కాకాని వెంకటరత్నం.— ఆ లెటరు వల్లనే ఎంత తరుగు వచ్చిందో యెవ రెవరికి సంబంధం వుందో తెలుసుకోడానికి ఎంక్వయిరీ చేస్తున్నారు. లెటరు వచ్చిన తరువాతనే బయటపడింది. పోలీసునుంచి ఆ లెటరు వచ్చిన తరువాత ఎంక్వయిరీ చేస్తున్నారు. ఎవరెవరి మీద అవసరమో వారి మీద యాక్షన్ తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ — ఆ లెటరు ఏమిటని అడుగుతున్నారు.

Dr T V. S Chalapathi Rao:— What are the contents of the letter reported to have been alleged ?

శ్రీ సి. వి. కె. రావు:— ఆ లెటరు చదవండి.

శ్రీ కాకాని వెంకటరత్నం :— ఇది నాలుగు పేజీలున్నది.

శ్రీ డా. టి. వి. యస్. చలపతిరావు :— ఇప్పుడు జస్టుచెప్పి తరువాత లెట్ ది కాపీ బి ప్లేస్డ్ ఆన్ ది టేబిల్ ఆఫ్ ది హౌస్.

Mr Speaker — What is the content of the letter?

శ్రీ డా. టి. వి. యస్. చలపతిరావు :— ఇప్పుడు ముఖ్య అంశాలు చెప్పి Let the copy be placed on the table of the House That reveal everything That must be very valuable document.

శ్రీ కాకాని వెంకటరత్నం :— చదవమంటే చదువుతాను

డా. టి. వి. యస్. చలపతిరావు :— ముఖ్యఅంశాలు చెప్పండి

మిస్టర్ స్పీకర్ :— ముఖ్య అంశాలు చెప్పండి. జాబుచదవడం ఆలస్యం అవుతుంది.

శ్రీ కాకాని వెంకటరత్నం :— సుబ్బయ్యగారు ఆయన భార్యకు వ్రాసిన ఉత్తరంలో 'నేను ఏదో మోసము చేశానని లోకం అనుకుంటున్నది. నేను నమ్మి మోస పడినాను ...'

శ్రీ కె. గోవిందరావు :- ఎవరిని నమ్మి?

శ్రీ కాకాని వెంకటరత్నం :— నమ్మి మోసపడ్డాను. అంతేగాని యిందులో అపహరించిందిలేదు. నేను ఎన్నడూ ఈపనిచేయలేదు. కొంతమందిని నమ్మాను. నమ్మిన వారు చేశారు. దానివల్ల నేను అపవాదు పాలయ్యాను అపవాదు పడి లోకానికి మొగం చూపించలేను. ఆత్మహత్య చేసుకుంటున్నాను....' అని వ్రాశారు.

(అనేకమంది గౌరవసభ్యులు లేచి నిలుచున్నారు.)

డా. టి. యస్ మూర్తి :— కొంతమందిఎవరు?

జవాబు యివ్వలేదు.

డా. టి. వి. యస్. చలపతిరావు :— సోమవారం కాపీ అందచేయండి.

శ్రీ సి. వి. కె. రావు — ఇది చాలా ముఖ్యమైనది. ఒకప్రాణంపోయినది.

మిస్టర్ స్పీకర్ — చనిపోయినవారు ఉత్తరంవ్రాస్తే దానిలోని సంగతులగురించి మంత్రిగారిని అడిగితే ఎట్లాచెబుతారు?

శ్రీ సి. వి. కె. రావు :— లెటరులో ఉంటుంది. లెటరు టేబిలుమీద పెట్టి నప్పుడు వివరాలుంటాయి. అయితే దీనిమీద ఒక అరగంట డిస్కషనుకు అవకాశం యివ్వండి.

Mr Speaker :— There will be no discussion.

శ్రీ సి. వి. కె. రావు — అర్ధగంట చర్చకు అవకాశం యివ్వాలి.

Mr Speaker — Let the copy be placed on the table of the House

శ్రీ సి. వి. కె. రావు :— లెటరుకు మాకు సంబంధం ఏముంది? సప్లమెంటరీ వేయనీయండి. ఒక మనిషి చచ్చిపోయినాడు. గోలుమాలు జరిగింది. 51 వేలరూపాయలు నష్టం వచ్చింది. ఇన్వెస్టిగేటు చేస్తున్నాం. సస్పెండు చేస్తున్నాం అన్నారు. 51 వేలు దొంగతనం జరిగిన మీదట కేసు పెట్టలేదా? కేసులేదు. సస్పెన్షను ఆర్డరును హైకోర్టు రద్దుచేసినదన్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం .— కేసు అంతాకూడా వ్యవహారంలో ఉంది ఒక జాయింటు డైరెక్టరు చేత యిన్స్పెక్షనులోఉంది ఆయన లెటరుకూడా తీసుకుని ఎవరెవరు కారకులో ఎవరెవరు భాగస్వాములో అదంతా ఎంక్వయిరి చేస్తున్నారు. చేసిన తరువాత రిపోర్టు వస్తుంది. హైకోర్టు స్టే యిచ్చింది కనుక వారికి మళ్లా ఉద్యోగం యివ్వవలసి వచ్చింది, అంతకుముందు సస్పెన్షనులో పెట్టినప్పుడు కోర్టు డెసిషను అడ్డంవచ్చిందని చెప్పాను. ఇన్వెస్టిగేషను ఎంక్వయిరీ చేస్తున్నారు. చాలామంది యిన్వాల్వ్ అవుతారను కుంటున్నాను. వారందరిమీద యాక్షను తీసుకొవడం జరుగుతుంది.

శ్రీమతి జె ఈశ్వరీబాయి — ఆయన చచ్చేటప్పుడు భార్యకు వ్రాసిన ఉత్తరంలో నేను అన్యాయంచేయలేదు. చాలామంది ఉన్నారు. అని పేర్లు యిచ్చిఉండవచ్చు. వారిపైన తీసుకున్న యాక్షను ఏమిటి? వారిపేర్లు ఆయన వ్రాసినాడా?

శ్రీ కాకాని వెంకటరత్నం — అందరిపైన విచారణ చేస్తున్నాం.

శ్రీ సి. వి. కె. రావు — ఎంతకాలం పడుతుంది విచారణ?

శ్రీ కాకాని వెంకటరత్నం — పోలీసువారిదగ్గర నుంచి వచ్చిన తరువాత విచారణ ...

శ్రీమతి జె. ఈశ్వరీబాయి — ఆ ఉత్తరాన్ని టేబిలుమీద సోమవారం పెడతారా?

శ్రీ కాకాని వెంకటరత్నం :— అది విచారణలో ఉంది. మేము ఎంక్వయిరీ చేస్తున్నాం. రిపోర్టు వచ్చినతరువాత చర్యతీసుకుంటాము.

Dr T. V S Chalapathi Rao — Hon Speaker has given his ruling already He must carry out the ruling of Hon Speaker.

Mr Speaker — It has to be placed on the table of the House

మీరుకూడా ఒప్పుకున్నారు.

శ్రీ కాకాని వెంకటరత్నం :— టేబిలుమీద పెట్టమని తమరు శలవిస్తే అట్లాగే పెడతాను

శ్రీ జి తిమ్మారెడ్డి :- 54 వేలు మిసప్రాప్రియేషను అయినదని మంత్రిగారు చెప్పారు. అక్కడ డి ఎ ఒ. ఉంటారు డిప్యూటి డైరెక్టరు ఉంటారు. కొన్ని లక్షల విలువ చేసే సరుకును చెకింగు చేయకుండా ఎట్లా ఉన్నారు? ఎందుకు యినస్పెక్టు చేయ లేదు? చేయనందుకు వారిమీద ఏమి చర్యతీసుకున్నారు?

మిస్టర్ స్పీకర్ :- ఇదివరకే చెప్పినారు?

శ్రీ జి. తిమ్మారెడ్డి :- అంతవిలువ చేసేసరుకును కేవలం గుమాస్తాపైన ఆధార పడి వదిలివేయడం మంచిది కాదు ...

మిస్టర్ స్పీకర్ :- అది విచారణలో ఉందని మంత్రిగారు చెప్పినారు.

శ్రీ జి తిమ్మారెడ్డి :- మిసప్రాప్రియేషను మీద ఏమి యాక్షను తీసుకున్నారు?

మిస్టర్ స్పీకర్ :- దానిమీద విచారణ అవుతున్నదన్నారు

శ్రీ జి తిమ్మారెడ్డి - డిపార్టుమెంటల్‌గా కాకుండా పోలీసుకు యిచ్చి విచారణ చేయిస్తారా?

కాకాని వెంకటరత్నం —— డిపార్టుమెంటు ఒక జాయంటు డైరెక్టరును వేసి ఆయనచేత మేము యింక్వయిరీ చేయిస్తున్నాం ఎవరెవరు యిన్‌వాల్వ్ అయినారోన్నది. లక్షలంటున్నారు కాదు మేము ఆడిట్ చేయించాము 51 వేల రూపాయలు తరుగు వచ్చింది దానిపైన అన్ని కలిపి ఎంక్వయిరీ చేస్తున్నారు

శ్రీ జి తిమ్మారెడ్డి —— చచ్చిపోయినవారు వ్రాసిన లెటరును కూడా సి బి ఐ. చేత యిన్వెస్టిగేటు చేయిస్తారా?

మిస్టర్ స్పీకర్ —— అది న్యాయంకాదు

శ్రీ జి తిమ్మారెడ్డి :—— ఫలానా కారణం చేత చచ్చిపోతున్నానని లెటరు వ్రాసి నారు. అంతమాత్రంచేత ఆత్మహత్య అని అర్థంచేసుకున్నారా?

మిస్టర్ స్పీకర్ :—— పెండింగ్ యిచ్చినారు విచారణచేసి ఉంటారు.

శ్రీ జి తిమ్మారెడ్డి :- అది కరక్టు కాదు. సి. బి. సి. ఐ డి చేత అన్నింటిపైన ఎంక్వయిరీ చేయించాలి

మిస్టర్ స్పీకర్ - డిపార్టుమెంటులో విచారణలో ఉందనిచెప్పారు

శ్రీ ఆర్ మహానంద - ఆ ఉత్తరం ఫోర్జరీ చేయబడినదేమో ఎక్స్‌పర్టుకి పంపించి పరిశీలన చేయిస్తారా?

మిస్టర్ స్పీకర్ :- ఫోర్జరీ ఏమీ లేదు. నౌ వుయ్‌కెన్ గో టు ది నెక్స్ట్ క్వశ్చన్

927, 928 were withdrawn with the consent of the Hon'ble Speaker.

Mr. Speaker :— I will take up the next question No 929 Question No 927 and 928 standing in the name of Sri B. Niranjana Rao are withdrawn.

Sri C V K. Rao :— If the answer is ready, it may be read

Mr. Speaker — The member has withdrawn the question.

Sri C V K Rao ,— Already it is included in the List The Member may not put a supplementary.

Mr Speaker — The Member has taken the consent of the Speaker

Sri C. V. K Rao — When once it is on the agenda and the answers are ready, why should they be kept out of the knowledge of the House. It is not only for the knowledge of the Member, it is for the knowledge of the entire House including the Member who put that question.

Mr Speaker — But they have been withdrawn. The Member alone can withdraw And the Speaker has given permission to withdraw The question does not arise For the information of the House, I will read Rule No 45 "45 WITHDRAWAL OR POSTPONEMENT OF QUESTION — A member may, by notice given at any time before the meeting for which his question has been placed on the list, withdraw his question with the consent of the Speaker, or postpone it to a later day to be specified in the notice and on such later day the question shall be placed on the list after all the questions which have not been so postponed"

Dr T V S Chalapathi Rao — Sir, the questions have become the property of the House They cannot be withdrawn without the permission of the House

Mr. Speaker ,— "At any time before the meeting" the Member can withdraw, the rule is clear.

Sri C. V K. Rao — Now, it is 'at the meeting', so, he cannot withdraw the questions

Sri N Raghava Reddy :— Sir, answers also have already been placed on the Table of the House

Mr Speaker :— They have been withdran yesterday.

Dr T V S. Chalathi Rao — The Member has given notice of a question and that was admitted and included in the agenda At this stage, all that is open to the Member is to say 'I am not pressing the question.' Even if some other Member puts it, the Minister is at liberty to read the answer. When it has already

been circulated to the Members, under what rule can it be withdrawn? Can you kindly read out that particular rule ?

Mr Speaker — He has withdrawn before the meeting and the Speaker has given his consent

Dr T V, S Chalapathi Rao :— May I request the Hon. Speaker to state the Rule under which he has been permitted to withdraw ?

Mr. Speaker :— I have already read out the rule

Dr T V S Chalapathi Rao :— Pardon me, Sir. Kindly give the number of that rule If this is a precedent, and if it is done without sufficient authority, it may be repeated

Mr. Speaker — It is under Rule 45 "A member may, by notice given at any time before the meeting for witch his question has been placed on the list, withdraw his question with the consent of the Speaker, . . " The rule is clear and the Member has withdrawn them yesterday.

Dr. T V S Chalapathi Rao :— Thank you, Sir

శ్రీ కొండా లక్ష్మన్ బాపూజీ . — సర్. స్పీకర్ కన్‌సెంట్‌తో లిస్టులో రాక పూర్వము క్వశ్చనును విత్‌డ్రా చేసుకొనే అవకాశము సభ్యునికి వుంది. క్వశ్చను లిస్టులో వున్న తరువాత బిఫోర్ ఇట్ వజ్ ప్లేస్డు ఇన్ ది లిస్టు అని అనడానికి వీలు లేదు. కాబట్టి లిస్టులో వచ్చిన తరువాత విత్‌డ్రా చేయడానికి స్పీకర్‌గారు కన్సెంట్ యివ్వడానికి వీలు లేదు. కాబట్టి మెంబర్స్ కన్సెంట్ యిచ్చినా అది వాలిడ్ కాదు. Before it was placed in the list, the withdrawal should have taken place. So, the withdrawal now is not valid

Sri A Madhava Rao — The answers have been circulated.

Mr Speaker :— I have already given consent and the Member has withdrawn.

Sri C. V K. Rao :— In this procedure to be adopted, because your ruling will have much effect on the proceedings ?

Mr. Speaker :— It is in accordance with Rule 45. There is no exception ?

Sri C. V. K. Rao — He should withdraw 'before the meeting.'

Mr. Speaker :— The matter has been closed. I have taken up Question No 929

STARTING OF SMALL SCALE INDUSTRIES IN RAYALASEEMA AREA

929—

* 1633 Q — Sarvasri Dhanenkula Narasimham and S Vemayya — Will the hon. Minister for Industries be pleased to state ·

(a) the amount allotted this year i. e 1971-'72 for starting Small Scale Industries in Rayalaseema districts ,

(b) the district-wise names of places where the said,Industries will be started ?

The Minister for Industries (Sri J Chokka Rao) ·—

(a) & (b) A statement is laid on the Table of the House.

WITH REFERENCE TO CLAUSES (a) & (b) OF THE L A Q. No. 1633 *(STARRED), A STATEMENT IS LAID ON THE TABLE OF THE HOUSE

Originally a sum of Rs 50.00 lakhs provided in the Annual Plan 1971-72 for Rayalaseema area, was classified under large Scale Industries ·Rs 33 00 lakhs and under Small Scale Industries Rs 17 00 lakhs In the 10th meeting of the Executive Committee of the Rayalaseema Development Board held on 29th and 30th June 1971 at Tirupathi, certain modifications were made as per the details furnished below .

1 Large Scale Industries (Spill over Schemes)

		Rs. in lakhs.
a)	Industrial Development areas (Including water supply schemes)	Rs. 10.00 lakhs
b)	Incentives	Rs. 4.00 ,,
	Total ·	Rs. 14 00

2 Small Scale Industries. (Spill over Schemes) ·

a)	Small Scale Industries.	Rs. 2.68 ,,
b)	Industrial Estates.	Rs 0.85 ,,
c)	Handicrafts.	Rs. 2 83 ,,
d)	Leather	Rs 3.30 ,,
e)	Industrial Cooperatives.	Rs. 0 22 ,,
f)	Khadi & Village Industries.	Rs. 0.12 ,,
	Total :	Rs. 10 00

Grand Total of spill over schemes of both Large Scale and Small Scale industries Sector	Rs. 24 ,,

The remaining amount of Rs 26 00 lakhs has been proposed to be spent on the following schemes as per the decisions arrived at the above meeting

1.	Share capital of Andhra Pradesh Small Scale Industrial Development Corporation Ltd for Indstries in the Rayalaseema area	Rs 10.00 lakhs.
2.	Construction of additional sheds in the Assisted Private Industrial Estate at Tirupathi, Chittoor, Adoni and Ananthapur	Rs. 8.00 ,,
3	Product oriented reserch scheme at Oil Technological Research Institute, Ananthapur	Rs. 4 65 ,,
4.	Regional set up of the department for Rayalaseema.	Rs. 0 69 ,,
5.	Assistance to Cottage Industries.	Rs. 0.66 ,,
6	Rajuvenation of Model Tannery at Guntakal.	Rs. 2.00 ,,
	Total :	Rs 26 00 ,,

Apart from the above, an amount of Rs. 10.74 lakhs has been provided for completion of the spill over schemes of the last year taken up under Special Development Programme of Rayalaseema and Rs 7.50 lakhs towards Special Development Schemes of Rayalaseema for 1971-72 This total amount of Rs 18.24 lakhs is however from special allottment under Special Development Programme of Rayalaseema which is in addition to Rs 50-00 lakhs provided under Normal Plan for Rayalaseema.

శ్రీ డి. నరసింహం .— జిల్లాల వారిగా, ప్రాంతాల వారిగా వివరాలు సరిగా లేవు, రాయలసీమ ప్రాంతములోని వాటి గురించి చెప్పారు నెల్లూరుజిల్లా రాయలసీమలో చేరినదా లేదా? లేక సర్కారు ప్రాంతానికి చెందినదా?అ భివృద్ధి కార్యక్రమాలు నెల్లూరు జిల్లాలో కూడ నిర్వహిస్తున్నారా?

శ్రీ జె. చొక్కారావు :— నెల్లూరు రాయలసీమలో లేదు.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా! పి. టి. ఐ. అన్నారు పేజీ తిరగవేస్తే ఏమిలేదు. ఇది ఎట్లా జరిగినదో అర్థము కావడములేదు.

శ్రీ జె. చొక్కారావు :— బహుశా ఆ పేపరు మీద ప్రింట్ అయి వుండక పోయివుండవచ్చును. గౌరవ సభ్యులకు యిచ్చిన మిగతా పేపర్సుమీద 2 పేజీలు ప్రింట్ అయినవి.

శ్రీ జి. శివయ్య :— (పుట్టూరు) అధ్యక్షా! రాయలసీమకు 50 లక్షలు కేటాయించామన్నారు. బేక్‌వర్డ్‌నెస్‌ని దృష్టిలో పెట్టుకొని, ఇతర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని సపిషియెంట్ సమ్ గ్రాంట్ చేసే అభిప్రాయము వున్నదా?

శ్రీ జె. చొక్కారావు :— ప్లానులో పరిశ్రమలకు కొద్దిడబ్బే వున్నది. దానిని దృష్టిలో పెట్టుకొని రాయలసీమకు సాధ్యమయినంతవరకు యివ్వడము జరిగినది. ప్రణాళికలో పెట్టినడబ్బే కాకుండా ప్రైవేటు వారిని కూడ ప్రోత్సహించి చేయాలి. రాయలసీమ లోని అన్ని జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించడం జరిగింది. ఆ 4 జిల్లాలలో పెద్ద పెట్టున చిన్న పెద్ద పరిశ్రమయి పెట్టడానికి చిత్తశుద్ధితో ప్రయత్నము చేస్తున్నారు. ఎలాంటి అనుమానము వుండవలసిన అవసరంలేదు.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— రాయలసీమ అంటే కర్నూలు జిల్లాలోని కొన్ని ప్రాంతాలను ప్రకాశం జిల్లాలో కలిపారు ప్రకాశంజిల్లాకూడ రాయలసీమ క్రిందకువస్తుందా?

శ్రీ జె. చొక్కారావు :— డెవలప్‌మెంటు బోర్డుకు సంబంధించినంతవరకు పూర్వము రాయలసీమ ప్రాంతములోని ఏరియాస్ అన్నీవున్నవి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— (ఎల్లారెడ్డి) దీనికి 50 లక్షలు ఖర్చుచేస్తామన్నారు. దానిలో 24 లక్షలు ఖర్చుచేశారు. ఇంకా 26 లక్షలు వుంది లాభముపైన నడుస్తున్నదా? నష్టముపైన నడుస్తున్నదా? మొత్తము ఆఫీసర్స్, స్టాఫ్ ఎంతవున్నారు? అయ్యేఖర్చుఎంత?

శ్రీ జె. చొక్కారావు :— దేనికి ఎంత కేటాయించినది చెప్పడము జరిగింది. కాని వారు అడుగుతున్నట్లు లాస్‌లో వుందా, ప్రాఫిట్‌లోవున్నదా చెప్పడము సాధ్యము కాదు.

TRANSFER OF THE CONTRIBUTION FUND TO THE COMMISSIONER, ENDOWMENTS

930—

*2298 Q.— Sri A. Madhava Rao :— Will the hon Ministers for Endowments be pleased to state

(a) Whether it is fact that the Govt have not transferred about one crore of Rupees of contribution fund to the Commissioner of Endowments, who shall hold custody of the same under section 54 (1) of the Endowments Act and

(b) What is the reason for the delay in transfering the said fund?

The Minister for Endowments (Sri Ramalinga Raju)

Under section 64 (1) of the A. P. Charitable and Hindu Religious Institutions and Endoments Act, 1966, a fund called A P. Charitable and Hindu Religious Institutions and Endowments Administration Fund shall be established and it shall vest in the Commissioner, Endowment Department

The proposals of the Commissioner, Endowments Department in this regard, is under consideration of the Government

శ్రీ ఆర్. రామలింగరాజు :— 1966 ఆంధ్రప్రదేశ్ దేవాదాయ చట్టము 64-1-క్రింద ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ నిధి ఏర్పాటు చేసి అది కమీషనరు అధీనములో ఉంటుంది. ఈ విషయము ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ ఎ. మాధవరావు :— కోటి రూ.లు నిధి ఉన్న మాట వాస్తవమా? కమీషనరు దగ్గర ఉండాలి కాని అది ప్రభుత్వం తమ స్వంతమునకు ఉపయోగించుకుంటున్నారనేది వాస్తవమా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— 92 లక్షలు ఉన్నవి. అది కమీషనరుగారు తమ పేర వుండాలన్నారు. ఆ విషయములో పైనాన్సు డిపార్టుమెంటువారు ఎకౌంటెంటు జనరలుతో సంప్రదింపులు చేస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరావు :— ఆక్టు ప్రకారంగా ఆయనవద్ద వుండాలి కదా.

శ్రీ ఆర్. రామలింగరాజు :— ఆక్టు ప్రకారంగా అది అమలు చేస్తారు. ఎ.జి.తో సలహాలు సంప్రదింపులు ఆ తతంగం అంతా జరుగుతోంది

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు :— చట్టములో ఉన్నదంటున్నారు. చట్టములో వున్నదానికి సలహాలు తతంగం ఎందుకు ? ఇక చట్టాల విలువ ఏమి ఉంటుంది? చట్టములో ఉన్నవి తు-చ- తప్పకుండా అమలు చేయాలి కదా. ఎప్పటికి అమలు జరుగుతుంది ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— త్వరలోనే జరుగుతుంది.

Sri T. V S. Chalapathi Rao .— When it is provided in the Act, where is the need for any "Thatangam" and what is meant by "Thatangam"? అసలు ఆలస్యం ఎందుకు జరగాలి. నెమ్-కామ్ చేయాలి కదా. ఆక్టులో వున్నదానికి తతంగం యెందుకు ? ప్రొసిజరు ప్రకారంగా జరగాలి కదా.

శ్రీ టి. యస్. మూర్తి .— 92 లక్షలు యెలాగ డైవర్టు అవుతుంది ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— ప్రభుత్వం అది సెపరేట్ హెడ్‌తో చేస్తున్నారు. చట్ట ప్రకారంగా అది కమీషనరు పేరుతో ఉండాలి. కాని యెకౌంటెంటు జనరల్ పర్మిషనుకు చూస్తున్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :— కంట్రిబ్యూటరి ఫండు ద్వారా లేక ప్రభుత్వ కన్‌స్సాలిడేటెడ్ ఫండు నుంచి ఉపయోగిస్తున్నారా లేక బాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉన్నవా ఆ మొత్తము? దీనితో జీర్ణ దేవాలయాల పునరుద్ధరణ కార్యక్రమాలు యెందుకు చేపట్టడము లేదు ?

శ్రీ ఆర్. రామలింగరాజు .- ఇది జీర్ణ దేవాలయాల పునరుద్ధరణ కోసం కాదు.

శ్రీ ప్రగడ కోటయ్య - ఇది కన్‌సాలిడేటెడ్ ఫండుగా ఉన్నదా బాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉన్నదా దేనికి ఇది ఉపయోగిస్తారు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- ఎండౌమెంట్సు శాఖకు ఉపయోగిస్తారు. దీనికి ప్రత్యేక అకౌంటు ఉన్నది.

శ్రీ ప్రగడ కోటయ్య :- కన్‌సాలిడేటెడ్ ఫండుకు ఎకౌంటు ఉంటుంది. అది సరాసరి కన్‌టెన్‌జెన్సి ఫండుగా ఉన్నదా ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉన్నదా ? అకౌంటు హెడ్స్ అన్నింటికి ఉంటాయి.

శ్రీ ఆర్. రామలింగరాజు :- కన్‌సాలిడెటెడ్ ఫండు క్రింద ముందు ప్రభుత్వం అడ్వాన్సు చేసి నిధులు వచ్చాక అడ్జస్టు చేస్తారు.

శ్రీ జి. వెంకటరెడ్డి - ఈ ఫండు దేనికి ఉపయోగిస్తారు? అక్టు ప్రకారంగా కమీషనరుకు ట్రాన్సుఫరు చేయాలి కదా? దీనిపయిన ప్రభుత్వముకు ఉన్న కంట్రోలు ఏమిటి ?

శ్రీ ఆర్. రామలింగరాజు - ఎండౌమెంట్సు ఉద్యోగుల జీత భత్యాలకు యీ ఫండు ఉపయోగిస్తారు.

శ్రీ జి. వెంకటరెడ్డి - ఈ కంట్రిబ్యూషను ఫండు జీత భత్యాలకు ఉపయోగించడ మేమిటి? జీర్ణ దేవాలయాల పునరుద్ధరణకు సెపరేట్ ఫండు ఉందన్నారు. ఈ కంట్రి బ్యూషను ఫండుపయిన ప్రభుత్వముకు వున్న కంట్రోలు ఏమిటి? దేనికొరకు వుపయో గిస్తారు ?

శ్రీ ఆర్. రామలింగరాజు :- ఈ డబ్బు ఎండౌమెంట్సు వుద్యోగుల జీతబత్యా లకు వుపయోగిస్తారు. జీర్ణ దేవాలయాల పునరుద్ధరణకు వేరే నిధి వున్నది. అది కామన్ గుడ్ ఫండు.

శ్రీ సి. వి. కె. రావు :- ఎండౌమెంట్సు వుద్యోగుల జీతబత్యాలకయితే కమీష నరు దానిని ఎలాగ ఆపరేట్ చేస్తారు? దానికి ఒక అకౌంటు ఓపెన్ చేయాలి?

శ్రీ ఆర్. రామలింగరాజు .— కొత్త అక్టు ప్రకారంగా కమీషనరు కంట్రో లులో ఆ నిధి వుంచాలి.

Sri C. V K. Rao '— An individual officer cannot operate it It should come before the House, and the House sanctions the salaries of the employees It appears to be very incongrous

RENOVATION OF TEMPLES AT KAREMPUDI

931—

*2269 Q— Sri R. Mahananda — Will the hon Minister for Endowments be pleased to state ·

Whether there is any proposal before the Government to protect the temples and also erect monuments at Karempudi in Palnad Taluk Guntur District in memory of the famous Palnad Battle of Brahmanaidu and Nagamma?

Sri R Ramalinga Raju)

The matter relating to the renovation of temples at Karempudi is under consideration

శ్రీ ఆర్. మహానంద — పరిశీలిస్తున్నామంటే మా ప్రశ్న వచ్చాక పరిశీలించడం మొదలుపెట్టారా లేక ఇంతకుముందునుంచి పరిశీలిస్తున్నారా' ఎన్నిరోజులు పడుతుంది? ఎప్పటికి పైనలైజు చేస్తారు? అది ఒక యాత్రా క్షేత్రంగా తయారుచేస్తారా లేక అక్కడ వీరులు ఉద్భవించిన స్థలము కాబట్టి ఒక వీరత్వానికి సంబంధించిన స్మారకాలు ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఆర్. రామలింగరాజు ' — కారంపూడి వీరుల దేవాలయాలు చూచాము కొన్ని ఇన్‌స్ట్రక్షనులు ఇచ్చాము. కొన్ని ప్లానులు వేసి వీరులచరిత్రకు ఒక నిర్ణయం చేయాలని అన్నాము.

శ్రీ ప్రగడ కోటయ్య . — కామన్ గుడ్ ఫండు ఎవరి ఆధీనములో ఉంటుంది? దానిని వినియోగించేముందు ఏ స్కీమ్ను నిర్ణయిస్తారు? ఆ కమిటి ఎప్పుడెప్పుడు సమావేశమవుతుంటారు?

శ్రీ ఆర్. రామలింగరాజు :— కామన్ గుండ్ ఫండు ఏ ఏ కార్యక్రమాలకు ఖర్చుచేయాలో చూడడానికి ఒక కమిటి ఉన్నది. ఆ సంఘములో ముఖ్యమంత్రిగారు దేవాదాయ మంత్రిగారు ఉన్నారు. మెంబరులుగా మన సుబ్బారెడ్డిగారు, యర్రం సత్యనారాయణగారు, లక్ష్మినరసయ్యగారు ఉన్నారు. రెండు మూడుసారులు సమావేశమయి వచ్చిన అప్లికేషనులు అన్నిచూచి ఏ ఏ కార్యక్రమాలకు వినియోగించాలో చూచి ఖర్చు చేస్తారు.

LEASE OF TEMPLE LAND IN SAMALKOTA

932—

*2488-(B) Q- Sarvasri Poola Subbaiah(Yerragondipalem) and R Mahananda :— Will the hon. Minister for Endowments be pleased to state :

(a) Whether one Nagisetty Ayodhya Ramiah was given temple site belonging to Ramalingeswara and Seetha Rama Temples at Samalkota, East Godavari District,

(b) Whether Rs 5000 was given as advance to Mr E Padmaraju for the construction of a building on the aforesaid site, and

(c) Whether the Endowment authorities have served a notice for the recovery of the advanced money and the rent for the site?

(Sri R Ramalinga Raju,)

(a) Nagisetti Ayodhya Ramaiah had donated an extent of 0 32 cents of land for construction of Sri R malingeswara and Seetharama Swamy temple at Ayodhya Ramapuram of Samalkota town

(b) An amount of Rs 5,000/- was given by the Samalkota town Municipality to Sri E Padma Raju for construction of a building on the said site

(c) The Assistant Commissioner, Endowments Department-Rajahmundry has served notice for recovery of the rents already collected by Sri E Padmaraju. At the request of the Endoments authorities, the Municipality stopped paying rent to Sri Padma Raju and it is being kept under deposit Regarding recovery of advance paid by the Municipality instructions have been issued to the Commissioner to take immediate action for its recovery from Sri E Padma aju

ఎ. సామర్లకోటలోని అయోధ్యరామపురము రామలింగేశ్వర సీతారామస్వామి ఆలయ నిర్మాణార్థము నాగిశెట్టి అయోధ్యరామయ్య 32 సెంట్ల స్థలమును ధర్మముచేశారు.

బి. సదరు స్థలముపై భవన నిర్మాణార్థము సామర్లకోట మున్సిపాలిటిచేత రు,5 000/- లు శ్రీ ఏలేటి పద్మరాజుగారికి యివ్వబడింది.

సి. ఏలేటి పద్మరాజు యింతవరకు వసూలుచేసిన అద్దెలను సదరు దేవస్థానమునకు జమ కట్టవలసిందిగా రాజమండ్రి దేవాదాయ శాఖ అసిస్టెంటు కమీషనరు నోటీసు యిచ్చారు. దేవదాయ శాఖవారి కోరికపై మున్సిపాలిటివారు యికముందు అద్దెలను పద్మరాజుకు చెల్లించడము ఆపివేసి ఆ మొత్తమును డిపాజిటులో వుంచుతున్నారు. మున్సిపాలిటీవారు చెల్లించిన అడ్వాన్సును పద్మరాజు నుండి వసూలు చేయడానికి వెంటనే చర్యతీసుకోవలసినదిగా కమీషనరుగారికి ఆదేశాలు యివ్వబడినాయి.

శ్రీ పి సుబ్బయ్య.—పద్మరాజుగారు ఎంతచెల్లించవలసి వుంది? ఎప్పటినుండి చెల్లించవలసివుంది? ఆయన మీద ఎందుకుచర్య తీసుకోలేదు?

శ్రీ ఆర్. రామలింగరాజు :— దీనికి కొంత చరిత్రవుంది. నాగిశెట్టి అయోధ్య రామయ్యగారు సామర్లకోటలోని అయోధ్యరామపురము రామలింగేశ్వర సీతారామస్వామి

దేవాలయము నిర్మాణార్థము సర్వే నెం. 5 లో 32 సెంట్లు స్థలాన్ని గిఫ్ట్ డీడ్ దాఖలా సంక్రమింప చేశారు. ఎవరికి? దేవాలయ నిర్మాణ పనికి అర్చకుడు అయినటువంటి మద్ది రామలింగయ్యగారికి అప్పగిస్తూ పై చెప్పిన స్థలాన్ని ఆయన స్వాధీనము చేశారు 32 సెంటు దానముచేసి, ఈ దానము చేసినదానిలో ఆలయనిర్మాణానికి సంబంధించిన కార్యక్రమాన్ని వారికి అప్పజెప్పారు. ఈ మద్ది రామలింగయ్యగారు దేవాలయము నిర్మించలేక పై హక్కు బాధ్యతను 100 రూపాయలు పుచ్చుకొని వెంకటరాజుగారికి యీకార్యభారము అప్పజెప్పారు. వారు ఈ కార్యక్రమము నిర్వహించలేక పోవడముచేత యీ రామలింగయ్యగారు తిరుగ వెంకటరాజుగారి మీద దావా చేశారు. తరువాత వెంకటరాజుగారు దావా వేశారు ఈ దావాల పర్యవసానముకోర్టులో తేలిందేమంటే, అసలు దానము చేసినటువంటి అయోధ్యరామయ్యగారి వారసునికి చెందుతుందని చెప్పారు. వారి వారసులు వీరికి ఏ విధంగా సంక్రమింపజేశారో ఏలేటి పద్మరాజు పేర సంక్రమింపబడి వుంది. అందుచేత భూమిలో భవనము కట్టడానికి .

శ్రీ ఎస్. రాఘవరెడ్డి ·— ఏ విదంగా సంక్రమింపజేశారు'

శ్రీ ఆర్. రామలింగరాజు : — అయోధ్యరామయ్య కుమారుడు పద్మరాజుగారికి యీ భూమి యిచ్చినట్లు వుంది. దానిలో మున్సిపాలిటీవారి సహాయమువల్ల అడ్వాన్సు తీసుకొని — 5 వేలు బిల్డింగ్ కట్టడానికి - అద్దెలు వసూలు చేసుకుంటున్నారు వీరు. ఇప్పుడు మేము ఏమి చేశామంటే నోటీపై చేసి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును వేసి ట్రస్టుబోర్డు వేయబోతూ దానిగురించి దావా చేయడముకోసము తగినటువంటిచర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య — అది గాదు, అసలు పద్మరాజు యిది నాది అంటున్నాడు, అదిచెల్లించవలసిన అవసరము లేదంటున్నాడు. రామయ్యగారు దేవస్థానము గిఫ్ట్ అంటారు, వీరు ఏమో నాది అంటున్నారు ఈ పరిష్కారము ఎట్లాచేయాలి? అది ముఖ్యమైనది.

శ్రీ ఆర్. రామలింగరాజు .— ఆయన నాది అంటున్నాడు, ఆమాటనిజమే. అంటున్నాడు, గనుకనే, ఆయనది గాదు గనుక దావావేసి రికవరు చేస్తున్నారు.

శ్రీ సి.వి కె. రావు :— పద్మరాజుగారికి ఎన్ని ఎకరాల భూమి వుందో చెబుతారా?

శ్రీ ఆర్ రామలింగరాజు .— నాకు తెలియదు గాని బహుశః రావుగారికితెలుసు:

శ్రీ సి వి కె రావు :— ఆయెన పెద్దభూస్వామి.

శ్రీ ఏన్ రాఘవరెడ్డి .- దానిమీద దావా వేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు యిచ్చామంటున్నారు ఏప్పుడు యిచ్చారు? ఎంతకాలము అయింది? ఇంతకాలము ఎందుకు తీసుకోలేదు? ఈ ప్రశ్న వేసిన తరువాత మొదలుపెట్టారా? అంతకుపూర్వము ఎందుకు చర్యతీసుకోలేదు?

శ్రీ అర్. రామలింగరాజు .- ఈ ప్రశ్న వచ్చిన తరువాత అని గాదు ఇది రెండు మూడుసంవత్సరాల నుండి మా దృష్టిలోవుంది. దానికి తగినటువంటిచర్యలు అసిస్టెంటు కమీషనరు తీసుకుంటున్నారు.

శ్రీ ఏస్. రాఘవరెడ్డి :- ఇదివరకు ఏముచర్యలు తీసుకున్నారు? చర్యల ఆరంభము ఏమిటి?

శ్రీ ఆర్. రామలింగరాజు :- చర్యల ఆరంభము నోటిపై చేయడము. నోటిపై చేసిన తరువాత ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును వేయడము. ఇప్పుడు ట్రస్ట్ బోర్డును వేయబోతున్నాము.

Narasimham Committee Report

933—

*2500 Q.— Sri R. Mahanando :— Will the hon Minster for Municipal Administration be pleased to state .

(a) whether the Government have received the report of "Sri C. Narasimham Committee" on Municipal Administration; and

(b) if so the main recommendations in that report?

The Minister for Municipal Administration(Sri M Manick Rao):

a) Yes. Sir,

b) The Committe has made several recommendations under the following heads and they are under examination of the Government :—

1) Property Tax, 2) Library Cess. 3) Profession Tax 4) Animals. Vehicles and Cart Tax. 5) Non-Tax Resources 6) Grants, 7) Financial Administration, 8) General Administration, 9) Budget, 10) Accounts and Audit. 11) Loans 12) Works, 13) Public Health, 14) Town Planning, 15) Urban Development, 16) Water Supply and Drainage Boards 17) Education

శ్రీ అర్. మహానంద :— ప్రభుత్వము ఒక్కొక్క ఐటం మీద పరిశీలన చేస్తుందన్నారు. ఈ కమిటీవారు ఎంత సేపు ప్రజలనుంచి రాబట్టవలపినదాని గురించి ఎక్కువ సలహాలు యిచ్చారు. దానికంటే, అసలు ప్రభుత్వము న్యాయముగా యివ్వవలసిన వాటా సేల్స్ టాక్సుగాని ఎంటర్‌టేన్‌మెంట్ టాక్సుగాని, వీటిని మున్సిపాలిటీస్‌కు యివ్వడము లేదు దీనివిషయములో ప్రభుత్వము ఏదైనా నిర్ణయము తీసికొని కొంచెము ఎక్కువగా యిచ్చే విషయములో ఫైనల్ నిర్ణయము ఎప్పుడు చేస్తుంది.

శ్రీ యం.మాణిక్‌రావు:-అసలు యీ రిపోర్టు ఒకటవ సెప్టెంబరు 71నాడు వచ్చింది. అకోబరులో నేను చార్జితీసుకున్నాను. తరువాత పరిశీలన చేశాము. వెంటనే ఆలోచన చేసేది ప్రభుత్వము నుండి ఫైనాన్సియల్ కమిట్‌మెంటు లేనివి 149 రికమెండేషన్సు వున్నవి. ఈ కమిషన్ రిపోర్టు చాలా మంచిగా వుంది దానిని డీటైల్డుగా స్టడీ చేయాలంటే టైము పడుతుంది. వారమురోజులలో, ఆఫీసర్లను పిలిపించి ఫైనాన్సియల్ కమిట్‌మెంట్సులేనివి ఏన్ని ఐటమ్సు వున్నవో వాటిని వెంటనే అమలు జరపడానికి ప్రయత్నము జరుగుతున్నది.

శ్రీ సి. వి. కె. రావు .__ కాపి అఫ్ ది రిపోర్టు మెంబర్స్‌కు అందజేస్తారా?

శ్రీ యం. మాణిక్‌రావు :— అధ్యక్షా, ఈ రిపోర్టు చాలా పెద్దదిగా వుంది. ఇంపార్టెంటు సబ్జెక్ట్సు వెరిఫై చేసి బయటపెట్టాము. మీకు అవసరము వున్నవి చెప్పండి.

శ్రీ సి. వి. కె. రావు :— నరసింహంగారి రిపోర్టు మాకు అందజేయండి.

Mr. Speaker .-The hon Minister says it is a very big report.

Sri M Manick Rao .— If the hon. members want some of the very important suggestions made by the Narasimham Committee, I can give them

Sri C V, K Rao .— We want the entire report.

Sri M Manick Rao '— It is more than 400 pages. Within one week, I can't place the entire thing on the table of the House.

Sri C. V K Rao '— Are we not having administration reports?

Sri M. Manick Rao — Time factor is there.

Sri P V Narasimha Rao — Generally, the procedure we follow is that when we have a very bulky report, we place a few copies—half a dozen copies—in the library for the hon. members to refer and after the Government examines the report, if it is found feasible, we give a gist of the report - an outline of the recommendations - in a very short brochure—like thing, and that can be placed on the Table of the House.

Sri C V K. Rao '— There is a principle involved. There are some reports useful and there are some reports not useful. This is an important report concerning the Municipal Administration అందుచేత ఆ రిపోర్టు కాపీలు మెంబర్లకు అందజేయడం ప్రభుత్వం యొక్క విద్యుక్త ధర్మం.

Mr Speaker '— The hon. Minister says some copies will be placed on the library and a gist of it will be placed on the table of the House.

శ్రీ పి. నిరంజనరావు (మల్లేశ్వరం) .- మై క్వశ్చన్ ఈజ్ నాట్ ఎబౌట్ కాపి. ఇప్పుడు మంత్రిగారు రిపోర్టు ఎగ్జామిన్ చేస్తున్నామని చెప్పారు. రిపోర్టు వారి దగ్గర ఉన్నది కనుక అడ్-హాక్‌గా కొంత డబ్బు మంజూరు చేస్తారా? చాలా ఆర్థిక ఇబ్బందులలో మునిసిపాలిటీలు వున్నాయి కాబట్టి pending that decision on the report, is the Government going to give grant to the municipalities?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు:—ఈ రిపోర్టు సెప్టెంబరులో వచ్చింది. వేరేవేరే ఫైనాన్సియల్ కమిట్‌మెంట్సు ఏమేమి వున్నాయి. ఫైనాన్సియల్ కమిట్‌మెంట్సు లేనివి ఏమేమి వున్నాయి ఆలోచిస్తున్నాము. కొన్ని రూల్సు అండ్ రెగ్యులేషన్సు అమెండ్‌మెంటు

సజషన్సు వున్నాయి. ఇవన్ని 149 సజషన్సు వున్నాయి వాటిలో మేము కొన్ని ఆలో చన చేస్తున్నాము. తరువాత యెలా ఏ హెడ్‌లో ఇవ్వాలి అని గవర్నమెంటు ఆలోచిస్తుంది.

శ్రీ పి. రత్నసభాపతి (రాజంపేట) :— రిపోర్టు 400 పేజీలు వున్నాయని అన్నారు. The recommendations part of the report will not be of so many pages అన్నారు. వారు 149 రికమెండేషన్స్ వున్నాయని అన్నారు. Each recommendation can be reduced into one sentence Recommendations part of the report can be supplied to the members Will the Government consider that? అది ఒకటి. రెండవది ఈ పూరి కొట్టాలు వున్నాయి. అవి దేశం మొత్తం పైన సెంట్రల్ గవర్నమెంటువారు కాని మన గవర్నమెంటువారు కాని గరీబ్ హటావో అనే పాలసీని అనుసరించి ఆ కొట్టాలపైన పన్నులు రద్దు చేస్తున్నారు. అన్నటువంటిది తెలుస్తున్నది. ఈ గవర్నమెంటు కూడా మునిసిపాలిటీలలో ఈ పూరి కొట్టాలపైన పన్ను రద్దుచేసే ఆలోచన యేమన్నావుందా?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు — ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పినట్లు హట్సుకు 36 రూపాయలు కన్నా రెంటు ఎక్కువ వున్నదానికి ఉంది. మొన్ననే కమిటీలో దానిని పెంచాలనే ఆలోచన చేసినాము. అది 36 రూపాయల నుంచి 50 రూపాయలు చేయాలనే ఉద్దేశం వున్నది. ఇట్ ఈజ్ అండర్ కన్సిడరేషన్.

శ్రీ బి. రత్నసభాపతి — ఐ డోంట్ ఫాలో ది ఆన్సర్.

శ్రీ ఎమ్. మాణిక్‌రావు — ఈ హట్సు విషయంలో ఇప్పుడు 36 రూపాయలు రెంటు వుంటే దానిని మేము మార్పు చేయాలని అనుకొనుచున్నాము. దానిని 36 రూపాయల నుంచి 50 రూపాయలకు ఎన్‌హాన్సు చేయాలని అనుకొంటున్నాము. అలా చేసినట్లయితే మునిసిపాలిటీ ఏరియాలలో ఉన్నవారిలో 60%, 70% కు బెనిఫిట్ అవుతుంది. అందుచేత ఆ ప్రపోజలు నాకు వుంచి. అది ఆలోచన చేస్తున్నాము.

శ్రీ మాలే వెంకటనారాయణ (ఏలూరు) — ఇది చాలా ముఖ్యమైనటువంటి రిపోర్టు. అర్బన్ ఏరియాస్‌కు సంబంధించినటువంటి యమ్. యల్. ఏ లకు అయినా నరసింహంగారి రిపోర్టులో ఉన్న రికమెండేషన్స్ అనేటటువంటివి ఇచ్చినట్లయితే చాలా బాగుంటుందని నా వుద్దేశ్యం. మొత్తం 400 పేజీలు అక్కరలేదు. రికమెండేషను ఇస్తే చాలు.

మిస్టర్ స్పీకర్ — ఇస్తామని చెప్పారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) — సి. నరసింహంగారి రిపోర్టు వచ్చి అప్పుడే 3 మాసములపైన అయిపోయింది. రిపోర్టు వచ్చిన తరువాత కొన్ని ముఖ్యమైనటువంటి డెసిషన్సు తీసుకొనివస్తామని గత సెషన్‌లో చెప్పారు. రివిజన్ ఆఫ్ రెంట్సు కాపిటల్ వాల్యూ మీద కాకుండా రెంటల్ బేసిస్‌మీద వేయాలని యెజిటేషన్ తీసుకొనివస్తే గవర్నమెంటు స్టే ఇచ్చారు. ఈ సి. నరసింహం రిపోర్టును అనుస

రించి మీరు యెప్పుడు డెసిషన్ తీసుకుంటారు ? When is the revision of rents going to see the limelight? That is the thing to be considered.

Sri M. Manick Rao — I have already pointed out that the Government has received this report only recently-- on 1-9-1971 - and immediately after taking charge of this portfolio I have started examining the whole thing and the matter is still under consideration What the member said is not correct The Government has received this report on 1-9-1971.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :— (విజయవాడ-ఈస్ట్) ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినది నార్మల్ పరిస్థితులలో రీజనబుల్ కొన్ని కాపీస్ లైబ్రరిలో పెట్టడం ప్రింటు అయిన తరువాత్ సభవారికి ఇవ్వడం. ఇది లాస్టు సెషన్ ఆఫ్ ది హౌసు. వచ్చేఅసెంబ్లీలో ఎవరు ఉంటారో ఎవరుపోతారో తెలియదు. సెప్టెంబరులో బ్రహ్మానందరెడ్డిగారు ఈ విషయం తెలియపరచినప్పుడు వుయి రిక్వెస్టెడ్ హిమ్ ఆల్సో for half-an-hourడిబేట్. వారు ఇప్పుడుకాదు గవర్నమెంటును పరిశీలించనివ్వండి అన్నారు అందువల్లత్వరగా ప్రింటు చేయించి కాపీసు అంతజేస్తే దానిపైన మా సూచనలు ప్రభుత్వానికి అందజేయడానికి అవకాశం ఉంటుంది. మేము ప్రభుత్వానికి సహకరించి సహాయము చేయాలని ఆత్రుత పడుతున్నాము అందుచేత వారు పరిశీలించే టైములో విస్తృతంగా ఇంటెరెస్టు ఉన్నవారికి అది అందజేస్తే మా సలహాలుకూడ ప్రభుత్వానికి అందజేస్తాము. వారికి మంచివని తోచినవి స్వీకరించవచ్చు. లేనివి నిరాకరించవచ్చు వారంలోజులలో ఆ నివేదిక అందజేసి అలాంటి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. అందుచేత ముఖ్యమంత్రిగారు చెప్పినదానికి కొంత సవరణ మనవి చేసుకొంటున్నాను. తమరు రూలింగు ఇస్తే మంత్రిగారు He is an young man who can act with vigour and it does not take much time to get it printed and circulate to the House.

Sri M Manick Rao .— My difficulty is, as already stated by the Chief Minister, it is a very bulky report and it is not possible to get it printed within a short span of time. I am personally more anxious than the hon members themselves to have the same printed and circulated to the members. The position is I have already asked the Government Press about this matter. I know an hon. member like Dr. T. V S Chalapathi Rao won't leave me like that. I had examined the whole thing, but the time factor is there We can't submit the whole report within a week. But as the Chief Minister suggested I will place five or six copies of the report in the library and that will be useful for the members. I would even tell the members that if they want to give me any good suggestion, they can forward the same to me directly.

Sri P. V. Narasimha Rao :— That is correct.

Sri K. Govind Rao :— It may be placed on the library before we disperse.

Sri M Manicka Rao :— Yes; yes.

శ్రీ పి. సుబ్బయ్య :— ఒక గుడిసెకు సంత్సరానికి 36 రూపాయలు అంటే నెలకు ఎంతపడుతుంది. మునిసిపాలిటీలలో 3 రూపాయలు అద్దె ఉండేటటువంటి గుడిసె ఉండదు. కనుక అంతతక్కువ కాకుండా ఇదివరకు ఉన్నటువంటి కాపిటల్ వాల్యూ రు. 900 లను రు. 1200 చేయమని కోరుతున్నాను. ఆ విధంగా ఆలోచన చేస్తారా?

Sri M Manick Rao :— The hon lady member wants to know how she can go to the library If she wants, we can provide some proper place for her in the library,

Mr. Speaker — Everybody has access to the library.

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :— గౌరవసభ్యులు పూల సుబ్బయ్యగారు చెప్పినట్లు రు. 36 సంవత్సరానికి కాదు. నెలకు చెబుతున్నాను, వైజాగులో ఒకగుడిసె రు. 60 ల కిరాయకు దొరుకుతుంది. We can't compare all the huts in the State situated in different towns In Vizag, a small hut is getting Rs.70/- per month We can't take that as the basis because we want to give benefit to all the people in all the muncipal areas

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ ప్రపోజల్సులో చదివి ఉంటారు. కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ లోకల్ అథారిటీస్ పబ్లిక్ అకౌంట్సు కమిటీ అనేది చాలా ఇంపార్టెంటు సజెషన్ ఉంది. అది మీరు ఏమి ఫాలో అవుతున్నారు? దానికి ఏమైనా కమిటి వేస్తారా?

శ్రీ యం. మాణిక్‌రావు :— అధ్యక్షా, నేను ఇప్పుడే మనవిజేశాను. ఈ 149 రికమెండేషన్సులో పైనాన్సియల్ కమిట్‌మెంట్ లేని రికమెండేషన్స 34 ఐటమ్స వున్నాయి. నేను మూడు, నాలుగు గంటంపేపు ఆఫీసర్సు అందరితోనూ కూర్చుని కంప్లీట్ లిస్టు తయారుజేశాను. పైనాన్సియల్ కమిట్‌మెంటులేనివి 15 ఐటమ్స వున్నాయి, అందులో కొన్ని - రూల్స అండ్ రెగ్యులేషన్స్ అమెండ్ చేయవలసినవి 45 వున్నాయి. నేను డిటెయిల్డ్‌గా ఎగ్జామిన్ చేస్తున్నానని మనవిజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— పైనాన్సియల్ కమిట్‌మెంటు పూర్తిగాలేదు. ఒక జి. ఒ. తో అయిపోతుంది. పాత రూల్సును మార్చనక్కరలేదు. You can issue a G O, saying taat you are constituting local authorities public accounts committee.

Sri M. Manick Rao :— I am not issuing a small G. O. I am issuing a very big G. O.

Sri Vavilala Gopalakrishnayya:— As big as yourself.

Sri M. Manik Rao :— Definitely.

IRON ORE DEPOSITS IN PRAKASAM DISTRICT

940—

* 2494 Q.— Sri R. Mahananda — Will the hon. Minister for Women Welfare be pleased to state:

(a) whether it is a fact that deposits of Iron ore are found in the taluks of Ongole and Addanki in Prakasam District during the geological survey conducted by the Andhra University recently;

(b) what are the details of the deposits found there, and

(c) whether the Government will take up the exploration of the Iron Ore at those places?

The Minister for Women Welfare (Smt Padma Bhaskara Reddy) :—

A —

(a) and (b) and (c) — A statement is placed on the Table of the House.

STATEMENT IS PLACED ON THE TABLE OF THE HOUSE.

Mr. Speaker .— Smt. Eswaribai has given another notice under Rule341 of the Assembly Rules, Viz ,"Will the hon. Minister for Revenue be pleased to state how much waste land or the Government land was assigned to Harijans inYellareddy and Kamareddy during the years 1969-70, and 70-71 up to-date How many persons were benefited of the assigned lands? How many pattas have been granted? How many are remaining and what steps will be taken to assign more lands to the applicants still undisposed?"

Sri P. V. Narasimha Rao.— This involves collection of statistics, and information. రూ. 341 క్రింద వచ్చినప్పుడు తమరు హౌస్‌ముందుకు

తీసుకురావడం బాగానే ఉంది.వెంటనే మాకు ఇబ్బంది చెప్పుకునే అధికారం మాకు కూడా ఉండాలి కదా. మాకు సమయం ఇప్పించండి. స్టార్డ్ క్వశ్చన్ వేయాలని అనండి.

శ్రీ సి. వి. కె. రావు .— ముఖ్యమంత్రిగారు అనేది రూ, 341 క్రింద తీసుకో కూడదని.

Mr Speaker — This can be taken up on 1st Deeember

Sri C V K Rao:— That is alright, Sir. Now I think, in your Ohamber he will influence you, Sir.

Mr Speaker ·— That is a very bad remark made by the member. That is very uncharitable. You are an hon. member, you must know your responsibility.

Sri C. V. K. Rao ·— As a matter of fact the Chief Minister should not hold that view. You (towards Speaker) are quite liberal, more liberal than anybody else. Therefore he cannot hold that view "I am speaking on the floor You cannot admit that under341."

శ్రీ పి. వి. నరసింహారావు ·— నేను ఎక్కడ చెప్పాను? వినిపించుకోకుండా మాట్లాడితే ఎట్లా?

ANNOUNCEMENT

re :— Postponement of Matters under Rule 341

Mr Speaker ·— T Purushothama Rao has given notice under Rule 341 of the Assembly Rules. He is not present. We will take in on...... . Sri Madhava Rao has given notice under Rule 341 "The Central Government allotted Rs.8.2 crores for the strengthening widening and laying of roads in Andhra Pradesh State. Out of it our Government spent only Rs 60 lakhs and the balance is being diverted to Madras State and thus the State Government is losing the entire amount of over and above Rs. 60 lakhs" I request the Deputy Chief Minister to make a statement.

శ్రీ సి. సుబ్బారాయుడు :— డిప్యూటీ ఛీఫ్ మినిస్టరుగారు కౌన్సిలుకు వెళ్లారు. 30 వ తారీఖుకు దీనిని వేయాలని వారి తరపున కోరుతున్నాను.

Mr. Speaker :— It will be taken up on 30th.

Srimati. J. Easwari Bai has given notice under Rule 341. This also can be taken up on 30th November, 1971.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజుగారు ఈ విధముగా నోటీసు యిచ్చారు. "పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ సంవత్సరం రెండవపంటకు అడిషనల్ ఏరియాకు పర్మీషను యివ్వ లేదు. గత సంవత్సరం 50 వేలు ఎకరాలకు యిచ్చారు. యీ సంవత్సరం అసలు యివ్వక పోవడంవల్ల జిల్లా రైతాంగం చాలా ఆందోళన చెందుతున్నది, యీ విషయం ప్రభుత్వం తెలుసుకొనడానికిగాను నోటీసు యివ్వబడినది."

ఇది రివిన్యూ మినిస్టరుగారికి యిచ్చారు. ఇది యిరిగేషను మంత్రిగారికి యివ్వాలి. రివిన్యూకి సంబంధం లేదు.

Mr. Speaker :— We will take this up on 1-12-1971

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— హెల్త్ విషయం లో చెప్పాను.

Mr. Speaker — The Minister for Health is not present. We will take it up on 1—12—1971.

Sri Ch. Rajeswara Rao, Sri R Satyanarayana Raju and Dr T. S Murthi have given notice under Rule 341 about the representatives of Krishna District working jurnalists going on a hunger strike to get redressal of their longstanding demands .

శ్రీ పి. వి. నరసింహారావు :— నేను నిన్ననే చెప్పాను They came and gave me a memorandum As I said, the matter pertains to some payment of wages, 8th December has been fixed for production of their accounts I have already stated in the Ass embly that this will be taken up by the Labour Department after 8—12—1971

CALLING ATTENTION MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

(1) Alleged mis behaviour of S I of Police, Chirala against the R T C Staff

(2) Transfer of S I of Police, Chirala

శ్రీ జి. శివయ్య — అధ్యక్షా, ఈ సంవత్సరం నవంబరు 2 వ తారీఖున కార్తీక పూర్ణమి జరిగింది. కార్తీక పౌర్ణమి రోజున ఒంగోలు జిల్లాలో చీరాల ప్రాంత ప్రజలు ఓడరేవు దగ్గరకు వెళ్ళి సముద్రములో మునిగినట్లయితే వారు చేసిన పాపాలు పోతాయని పుణ్యం వస్తుందనే అభిప్రాయం అక్కడ వుంది. ఆ ప్రాంతంలో దాదాపు కొన్ని వేలమంది సముద్రానికి పోవలసిన అవసరము వచ్చింది. ఆర్.టి.సి. వారు బస్సులు వేసి ప్యాసింజర్సును తీసుకుని రావడానికి సౌకర్యం ఏర్పాటు చేశారు, Sir I amy be permitted to speak in English. There are very few buses, if they put more number of buses they cannot ply them on the small roads. Therefore, at this stage it will be inevitable to take more passengers in every trip On that day, it seems, there was heavy overloading in the R. T C as well as some private buses. The Local Inspector of Police seems to have intervened and asked the R T. C, Bus conductors and drivers to show their licences etc. to know whether they have got permits One thing we should remember is there were thousands of people, and they were in a hurry to reach their destination which is about 5 or 6 miles. Now the Police Inspector questioned the conductors and others, and when they stated, 'this is peak time and we need to act very quickly within one or two hours to clear the traffic' without knowing the consequences or the situation he seems to have manhandled two

or three drivers and conductors of the R. T. C and took away their badges, etc This has created a sort of dissatisfaction amongst the R T C employees The local Inspector of Police does not want the R. T. C. to overload, whereas he allowed all the private bus owners to have overloading. Thus, he has discriminated between private bus operators and the R T. C. As far as my enquiry goes, he has made that discrimination and that is the truth. There must be some motive behind the police officer in allowing overloading on some private buses and not allowing on R T. C. buses.

The second point is, the Inspector has man-handled and abused the R T C drivers and conductors. There was the local Divisional Controller also and, it seems, he has remarked, 'I know why you are overloading and I know your purpose' My point is normally when there is a situation the local officers should manage the traffic and if they do not manage it the whole thing goes wrong and the people blame the Government. Here, the R. T C. is owned by the Government and the Divisional Controller is not a small officer; the Divisional Controller is an important officer and he has heavy responsibility. Therefore, the misbehavior of the Police Inspector has created a sort of dissatisfaction in the workers that they have been insulted, etc. On that they have preferred complaints and nothing has been done yet. We want the Government to enquire into it and take necessary action on the officer who has done wrong Supposing the Government fails to take action, the R. T C. employees may give a call for a General Strike and that will harm not only the public but it will affect the Government also. So, it is an urgent matter and the Government should look into this.

Here, there is one aspect to be considered. There may be overloading as far as the police are concerned and probably the Police Inspector might have though that the R. T. C. employees might have allowed overloading without issue of tickets, etc. Is there any case that the Police Inspector has checked the tickets and found more passengers without tickets. If so, he should have sent a report to the Government and taken some action against him. Therefore, I feel that the Local Police Inspector has not acted properly in misbehaving and man-handling the R. T. C. drivers and conductors. On this, some of the R. T. C. employees have gone on hunger-strike and now they are preparing for a General Strike throughout the State. If that is allowed it will create hardship to the public and loss of revenue to the Corporation. I request the Government to make a proper enquiry. The R T. C. employees feel that if the Inspector is continued in the same post. that justice may not be done to them and they want that the Inspector should be transferred. That is my request.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి (తిరుపతి) :— అధ్యక్షా, శివయ్యగారు కాలింగ్ అటెన్షన్ నోటీసు యిచ్చారు పర్వగడ కోటయ్యగారు ఒక నోటీసు యిచ్చారు. ఒకరు ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరును రిమైన్ చేయాలని. ఇంకొకరు బదిలీ చేయాలని కోరుతున్నారు. శ్రీ నారాయణస్వామిగారు రెండు నోటీసులలో సంతకం చేశారు. వారు రిటెన్షన్‌ని కోరుతున్నారా? బదిలీని కోరుతున్నారా?

శ్రీ జి. వెంకటరెడ్డి — అధ్యక్షా, ఈ సర్కిల్ ఇన్‌స్పెక్టరు వ్యవహారములో శాసనసభలో 15 మంది సభ్యులు ఒక ప్రక్క ఇంకొక 15 మంది ఇంకొక ప్రక్క కాలింగ్ అటెన్షన్ తీసుకురావలసిన పరిస్థితి ఏర్పడినది అంటే....

శ్రీ పర్వగడ కోటయ్య:— అధ్యక్షా, దానిలో వారి పేరు ఉన్నదా?

శ్రీ జి. వెంకటరెడ్డి.— వున్నది,

శ్రీ పర్వగడ కోటయ్య:— లేదు.

శ్రీ జి. వెంకటరెడ్డి — దానిలో లేకపోవచ్చును. కాని, నేను ఒరిజనల్‌గా యిచ్చిన దానిలో నా పేరు ఉంది.

శ్రీ జి. లచ్చన్న.— ఈ పొరపాటును గ్రహపాటుగా తీసుకొని విరమించు కొంటే మంచిదేమో.

శ్రీ జి. వెంకటరెడ్డి.— ఆ సంగతి మాకు తెలుసు. వారి కన్న తెలివి మాకు ఎక్కువే వుంది.

శ్రీ జి. లచ్చన్న:— ఇటువంటి అవకాశము మిగతా వారికి కూడా యివ్వవలసి ఉంటుంది వారి పేరు ఎజెండాలో లేదు కదా.

శ్రీ జి. వెంకటరెడ్డి — నా పేరు వుంది. మాట్లాడనివ్వండి, చీరాల పట్టణానికి సంబంధించిన సర్కిల్ ఇన్‌స్పెక్టరును ఇంత మంది శాసనసభ్యులు శాసనసభ దృష్టికి తీసుకువస్తున్నారు అంటే ఫైలులో ఏదో త్రికోణము వున్నట్లే కన్పిస్తున్నది. సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా ఎవరు వుండాలి. ఎవరు వుండకూడదు. ఎవరు పనిచేస్తున్నారు. యెవరు పనిచేయడము లేదు. వీరు అయితే దేశము మొత్తము మీద లా అండ్ ఆర్డరును మెయిన్ టెయిన్ చేస్తున్నారనే పాయింట్లు రావడము చాలా దురదృష్టకరమైన విషయము. ఆ రోజు కార్తీక పౌర్ణమి. వాడరేవుకు సముద్రస్నానానికి లక్ష మంది జనము వచ్చారు. పట్టణానికి వాడరేవు 5 మైళ్ళ దూరములో వుంది. సముద్రము దగ్గర అన్నము వండుకొనే దానికి ఎటువంటి సౌకర్యాలు లేవు, వారు చీరాల పట్టణానికి వచ్చి అన్నము వండుకోవాలి. సూర్యోదయము లగాయతు 11 గంటల టైము వరకు స్నానాలు అవుతాయి. 10-12 గంటల మధ్య కాలములో ఆ లక్ష జనాన్ని చీరాల పట్టణానికి తీసుకురావలసిన అవసరం వుంది. ఇది ఆర్. టి. సి. వ్యవహారము. వారు ఓవరులోడ్ చేశారు. అనే దానిలో సందేహము లేదు. ప్రజా సౌకర్యము కోసము వారు ఓవరులోడ్ చేశారు. మేకార్యాలకోసమో,

లంచము తీసుకోడానికో అనే పద్ధతిలో ఓవర్‌లోడ్ చేసినదికాదు. కాని సర్కిల్ యిన్‌స్పెక్టరుకు ఇబ్బంది వచ్చినది. ప్రైవేట్ బస్సులవారు ఓవర్‌లోడ్ చేస్తున్నారు. ఆర్. టి సి వారు ఓవరులోడ్ చేస్తున్నారు. ఆ రోజు కార్తీక పౌర్ణమి. ఇదంతా ప్రజలకు వ్యతిరేకముగా జరుగుతున్నట్లు ఆ రోజున ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు జ్ఞాపకం వచ్చినట్లు వుంది. కండక్టర్సును పట్టుకొన్నారు. వారేమో డిపిసి ఇన్‌స్ట్రక్షన్సు వున్నవని చెప్పారు. ఆ డిపిసి ప్రక్కనే వున్నాడు He is in shabby dress He did not recognise the man. He is a man who is drawing Rs 1500 to Rs. 1600 a month, and here is a Circle Inspector drawing Rs. 300 to Rs. 400/, ఆ ఇన్‌స్పెక్టరు మన స్తత్వము చెప్పడానికి ఇది చెబుతున్నాను డి. పి. సి. ని చాలా దుర్భాషలాడడమే కాకుండా కండక్టర్లను కొట్టటము జరిగింది వారు స్ట్రయిక్ చేశారు. హర్తాళ్ జరిపారు? రిలే సత్యాగ్రహము చేశారు. కాటాని రామమోహనరావు, సెక్రటరీ, ఐ. ఎన్. టి. యు. సి. చీరాలలో సత్యాగ్రహం చేశారు. ఈ ఇన్‌స్పెక్టరు పైన యాక్షన్ తీసుకోవాలని, వారి దౌర్జన్యము నశించాలని పెద్ద ప్రొసెషన్ కూడా నడిచింది. ఏ రాజకీయ పార్టీల వారు దీనిలో జోక్యము కలుగచేసుకొనలేదు. ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరును అక్కడనుంచి ట్రాన్స్‌ఫరు చేసి యాక్షను తీసుకొంటామని ఎస్. పి. కలెక్టరు ఇంటర్‌ఫియరు అయి క్లియరుగా అస్సూరెన్స్ ఇచ్చారు. ఇవ్వడమే కాకుండా సత్యాగ్రహము చేయడము. 15 వ తేదీ నుంచి స్ట్రయిక్ చేస్తామని నోటీసు ఇవ్వడము జరిగింది. దానిమీద యస్. పి. ఇంటర్‌ఫియర్ అయి వారిని అక్కడనుంచి ట్రాన్స్‌ఫరు చేయిస్తామని ఎంక్వయిరీ చేస్తామని ప్రామిస్ చేస్తే వారు స్ట్రయిక్ నోటీసును విత్‌డ్రా చేసుకొన్నారు. ఆయనకు స్పెషల్ డ్యూటీ వేశారు. ట్రాన్స్‌ఫరు చేశారట పేరుకు I represented to the I G. P. also When I represented to the I. G P, it is his duty to institute an enquiry by shifting him from that place. When I represented the matter to I. G P., do you know what he said You give it in writing. I will refer it to S. P. and D S. P. I will record your statement. We are not people to be told that way. అక్కడ కూడా గాంబ్లింగ్ హౌసెస్ వున్నవి 6 పైసలు స్టేక్ పెట్టుకొని ఆడుకుంటూ వుంటే ఈ పోలీసువారు పట్టుకొంటూ వుంటారు. రూపాయి పెట్టి ఆడుకొనే పెద్ద వారిని పట్టుకోరు. అటువంటి వారిని పట్టుకొనడము వారికి చేతకాలేదు. ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరు వంటి మహానుభావుడు లేరని పబ్లిక్ మీటింగు పెట్టి ఉపన్యాసాలు చేసే స్థితికి శాసన సభ్యులము వచ్చాము. అంటే అది చాలా హృదయవిదారకమైన విషయము. సర్కిల్ ఇన్‌స్పెక్టరు ట్రాన్స్‌ఫరు కోసము హర్తాళ్ జరిపి, పబ్లిక్ మీటింగు పెట్టవలసిన అవసరం ఏమి వచ్చినది? ఈ విషయముదో ప్రభుత్వము ఎంక్వయిరీ జరపాలి. ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరు చీరాల పోలీసు స్టేషన్‌లో కూర్చొని అక్కడ కథా కార్యక్రమము జరుపుతూ వుంటే అన్యాయము చేసినవారు అవుతారు. ఆర్. టి. సి. వర్కర్లకు, లోకల్ పీపుల్‌కి వీరు చేసిన దుర్మార్గాలు చాలా వున్నవి. అందువల్ల వారిని [illegible] స్టార్ట్ ఆఫ్.

ప్లేసు కి ట్రాన్స్ఫరు చేసి ఎంక్వయిరీ చేయాలి. వారు 10 మంది సభ్యులు ఇచ్చారు. ఇటు 10 మంది ఇచ్చారు అనే పద్ధతి కాకుండా, గుర్రాన్ని గాడిదను ఒకే చోట కట్టడ మనేది కాకుండా ఎంక్వయిరీ చేయాలి. He shou'd be shifted from that place, An enquiry should be conducted. Then only, I think people will be satisfied

శ్రీ బి, పాపిరెడ్డి (అల్లూరు) :— అధ్యక్షా ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఇనస్పెక్షను. ఇంటరాగేషను కొత్త పద్ధతిలో ఏర్పాటు చేసినట్లు వుంది. ఆయన ఆ పోలీసు స్టేషనును హెయిర్ కటింగ్ సెలూన్‌చేశారు ఆ ఎలేజ్డ్ accused యొక్క ఒళ్లు అంతా గొరగడమే కాకుండా కనురెప్పలు కూడా కత్తిరించి వేశారట. మెడకు అట్ట కట్టించి ఊరు అంతా త్రిప్పారట. అది చాలక ఆడవారిని గుడ్డలు విప్పించి ఒకరి మీద ఒకరిని ఎక్కించి, అంటే వారి భుజాల మీద ఎక్కించి ఊరు అంతా త్రిప్పించారు, అందువల్ల అటువంటి సర్కిల్ ఇన్‌స్పెక్టరును ట్రాన్స్ఫర్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య. — అధ్యక్షా, 2-11-71 న చాల మంది జనము ఆర్.టి సి. బస్సులలో పోతూ వుంటే బస్సులలోనుంచి కండక్టర్లను, డ్రైవర్సుని దించి కొట్టడము ప్రధానమైన విషయము. ఆర్. టి. సి వారు ఏ పరిస్థితులలో ఓవరులోడు చేశారు' ఎందుకు చేయవలసివచ్చినది? అనే విషయాన్ని ఆలోచన చేయకుండా డ్రైవర్సుని, కండక్టర్లను దించి కొట్టడం ప్రధానమైన తప్పు. మేము చేసేది ఏమి వుంది? డిపిసి అక్కడ బస్సులలో జనాన్ని ఎక్కించి పంపుతున్నారు. అని కండక్టర్లు అంటే వారిని తిట్టడము, డి సి పి ని అసభ్యముగా మాట్లాడడము. ప్రజలను గందరగోళపరచడము జరిగింది. కొట్టడమే కాకుండా 8 మంది డ్రైవర్సు లైసెన్సులు తీసుకొనడమనేది ప్రధాన విషయం. ఓవరులోడ్ ఏ పరిస్థితులలో చేశారు' లక్షమంది జనము సముద్రస్నానానికి పోయి వస్తూ వుంటే ఓవరులోడ్ వద్దు అంటే ఎవరైనా వినేవారు ఉన్నారా' ఆ సమయంలో యిది ఎట్లా ఆయన బుర్రలోనికి వచ్చినదో అర్థము కావడము లేదు. మామూలుగా బస్సులో పైనా క్రిందా కూర్చొని పోతుంటే పట్టుకునే నాధుడు లేడు. ఆనాడు ప్రత్యేకంగా సి, ఐ. వచ్చి ఆ చర్య తీసుకోవలసిన అగత్యము ఎందుకు ఏర్పడిందో నాకు అర్థము కావడము లేదు. వారు యిది ప్రత్యేకించి చేసినటువంటి చర్య. ప్రజానీకానికి ఇబ్బంది. తరువాత డ్రైవరు కండక్టర్ల లైసెన్సెస్ తీసుకొని కొట్టడము, మరి ఇంతవరకు వారి లైసెన్సు వారికి యివ్వకపోతే వారి పరిస్థితి ఏమి కావాలి? ఇది సి. ఐ. డెలిబరేట్‌గా చేసినటువంటి చర్య అందుకని అతనిపై చర్య తీసుకోవాలి, అక్కడ ఇన్వెస్టిగేషన్ కొరకు జరుగుతున్నటువంటి చర్య ఏమిటి? అక్కడ ఒక డి. ఎస్. పి. ని వేశారు. వేస్తే ఆయన యిద్దరిని మాత్రం ఎంక్వయిరీ చేసి తక్కిన వారిని చేయలేదు. పైగా అతనిని ట్రాన్స్ఫర్ చేయాలంటే, ట్రాన్స్ఫర్ చేయకుండా అక్కడ ఎస్. ఐ. కి చార్జి ఇప్పించి నాటకం ఆడుతూ వున్నారు. అందువల్ల యీ ఘటన యావత్తు దర్యాప్తు జరుపబడాలి. న్యాయము చేకూర్చ

బదాలి. అక్కడ కార్మికుల బాధలను బాధ్యులు అయినటువంటి సి. ఐ. ని వెంటనే ట్రాన్సుఫరు చేయాలి. ఒక అన్యాయం ఇలాగవుంటే, మరి కొంత మంది పోయి పోలీసు స్టేషన్‌లో పూలదండలు వేయడం, ఆయనకు అనుకూలంగా సపోర్టు చేయడము, ఆయన మంచివాడు కావచ్చు, అది గాదు, కాని యీ ఘటనను వారు ఏ విధంగా నిర్వహించారనేది చూచుకోవాలి గాని ఆయన మంచి వాడా చెడ్డ వాడా అనే పూర్వాపరాలకు పోవలసిన అవసరము లేదు. అక్కడ ఆర్.టి.సి. డ్రైవరును కొట్టడము తరువాత బస్సును ఆపుదల చేయడము, ఇష్టము వచ్చినట్లు తిట్టడము యీ కార్యక్రమము చేశాడా లేదా? దాని మీద చర్య తీసుకోవాలి. కాని ఆయన మంచివాడు అయితే వారికి కావచ్చు. ఈ ఘటనపైన ఆయన తీసుకున్న చర్యకు ఆయన బాధ్యుడు గదా కాబట్టి తప్పనిసరిగా దీనిపై దర్యాప్తు జరిపించి ఆ సి. ఐ. పై చర్య తీసుకోవాలి. లేకపోతే యిలాంటివి రాష్ట్రమంతటాకూడా వ్యాపించిపోతాయి. పైగా ఆర్. టి. సి. ఎంప్లాయీస్ రాష్ట్రీయము మొత్తం మీద ఉన్నారు వారందరు యీ కార్యక్రమంలోకి దిగితే రాష్ట్ర రవాణాకు యిబ్బంది అవుతుంది. బందు అవుతుంది ప్రజానీకానికి ఇబ్బంది కలుగుతుంది. అందుకని యీ విషయంలో తప్పని సరిగా ముఖ్యమంత్రిగారు చర్య తీసుకోవాలి. మనుష్యులు ఏటువంటివారు అనేదిగాదు. జరిగిన ఘటనకు ప్రాముఖ్యము యిచ్చి అలస్యము లేకుండా చర్య తీసుకోవాలి. ప్రజా క్షేమము దృష్ట్యా, ఆర్, టి. సి ఎంప్లాయీస్ పట్ల వారు చేసినటువంటి దౌర్జన్యానికి ప్రతీకార చర్య తీసుకుంటే తప్ప న్యాయము జరుగదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకరు:— సెకండ్ ఐటం మిస్టర్ కోటయ్య.

శ్రీ పి. కోటయ్య:— పై కాల్ ఎటెన్షన్‌కు ముఖ్యమంత్రిగారు సమాధానము చెబుతారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— రెండింటికి కలిపి ఒకేసారి చెబుతాను.

శ్రీ పి. కోటయ్య:— ఇందులో రెండు సమస్యలు ఉన్నవి. వేర్వేరుగా సమాధానాలు ఇస్తే బాగుంటుందేమో ఆలోచించండి. ఎందుకంటే ఇవి రెండుసమస్యలు. ఒకటి ఏమంటే నవంబరు రెండవ తేదీన చీరాలకు నాలుగున్నర మైళ్ళ దూరంలో వున్న ఓడ రేవు స్నానాల సందర్భములో జరిగినటువంటి సంఘటన. రెండవది, అక్కడి సర్కిల్ యిన్‌స్పెక్టరును ట్రాన్సఫరు చేయాలనేటటువంటి ప్రతిపాదన. దానికి దీనికి ముడి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారు మిత్రులు. కాని యివి రెండు విడి విడి సమస్యలు, ఎందుకంటే ఓడ రేవులో జరిగిన సంఘటన ఏమిటి? తరువాత ట్రాన్స్‌ఫరుకావలసిన దానికి వెనుకవున్నటువంటి భాగోతము ఏమిటి? నేను యీ హౌస్‌లో చెప్పాను. చీరాలలో 4 సంవత్సరాల నుండి లా అండ్ ఆర్డరు లేదు. ఒక మనిషిని పార్కులో చంపి వేస్తే దర్యాప్తు లేకుండా పోయింది. మరొక మనిషిని, ఎడ్లు కొనడానికి ప్రయాణము చేస్తుంటే డబ్బు పోగొట్టుకొని హత్య చేయబడితే దానికి దర్యాప్తు లేకుండాపోయింది. ఒక బట్టలు ఉతికే కంపెనీలో మరొక కంపెనివారు పెట్రోలు పోసి మనిషిని చంపడానికి ప్రయత్నము

చేస్తే ఆలనా పాలనా లేకుండా పోయింది. రాత్రి పది గంటలకు సినిమా వెళ్ళి వస్తూవుంటే వరుసగా రేప్ కేసెస్ జరిగితే దానికి ఆలనా పాలనా లేకుండా పోయింది. దొంగతనాలకు అంతులేకుండా పోయింది. గ్యాంబ్లింగ్ డెన్స్, ఎవరు అక్కడ నడుపుతున్నారు? అక్కడ చైర్మన్‌గా ఉన్నటువంటి ఆయన, శాసనమండలి సభ్యుడు, బాలాజి రిక్రియేషన్ క్లబ్ అని పేరు పెట్టి అక్కడ చీట్ల పేకాటలు ఆడించి దేశాన్ని దోపిడి చేస్తుంటే యీ ప్రభుత్వం రక్షించలేకుండా పోయింది. బాలాజి రిక్రియేషన్ క్లబ్‌ట, శాసనమండలి సభ్యుడట, చైర్మనట. వాడు అక్కడ బాలాజి రిక్రియేషన్ క్లబ్ పెట్టి దేశాన్ని దోపిడి చేసి, చీట్ల పేకాటల మార్పిడిలో సాయంత్రానికి 500, 600, 1000 రూపాయలు పట్టపగలు దోపిడి చేస్తుంటే దిక్కులేకుండా పోయింది. అక్కడ బ్రాకెట్ కంపెనీలను ఎవరు ఆడిస్తున్నారు? వారికి సంబంధించిన వారంతా 5 బ్రాకెట్ కంపెనీలు పెట్టి అక్కడ వున్న పేదజనము రక్తాన్ని త్రాగుతూవుంటే రక్షణ లేకపోతే అప్పటి హోం మంత్రి అయినటువంటి వెంగళరావుగారికి చెప్పాను. ఏమయ్యా, నీవు పోలీసు మంత్రిగా వచ్చిన తరువాత అయినా యీ అత్యాచారాలను ఆపడానికి సాధ్యము గాదా? మీ శాఖలో సమర్ధవంతంగా పనిచేసేవాడు, నీతిగా, నిజాయితీగా పనిచేసేవాడు ఒక్క సర్కిల్ ఇన్‌స్పెక్టరు దొరకడా అని అడిగితే ప్రయత్నము చేస్తున్నాను, ప్రయత్నము చేస్తున్నానని జూలైలో ఒక ఇన్‌స్పెక్టరును వేశాడు. నాకు తెలియదు. ఇక్కడ అసెంబ్లీ జరుగుతుంది. అక్కడ గ్యాంబ్లింగ్ హౌసెస్ మీద బ్రోతల్ హౌసెస్ మీద అక్కడ ఉన్నటువంటి బ్రాకెట్ కంపెనీల మీద దాడులు వేస్తుంటే ఆ విషయం హిందూలో రిపోర్టు అయిపోయింది. అక్కడికి డి. ఐ. జి. లు మిగతా అందరు చేరి ప్రతి ఐ స్త్రీలో యిలాంటిది అవలంభించాలని యీ అక్రమ చర్యలు, యీ అవినీతి చర్యలు. యీ పెట్టుబడిదారుల కుట్రలన్నిటిని తుద ముట్టించాలని, పోలీసు ఆఫీసర్లందరు కూడా అప్రిషియేట్ చేసి ప్రతి ఐ స్త్రీలో కూడా యిలాంటి వ్యవహారాలు సాగాలన్నారు. అయితే తెల్లవారేసరికి హోం మినిస్టరుగారు నాకు చెప్పారు, ఏమయ్యా, మీ వాడిని ట్రాన్సఫర్ చేయమని అడుగుతున్నారు అని. అందుకని యీ ట్రాన్స్‌ఫరు ఇవాలిటిదిగాదు, ఆగస్టులో ప్రారంభము అయింది. జూలైలో వచ్చినటువంటి ఆఫీసరును, యెందుకు? వీరు ఫోను తీసుకుంటారు, దొంగతనం చేసిన వాడిని లేకపోతే క్లబ్‌లో పాల్గొన్నవాడిని, బ్రోతల్ హౌస్‌లో పట్టుకున్నవాడిని, వదిలించమని ఫోన్లు చేస్తారు యీ అధికార కాంగ్రెసుకు సంబంధించిన వర్గీయులు అంతా కూడా ఈ ఇనస్పెక్టరు చేయడము లేదు ఆ పని, నాకు తెలుసు. పర్చూరు సమితి ప్రెసిడెంటును బ్రోతల్ హౌసులో పట్టుకున్న గతి ఏమైంది. నేను అడుగుతున్నాను, పర్చూరు సమితి ప్రెసిడెంటును బ్రోతల్ హౌస్‌లో పట్టుకుంటే ఏమైనది?

ఇంటరప్‌న్....

శ్రీ జి. వెంకటరెడ్డి :— (Stood up and interrupted)

శ్రీ పి. కోటయ్య :— ఈయన ఐ. జి. ని అడిగాడట.

శ్రీ జి. వెంకటరెడ్డి :— (again stood up and interrupted.)

Sri Pragada Kothiah :— He must sit down. I am here to prove all those things Let the Government have an open enquiry. I will prove all these statements I am here to prove all these statements.

(Again Sri G Venkata Reddy stood up and interrupted)

Dr. T V. S Chalapathi Rao :— Why not the Chair control him? He is taking law into his hands. I request the Chair to ask him to sit down.

Sri Pragada Kotaiah :— I am the legislator from Chirala Constituency I must be knowing the full information about these things. He (referring to Sri G Venkata Reddy) cannot. He comes from another constituency.

(Sri G Venkata Reddy again stood up and interrupted)

Sri Pragada Kotiah .— This sort of attitude must be given up. It is not going to help.

ఇక్కడికి వచ్చి అక్కడ ఎక్కడో వున్నవారు, చిత్తూరులో వున్నవారు ఒకటు లేకపోతే మరొక చోటవున్నవారు, అక్కడ ఏమిజరిగిందో మామూలుగా తెలుసుకోకుండా ఏవరో చెప్పిన అభూత కల్పనలన్ని కూడా చెబితే I am local legislator, Sir.

శ్రీ జి. వెంకటరెడ్డి .— (again stood up and interrupted)

Sri Pragada Kotiah - Who elso can know better than I as to what is happening in my constituency?

ఈ విధంగా జరుగుతుంటే ఆగస్టులోనే చెప్పారు యిక్కడ మంత్రిగారు అయనను ట్రాన్స్ఫర్ చేస్తున్నామని, అప్పుడు, యీ దొంగతనాలు దోపిడీలు ఆగేవరకు కొంత కాలమైనా వుంచండి. ఒక ఆఫీసరును వేసి 4 నెలల్లో త్రిప్పి పంపించడము న్యాయము కాదని హోంమినిష్టరుగారికి చెప్పాను. ఇవాళ సాకు ఎమిటి? ఎవరు? సహజంగా ప్రతి పోలీసు ఆఫీసరుకు కొంచము నోటి దురుసుతనము వుంటుందని నేను అంగీకరిస్తాను. సాధారణముగా అందరికి తెలిసిన విషయమే: ఆనాడుటడ రేవులో ఏమి జరిగింది? అక్కడ లెక్క ప్రకారముగా దాదాపు 20 వేల మంది ప్రజలు వచ్చారు. ఒక ఆర్.టి.సి. బస్సులో పాసింజర్స్ అంతా కూర్చున్నారు. ఒకడ్రైవరు స్టీరింగు దగ్గర కూర్చున్నాడు. అబ్బాయి యీ బస్సును తోలు, ట్రాఫిక్ వెనుకనుండి వస్తుంది. అంటే నేను డ్రైవరును కాదు అన్నాడట అతను. డ్రైవరునుకాకపోతే డ్రైవరును పిలిచి త్వరగా దీనిని తొలగించుమని చెప్పాడట.

ఆర్. టి. సి. బస్సులో పాసింజరులంతా కూర్చున్నారు. డ్రైవరు సీటులో కూర్చున్న తనని సర్కిలు ఇన్‌స్పెక్టరు వెనుక ట్రాఫిక్ చాలా ఉంది. బస్సు తోలమంటే నేను డ్రైవరునుకాదన్నాడు నీవు డ్రైవరు కాకపోతే డ్రయివరును పిలిచి బస్సును త్వరగా తోలమని చెప్పి వెళ్లిపోయినాడు తిరిగి ఇన్‌స్పెక్టరు వచ్చి చూస్తే ఆ డ్రైవరును కాదన్న అతనే బస్సును డ్రయివు చేస్తున్నాడు. అప్పుడు బస్సు ఆపి అతనిని నీవు ముందు డ్రైవరును కాదన్నావు ఇంత హెవి లోడుతో బస్సును ఎందుకు డ్రయివు చేస్తున్నావు అని చీవాట్లు పెటాడు. దానికి కొంతమంది తిట్టారని కొంతమంది కొట్టారని అంటున్నారు. నేను చెప్పలేను. ఆయితే అయివుండవచ్చు. దానిపైన వారు 20 వేల మంది బిడ్డా పాపతోటి అవస్థలు పడుతుంటే చీరాలకు నాలుగున్నర మైళ్ళలో వారు స్ట్రయికు చేస్తున్నామన్నారు మీరు స్ట్రయికు చేస్తే చేసుకోండి కాని ట్రాఫిక్‌కు అడ్డంగా మీ బస్సులు ఉంచవద్దు అంటే నినకుండా రోడ్డు అంతా ప్రయివేటు బస్సులుగాని, రిక్షాలుగాని ఏవీ వెళ్ళకుండా పూర్తిగా బ్లాక్ చేశారు. అప్పుడు సర్కిల్ ఇన్‌స్పెక్టరు చేసేది లేక సబ్-కలెక్టరును పిలిపిస్తే సబ్-కలెక్టరు బస్సు కండక్టరులను డి పి సి ని రిక్వెస్టుచేశారు. పోలీసు ఇన్‌స్పెక్టరు మిమ్ములను కొడితే నేను విచారణ చేస్తాను యీ జనానికి తిండి లేదు. యీ ఓడ రేవులో హోటలు లేదు. 20 వేల మంది ఆడవారు బిడ్డలు, ముసలివారు అంతా బాధ పడుతున్నారు. యీ బస్సులను నడిపించాలని ఆయన చెబితే మా. డి. వి సి. చెబితేగాని యీ బస్సులు తీయమని చెప్పారు. అప్పుడు సబ్-కలెక్టరుగారు "You know I am the sovereign authority of Ongole Taluk, you start the buses otherwise I shall get other drivers and start the buses.." మీరు తీస్తారా లేక ప్రయివేటు డ్రైవరులను పిలిపించి మీ బస్సులను సీజ్ చేయిస్తానని అన్నప్పుడు వారు బస్సులను మూవ్ చేశారు. అప్పటికి సాయంత్రం ఆరు గంటలు అయింది. యీలోగా నాలుగున్నర మైళ్లు బిడ్డా పాప 20 వేల మంది నానా అవస్థలు పడి కొంతమంది నడిచి వెళ్లిపోయారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరుగారు కొట్టారు తిట్టారు అంటే విచారణ చేయండి. అంతేగాని పాపిరెడ్డిగారు చెప్పినట్లుగా ఏదో జరిగిందని ఊహించడం ఆయనను ట్రాన్సుఫరు చేయమనడము కాదు ఎవరో చెప్పారంటే అక్కడ ప్రజలు ఎవరో చెబితే చేయరు, ఏంతో వత్తిడి వస్తేగాని అక్కడ బిజినెస్ కమ్యూనిటి హర్తాళ్ చేయరు. వారంతటవారు చేయరు. యీ సర్కిల్ అక్కడకు వచ్చిన తరువాత చీరాల ప్రాంతంలో దొంగతనాలు, రేప్ కేసులు, గాంబ్లింగులు, దోపిడీలు చాలా వరకు తగ్గినాయి మేము ప్రశాంతంగా బ్రతుకుతున్నాము. ఆయనను అక్కడే ఉంచాలని వారు చేసే ఆందోళనను నేను సమర్థిస్తున్నాను. నేను బహిరంగంగా చెబుతున్నాను, అతను అక్కడ కొంతకాలం ఉండాలి. ప్రజల ఇంటరెస్టు పైన అతను చీరాలలో కొంతకాలం ఉండాలి. గత నాలుగు నెలలుగా మేము అవస్థలు పడ్డాము. ఇప్పుడు ప్రశాంతంగా ఉన్నాము. కావాలంటే ఆర్. టి. సి. వ్యవహారము సెపరేట్‌గా పరిష్కారం చేయండి.

Sri G Venkata Reddy:— He made certain personal allegations to which I would like to reply.

Sri Pragada Kotaiah: - I never made any personal allegations.

శ్రీ జి. వెంకటరెడ్డి:— సర్కిల్ ఇన్‌స్పెక్టరు ట్రాన్స్‌ఫరు విషయం మేము ఎప్పుడూ ఎవరికి చెప్పలేదు. ఏది చేసినా కోటయ్యగారే చేయాలి.

శ్రీ జి. లచ్చన్న:— కోటయ్యగారు వారి ఉపన్యాసములో మీ పేరు చెప్పనిదే మీరు ఎందుకు బాధ పడతారు.

శ్రీ పి. వెంకటేశం (ధర్మవరం) :— ఇది నిజంగా చాలా దురదృష్టకరమయిన విషయం. ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరు పైన కాలె్ఖెనను రావడం. నేను గత రెండు సంవత్సరాలుగా మా తమ్ముడు చీరాలలో ఉద్యోగంలో ఉన్నందువలన చీరాల తరచు వెళ్ళే, అవకాశం లభించింది. నాకు ప్రగడ కోటయ్యగారితో కాని, వెంకటరెడ్డిగారితో గాని సంబంధం లేదు. నేను చీరాల తరచు వెళ్ళి వస్తూండడము వలనే నాకు ఈ సంగతి తెలుసు. పోయిన వారం చీరాల వెళ్ళాను. నాకు తెలిసినంతవరకు ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు ఏ రాజకీయాలతో సంబంధం లేదు. అక్కడ వారంతా యీ ఇన్‌స్పెక్టరు లా అండ్ ఆర్డరు పెర్‌ఫెక్టుగా మెయిన్‌టెయిన్ చేస్తారని ఆయన వచ్చాక అక్కడ లా అండ్ ఆర్డర్ బాగుంది వారు సుఖంగా ఉన్నారనే అభిప్రాయం అక్కడ ప్రజలలో ఉంది. ఇది నేను వేరే నియోజకవర్గపు శాసన సభ్యునిగా చీరాల ప్రాంతంలో గమనించిన విషయం. ఇది యథార్థమని తమ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు:— యీ సర్కిల్ ఇన్‌స్పెక్టరు గురించి గౌ. సభ్యులు భిన్నాభిప్రాయాలు, పరస్పర విరుద్ధమైన అభిప్రాయలు, పరస్పర విరుద్ధమైన కోరికలు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. యీ సందర్భములో ప్రభుత్వము చాలా జాగ్రత్తగా ఏ సభ్యులూ కూడా బాధ పడకుండా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందనుకుంటున్నాను ఎందుకంటే We do not want to sit in judgment over the veracity of the versions that have come here. I have got the version of the Government in the Home Department here. but I do not propose to read it out because I feel that by taking one version and reading it out we shall not be solving the problem. After all, both are wings in a way, of the same Government, and the most important factor to be noted in this connection is whatever demands have been made here, whatever factual versions have reached here the situation there seems to be that there is no real commotion at the moment. Certain action has been taken by the Home Department in regard to the persons concerned and the R.T.C. Union appears to have been satisfied with that action; they aave withdrawn their agitation and there is no difficulty at the moment. As regards action about the alleged misbehaviour of certain individuals in the matter, that is a matter which the Department will look into. Let us not tag it on to the specific matter of transfer of the Circle Inspector. So, I would appeal to the Members not to be

ogitated either this way or that way Administratively, whatever is feasible, whatever is necessary, will be done

శ్రీ జి. వెంకటరెడ్డి — ఆ విషయం ఏమిటో, ఏమి ఎస్యూరెన్సు ఆ సత్యాగ్రహం చేసే వర్కర్సుకు యిచ్చారో, మాకు చెప్పాలని కోరుతున్నాను.

(Mr Dy Speaker — in the chair)

Sri G Siviah — The Chief Minister said that the workers have been satisfied I had been there on 10th I made a personal enquiry and sat there for 3 hours It is only after satisfying myself that I have given this notice

Sri P V Narasimha Rao — We appreciate that there is no difference of opinion there I would only request the hon members to bear with the Government. They will do whatever is necessary We do not want a conflict between two wings of this Government We are sorting out We think that the sorting out will be satisfactory

Sri G Venkat Reddy — The action that is already taken by the Department ?

Sri P V Narasimha Rao — I did not say what all action had to be taken is already taken I am saying that proper action will be taken We need not go into details again here on the floor of the House It will only make it very difficult for the action to be taken

(3) re : Provision of employment opportunities to agricultural graduates

శ్రీ కె. వెంకటరత్నం — అధ్యక్షా, వ్యవసాయశాఖ డైరెక్టరుగారు పంపిన సమాచారాన్ని బట్టి 1966 సం. నుంచి 1340 విద్యార్థులు ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ డిగ్రీని పొందియున్నారు. ఈ విద్యార్థులలో 324 మంది రాజేంద్రనగర్‌లో ఉన్న వ్యవసాయ కళాశాల నుంచి ప్యాసయినారు. యిప్పటివరకు వ్యవసాయ డైరెక్టరు, 195 మంది విద్యార్థులకు ఉద్యోగాలు యిచ్చారు. వారిలో 107 మంది తెలంగాణా ప్రాంతానికి చెందినవారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంవారు 344 మందికి ఉద్యోగవసతులు కల్పించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఎరువుల ఉత్పత్తి జాతీయ సంస్థలు ప్రయివేట్ కంపెనీలలో వీరికి ఉద్యోగాల కొరకు తగిన అవకాశాలు కల్పించుచున్నారు. వ్యవసాయశాఖలో ప్రమోషన్ల ద్వారాగాని, రిటైర్‌మెంట్ ద్వారాగాని ఏర్పడే ఖాళీల వల్ల కొత్తగా వచ్చే పోస్టులవల్ల, యీ ఖాళీలుబహు కొద్ది అయినందువల్ల వ్యవసాయ పట్టభద్రులందరికీ ఉద్యోగాలు కల్పించడానికి సావకాశం లేకుండా ఉన్నది. వ్యవసాయ పట్టభద్రులను స్వయం పోషక పద్ధతిలో ప్రోత్సహించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు వ్యవసాయ క్షేత్ర పట్టభద్రుల పథకం ఒకటి తయారు చేశారు. యీ పథకం క్రింద

ఋణాల రూపంలో వ్యవసాయ పట్టభద్రులకు బ్యాంకుల ద్వారా వ్యవసాయ క్షేత్ర కార్యకలాపాలకు సహాయం యివ్వబడుతుంది. 27 మందికి 4 లక్షల 37 వేల రూపాయలు ఋణాలు యిచ్చారు. 2) ఆహార ధాన్యాలు, వాణిజ్య పంటల ఉత్పత్తి, కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమ. మత్స్య పరిశ్రమ, పండ్ల తోటలు, యీవ్యవసాయ క్షేత్ర కార్యక్రమాలు చేపట్టడం. 3) Agricultural instruments Service Units స్థాపించి నడపడము, వ్యవసాయ పట్టభద్రులకు స్వయంగా ఉపాధి కల్పించే నిమిత్తం, వ్యవసాయ క్షేత్రంలో సేవక్ కేంద్రాలు స్థాపించాలని యాగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌వారు మరుకుగా ప్రయత్నం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ యంత్రాల మరమ్మతులు, నిర్వహణ, అన్నీ చేయడానికిగాను గ్రామాలలో యాగ్రో సర్వీసు కేంద్రాలు. work shops స్థాపన ప్రోత్సహించి, ఎంపిక ద్వారా విద్యార్థులకు శిక్షణ యిచ్చుట. నిరుద్యోగం దేశం అంతటా ఉన్నదని గౌ. సభ్యులకు తెలుసు. అయినా ప్రభుత్వము వ్యవసాయ పట్టభద్రులకు ఉద్యోగాలు కల్పించడానికి అవసరమైన మేరకు సాధ్యమైనంత వరకు ప్రయత్నించుచున్నారు.

డా. టి. వి. యస్ చలపతిరావు: — మంత్రిగారి స్టేట్‌మెంటు ఎప్పుడు తయారయినది? నిన్నటినుంచి యిక్కడున్న అగ్రికల్చరల్ యూనివర్సిటీ స్టూడెంట్సు ఆందోళన ప్రారంభించారు. నెల రోజుల నుంచి బాపట్లలో జరుగుతోంది. ఇక్కడకు హైదరాబాదుకు కూడ ప్రాకింది. యిది తీవ్రతరం అవుతోంది. యిది పరిష్కారం చేసే మార్గం ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు.- వారి ఎంప్లాయిమెంటు గురించి, ఈ కాల్ అటెన్షన్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— 1300 పైన ఉన్న వ్యవసాయ పట్టభద్రులలో 195 మందికి ఉద్యోగాల్లు, 27 మందికి అప్పులు యిచ్చామన్నారు. మిగతా వారందరికి కూడా అప్పులు యివ్వడానికి ప్రయత్నం చేస్తారా? ఈ సంవత్సరం యింకా 400 మంది వ్యవసాయ డిగ్రీ పొందేవారు add అవుతున్నారు. ఈ పరిస్థితులలో యితర రాష్ట్రాల నుంచి కూడా యిక్కడ బ్యాంకులలో ఉద్యోగాలకు పంపుతున్నారు. యీ రాష్ట్రంలో ఉన్న షెడ్యూలు బ్యాంక్సుకు యీ రాష్ట్రంలోని వారినే నియమించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

శ్రీ కె. వెంకటరత్నం:— వ్యవసాయ పట్టభద్రుల కొరకు యిప్పుడు నేను చదివినదేగాక అన్ని రంగాలలో వీలైనంత వరకు ప్రయత్నాలు జరుగుతున్నవి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఆంధ్రప్రదేశ్‌లోని బ్యాంకులలో యితర రాష్ట్రాల నుంచి ఉద్యోగులను తెచ్చి నియమిస్తున్నారు. అది ఆపి వీరిని తీసుకొనుటకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. వెంకటరత్నం :— వారు, అంతా ఒకసారి ఏదో చేయవచ్చునని అను కొంటున్నారు, అదికాదు. డా॥ చలపతి రావుగారు బాపట్ల కళాశాల విద్యార్థులగురించే చెబుతున్నారు వారందరిని పిలిచి ఆ విద్యార్థులతో సంప్రదించారు. కాలేజీస్ట్రయిక్ మానేసి, వెళ్ళారు. వారికున్న కష్టాలు అగ్రికల్చర్ యూనివర్శిటీవారు చూస్తున్నారు. ఇవన్నీ ఒక్కొక్కటిగా జరగవలసిన పనులు.

డా॥ టి. వి. యస్. చలపతిరావు :— Strike గురించి మంత్రిగారు చేసినది wrong statement బాపట్ల కళాశాల విద్యార్థులు విరమించలేదు హైదరాబాదులో కూడా strike ప్రారంభం అయింది

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఇతర రాష్ట్రాలనుంచి తీసుకొనేటటువంటిచోట, ఎందుకు ఈ రాష్ట్రములో వారిని తీసుకొమ్మని గవర్నమెంటు చెప్పలేదు. ఆ విధంగా చెప్పడానికి ఇబ్బంది ఏమిటి.

శ్రీ బి. పాపిరెడ్డి :— ఇప్పుడు Agricultural University కి ప్రభుత్వము 104 లక్షలు బాకీ ఉన్నారు. దానివలన వాళ్లు కొత్త Schemes తీసుకోలేకుండా ఉన్నారు. కనుక ప్రభుత్వము డబ్బు ఏమైనా release చేయడానికి అవకాశాలు ఉన్నయా?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— దానికి దీనికి సంబంధంలేదు.

శ్రీ కాకాని వెంకటరత్నం - ఈ వ్యవహారానికి,ఆ వ్యవహారానికి సంబంధం లేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— మీరు దానిని అంతమలకనగా తేలికగా చెప్పితే ఎట్లా ఇతర రాష్ట్రాల వారిని ఎందుకుతీసుకొంటున్నారు, ఇక్కడనుంచి ఎందుకుతీసుకోరు అని చెప్పడానికి ఎందుకు పూనుకోరు అంటే, అంత తేలికగా చెప్పితే ఎట్లా, అది కొందరి జీవితాలకు సంబంధించినటువంటిది, జీవిత సమస్య.

re :— Strike by Nexalite Prisoners in Visakahpatnam Jail.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :— అధ్యక్షా, అక్టోబరు 2 తారీఖునుంచి విశాఖపట్నం జైలులో అనేకమంది Nexalite Prisoners hunger strike చేస్తున్నారు. దానికి కారణం, అక్కడ ఉన్నటువంటి Superintendent యొక్క రాక్షసకృత్యాలు తిట్టడము, కొట్టడము, ఇవన్నీ ప్రధాన కారణాలు. అంతకుముందు వారికి Separate kitchen ఉండేది. అది ఇప్పుడు తీసివేశారు. పత్రికలు ఇస్తూఉండేవారు. అది ఆపివేశారు. ఉత్తరాలు ఇచ్చేవారు. అదికూడ ఆపివేశారు. వారితల్లి తండ్రులు వస్తే వారికి Permission ఇవ్వడంలేదు. మొన్న సత్యనారాయణ గారు. మన అసెంబ్లీ మెంబరు అక్కడికి వెళ్ళి permission అడిగితే ఇవ్వడానికి వీలు లేదన్నారు. ఈ సంగతితెలిసిన తరువాత నేను ముఖ్యమంత్రిగారితో సంప్రతించాను. తరువాత జైలు మినిస్టరు భగవంతరావు తోటి ఈవిషయాలు చెప్పాము. విశాఖపట్నములోనే కాకుండా ఇక్కడ సికింద్రాబాదు జైలులో రాజమండ్రి జైలులో నెల్లూరు జైలులోకూడా strikes ప్రారంభమైనాయి.

ఇప్పటికి 7 మంది ఇంకా strikeలో ఉన్నారు. అయిదుమంది serious condition లో K G Hospital విశాఖపట్నంలో ఉన్నారు. ఇద్దరు Central jail లో ఉన్నారు. వాళ్ళకు ఏలాటి సౌకర్యాలులేవు. ఇదివరకుఉన్న సౌకర్యాలన్ని తీసివేశారు. వారికి సరిగా గుడ్డలు లేవు తిండీలేదు.అన్నములో అంతా రాళ్లుచాలాదారుణమైన పరిస్థితులు అక్కడ జైల్సులో ఉన్నాయి.జైలునుంచి వారికి బయటకు వెళ్లాలంటే ఒకరివెంట ఒకరు వెళ్లాలి వెళ్ళేటప్పుడు వచ్చేటప్పుడు, ఉన్నగుడ్డలు తీసివేసి మానభంగం చేస్తారు. వాళ్లగడ్డాలుగొరుగు కొనేందుకు కూడా వీలులేదు. రేజర్సు పెట్టుకోనివ్వరు, పోనీ మంగలవాళ్లచేతనైనా గడ్డము తీయించరు, కప్పుకోడానికి గుడ్డ ఇవ్వరు. చాలదారుణమైన పరిస్థితులు వున్నాయి అక్కడ వాళ్ల సిద్ధాంతాలలో మనకు విశ్వాసములేదు. కాని జైలులో prisoners ను మానవులుగానైనా చూడవద్దా. అసలు వారిని మానవులు క్రింద చూడడంలేదు. Prison Rules ప్రకారం అయిన గాని, కొల్లా వెంకయ్య M P గారిని ఇదివరకు ఒకసారి రాజమండ్రి జైలులో దెబ్బకొట్టారు. వారి కష్టాలను గురించి గవర్నమెంటుకు petition పెట్టుకొంటే, దానిని పంపించరు నా ఇష్టం వస్తే పంపుతాను, లేకపోతే లేదంటారు. క్రిందటి సంవత్సరం రాజమండ్రిలో పెద్దలాటీచార్జీజరగడం ఒక prisoner చని పోవడం 50, 60 మందిని కొట్టడం జరిగింది నేను విశ్వనాధంగారు, దాన్నిగురించి అడిగితే, అది విచారణ చేస్తామని అన్నారు. ప్రభుత్వము దాన్నిగురించి జుడిషయల్ ఎంక్వయిరీ చేయిస్తాము అన్నారు. ఏమి జరిగిందో తెలియదు. ఈ సూపరెంటెండెంటే మళ్ళీ అక్కడికి వెళ్లినాప్పుడు అక్కడ మానవ హత్య, మానవహింస తప్పితే ఇంకొకటి లేదు.చాలా inhuman treatment వీరు వారి మీద కేసులు పెట్టండి. విచారణచేయండి, కాని వాళ్ళను జైలులో వుంచివాళ్ళకు అక్కడ ఏమి సౌకర్యాలు ఇవ్వకపోతేఎట్లా, నాగిరెడ్డిగారు 29 తేదీ నుంచి వారికి తగిన సౌకర్యాలుగనుక చేయకపోతేఅన్ని జైళ్లలో మేమంతాకూడాstrike చేస్తామనిచెప్పారు. నక్సలేట్ prisoners అని ఎవరినైతే అన్నారో వారిమీద కేసులుపెట్టి, విచారణ చేయండిగాని ఊరికే సంవత్సరములకొలది, 2 సంవత్సరముల 3 సంవత్సరములు వారిని జైలులో పెట్టి హింసించడమెందుకని, ముఖ్యంగా గిరిజనులు, దానికి సంబంధం లేనివాళ్లుకూడ ఉన్నారు. వాళ్లకుటుంబాలను వారిని ఒకనాడుచూడనివ్వరు. కేసులుకూడా తేల్చరు. ఇటీవల పరిస్థితి చూస్తే చాలా దారుణంగా ఉంది. కాబట్టి ఇదివరకు వారికి ఉండినటువంటి సౌకర్యాలు మరలవారికి మళ్లీ కలుగదేయడం చాలాఅవసరం. ఇదివరకువలె వారికి ప్రత్యేక kitchen ఏర్పాటు చేయాలి. దానిని restore చేయాలి, వారికి చదువుకోడానికి papers permit చేయాలి, తరువాత మీరు వారికి ఇచ్చే rations తినేఉండాలి. వారికి ఇదివరకు ఉన్నటువంటి సౌకకర్యాలన్ని వారికి restore చేసి ఇప్పుడుఉన్న hunger strike ను మాన్పించాలి. తరువాత, కొల్లా వెంకయ్యగారు, అక్కడవారికి ఉన్నటువంటి grievances గురించి Secretary, Home Dept. కు పంపుకొనిన Petition ను కూడా పంపించకుండా ఆపి

వేస్తూ ఉంటే, అంతకంటే అన్యాయం వేరే ఉండదు. కాబట్టి వారికి అన్నిసౌకర్యాలు కల్పించి రాబోయే hunger strike ను avert చేయమని అంటున్నాము.

श्री बदरी विशाल पित्ती अध्यक्ष महोदय । यह कैदियो के साथ जो अमानुशिक व्यवहार हो रहा है उसका वर्णन श्री वाविलाला गोपाल कृष्णय्या ने विस्तारे से किया । मै उनको न दोहराते हुए दो बाते आप के सामने रखना चाहता हू । पहली बात यह है कि पहले जो सुविधाएँ थी वे फिर से करना चाहिए । दूसरे यह कि अंग्रेजो के जमाने मे हेव नामक एक सुपरिनटेनडेंट थे और अब कापाडिया नामक के सुपरिनटेनडेंट वहाँ है उनका कैदियो के साथ जो अमानुषिक व्योहार और अत्याचार है वह उस युग के अत्याचार को भी मात कर दिया है । हमारा प्रजातन्त्र देश है उस मे मतभेद हो सकता है अगर ऐसा हो तो उसकी निर्ममता से खतम कर देने की नीति का सरकार को अनुसरन करना चाहिए या नही यह सिद्धान्त का प्रश्न है मैं इसको सरकार के सामने रखना चाहता हू । २६ नवबर को यह सब चीजे इन्डियन एक्सप्रेस मे तफसील से आ चुकी है मै उन्हे दोहराकर सदन का समय बरबाद करना नही चाहता । श्री कौल्ला वेकय्या ने मन्त्री महोदय को एक पत्र दिया है वह पत्र उनकी नजर से गुजरा या नही इसलिए मैं उस पत्र को एक नकल उनको देना चाहता हूं और आशा करता हू कि वह उस पर तुरत कारवाई करेगे । आखिर मे मैं यह माँग करना चाहता हू कि वहां जो लाठी चार्ज नेहरो कैदियो पर हुआ है उसकी जाच पूरी होने तक वहा के यह जो सुपरिनटेनडेट है उसको मोअत्तल करना चाहिए । यह पत्र मै मन्त्री महोदय को देना चाहता हू ।

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు · — అధ్యక్షా, ముఖ్యంగా యీ మూడునాలుగు జైల్సులో ఉన్న నక్సలైట్ల ఖైదీలను రాజకీయఖైదీలుగా గుర్తించకుండా క్రిమినల్ ఖైదీలుగా చూస్తూ అనేక చిత్రహింసలకు గురిచేస్తున్నారు గత నాలుగయిదు మాసాలుగా ఎక్కువగా జరుగుతుంది. విశాఖపట్టణంలో జరిగిన సంఘటనకు బాధ్యులు ఎవరు' అక్కడ జైలు సూపరింటెండెంట్ కపాడియా నిరంకుశత్వం క్రూరత్వం హద్దులు పద్దులు లేకుండా ప్రవర్తించడం, అది ప్రభుత్వం గమనించంలేదు. అక్కడ జైలులో వారికి ఉత్తరాలురద్దు చేయడం, కనీససౌకర్యాలుకూడా రద్దుచేయడం, వారిని కొట్టడం, తిట్టడం దీనికంతటికీ ఆ జైలు సూపరింటెంప్ కపాడియా చర్యలే కారణం. ఇక్కడనేకాదు ఆకపాడియా చరిత్ర చాలఉన్నది. అనేక జైల్సులో సూపరింటెండెంటుగా ఉన్నాడు. ఆయనచేసే దారుణకృత్యాలకు ఆయనను వెంటనే అక్కడనుంచి ట్రాన్స్ఫరు చేయాలని డిమాండు చేస్తున్నాను. 55, 56 రోజులనుంచి వారు నిరాహార దీక్షసాగిస్తున్నా ప్రభుత్వం కళ్ళుఉండి చూడడానికి చెవులుఉండి వినడానికి కూడ సావకాశం లేకుండా పోతోంది. జైళ్ళమంత్రిగారు ఆ జైలులోఉంటేతెలుస్తుంది. అక్కడపరిస్థితి ఎంతో అసహ్యంగా వున్నది. Interviewsకు వచ్చినవారిని, భార్యాబిడ్డలు చూడటానికి వచ్చేనా అవకాశం కల్పించడలేదు. విశాఖపట్టణం

జైలులో మరీదారుణంగావున్నది. రాజమండ్రి. వరంగల్, సికిందరాబాదు జైళ్ళలో నక్సలైట్లు జైదీలగురించి జైలు అధికారులకు ప్రభుత్వం ప్రత్యక్షంగానో పరోక్షంగానో సలహా యిచ్చారేమో. అక్కడ కపాడియా చర్యలకు మాత్రం ప్రభుత్వం బాధ్యత వహించాలి. ప్రభుత్వం ప్రధానంగా అక్కడ జైలులో ఖైదీల కోర్కెలను ఆమోదించాలి. నేను ముఖ్యంగా డిమాండ్ చేసేది corrup. అయిన కపాడియా మీద వెంటనే చర్య తీసుకోవాలి, అక్కడనుంచి వెంటనే ఆయనను ట్రాన్స్ఫరు చేయాలి వారి కోర్కెలను ఆమోదించినా కపాడియాను ట్రాన్స్ఫర్ చేయకపోతే అశాంతమరింత పెరుగుతుంది. అజైలులో శాంతి పరిస్థితులుండవు, కనుక వెంటనే కపాడియాను ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల). — అధ్యక్షా ఒక ముఖ్యవిషయం మనవి చేస్తాను. గత ఇరవై మూడు సంవత్సరాలుగా రాజకీయపార్టీల అనుభవంద్వారా రాజకీయ ఖైదీలుగా జైళ్ళలో చూచాము మేమురా కష్టాలు అనుభవించినప్పుడు యిన్ని సంవత్సరాల తరువాత యిప్పుడుమళ్ళీ రాజకీయ ఖైదీల పట్ల జైళ్ళలో అమానుష చర్యలు అధికారులు సాగిస్తున్నారని వినడానికి ఎంతోబాధగా ఉంది. రాజకీయ ఖైదీలను ఉదయంనుంచి సాయంత్రం వరకు తలుపులువేసి మల మూత్రాదులకు కూడా పోనీయకుండా చేస్తూ, పత్రికలు, ఉత్తరాలుకూడా సౌకర్యం లేకుండా, నానా చిత్రహింసలకు గురి చేస్తున్నారు. రాళ్లతో కొట్టుతున్నారుకూడా, కొల్లా వెంకయ్యగారిని కొట్టితే వాళ్ళ ఎముక విరిగి, వారు వృద్ధులు నడవలేకుండాఉన్నారు నక్సలైట్లను దుర్మార్గులుగా చూసే కాలం పోయింది. వారిమీద charge sheet.లో political Motive ఉందని వప్పుకొన్నారు. ఆ politics వీరికి wrong కావచ్చును. కాని రాజకీయ ఖైదీలకు అవసరమైన సౌకర్యాలు యిచ్చి గౌరవస్థానం యివ్వకపోతే ఆంధ్రదేశానికేగాక, భారత దేశానికే అపవాదంచేసిన వారవుతారు. ఈ కపాడియా అనే అయన దుర్మార్గంగా వందలాది ఖైదీలమీద అమానుష చర్యలు కొనసాగిస్తుంటే ప్రభుత్వానికి బాధ్యతలేదా? ఆయనను వెంటనే ట్రాన్స్ఫర్ చేయడమేకాదు, దుర్మార్గంగా అమానుషచర్యలకు పూనుకొన్నందుకు ఆయనమీద వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలి. లేకపోతే మర్యాదదక్కదు. ముఖ్యంగా మా పార్టీ తరఫున ప్రభుత్వానికి మనవిచేసేది, నక్సలైట్లని, కమ్యూనిస్టులని ఊరుకుంటే రాష్ట్రానికే ప్రజాస్వామ్య ఉద్యమాలకే అపచారం చేసినవారవుతారు కాబట్టి వెంటనే అదుర్మార్గులు చేసే కపాడియాపైన చర్యతీసుకొని ట్రాన్స్ఫర్ చేసి, ఎంక్వయిరీచేసి చర్యతీసుకోని. అక్కడరాజకీయ ఖైదీలకు కనీస సౌకర్యాలుకల్పించే ప్రజాస్వామ్యం ఉన్నదని అను కొనుటకు పూనుకొంటారా లేదా అని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఇక్కడకొన్ని రాజకీయ పార్టీలతో అభి ప్రాయ భేదాలున్నా, అధికారంలో ఉన్నపార్టీ మారినా, అధికారంలోవున్నవారు వారితో ఏకీభవించము అనిజైలులో నిర్బంధించినంతమాత్రాన జైలులోవారిని హింసించి బాధపెట్టి

అగౌరవపరచి అపఖ్యాతి తీసుకురావడం బాగుండలేదు. ఇప్పుడు నాగిరెడ్డిగారు జైలులో మగ్గిపోతున్నారు. ఆయన ముఖ్యమంత్రిగారికి 19వ తేదీన వ్రాసిన వుత్తరం వున్నది. ఈనాడు జైల్సులో మగ్గిపోయే ప్రజాసేవకులు నక్సలైట్సుగాని మరొక సిద్ధాంతం వారుగాని జైల్సులో ఏ నిర్బంధంలో వున్నట్లయితే వారినిహింసించి బాధించి దానికి కారకులైన అధికారులను యింకాచేయమని ప్రోత్సహిస్తున్నట్లు వున్నదేగాని ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ఏమిచర్య తీసుకోనడం లేదు. నాగిరెడ్డిగారు వ్రాసిన వుత్తరం చదువుతాను.

"In my fairly long terms of imprisonment in various jails from 1940 taill to day I have not once heard of or come across such wooden headed bureaucrat as Mr Kapadia who is now unfortunately acting as Superintendent of Central Jail, Visakhapatnam Even Mr Hower, the notorious Superintendent of the Jails in the Colonial Administration had not behaved so criminally It is now more than a monrh and twenty days since the political prisoners have been on hunger strike in that prison The whole incident was the result of a brutal lathi charge by the Superintendent of the Jail on the morning of October 1st aud twenty four hour lock up implemented on that day Since then the situation is surcharged with incident after incident. A few examples of his sadistic behaviour of provocation might help you to understand the rature of the problems After a few days of the fast Sri Govinda Rao's health became serious and he was admitted in the hospital. The Jail authorities informed Mrs Govinda Rao by telegram of the seriousness of his health She came all the way from her village to see him and if possible to stay with her husband in the hospital But the most cruel part of it is she was not allowed to meet him If that was the attitude adopted by the all-powerful in their madness I wonder why she was at all informed about his precarious health? Why was she not informed that she would not be allowed to meet him and therefore she need not bother to come all the way from her village?

Even Mr Kolla Venkaiah, an old gaurd of the peasant movement, and Ex. M. P was so brutally manhandled that he is unable to walk except with the help of a stick.

Even after more than 15 days of giving up of the hunger strike, Sri Tajeswara Rao was refused interviews with the political representatives. In the name of search all these dedicated leaders are being insulted.

Will you please make enquiries Mr Nagi Reddy was asking.. as to the number of days a barber was not provided to them and the number of days that washing soda was not supplied to them. All these only go to show the petty minded behaviour of the small man who has been in the important position in administration in that Jail.

Added to all these the political prisoners are locked up all the 24 hours, their separate kitchen has been abolished, letters and interviews cancelled, newspapers are not provided and canteen facilities are withdrawn

I need not read further Sir Now he has categorically and clearly said a person as one who was our colleague at one time Mr Nagi Reddy It is the misfortune that he should be locked up in the Jail. Now he is putting forward these things to the Chief Minister He addressed the letter on the 19th The main consideration that is required is that the Government should take steps. They have not taken any steps On the other hand, I do not know, what attitude the Minister for Jails is going to adopt.

Let him immediately transfer, I ask him in my name and in the name of everyone of us Sir that Kapadia who is a brutal Superintendent. We know what the Jails are. Let him be immediately transferred Let him consider it. They are under their control They are not doing any harm while these people are under their control Let them not be so inhuman and let them give immediate consideration for those that are put forward in the letter of Sri Nagi Reddy, be considered.

శ్రీ పి. సుబ్బయ్య.— అధ్యక్షా, కొల్లా వెంకయ్యగారు మాజీ శాసనసభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు, వారు ఒక రెండు అక్కడనుంచి వచ్చినారు. వారిని చూచినట్లయితే ఆ జైలులో కండిషన్స్ ఎంత ఘోరంగా ఉన్నవో ప్రతి ఒక్కరికీ అర్థము అవుతుంది. చాలా మంది ఇదివరకు జైలుకు వెళ్లి వచ్చినవారు ఇక్కడ ఉన్నారు. మనం కూడా జైలుకుపోయి వచ్చినవారమని అనిపించుకుంటున్నాము. విశాఖ జైలు అంతటి ఫాసిస్టు జైలు మరెక్కడా లేదు. అక్కడ ఎన్నో ఫాసిస్టు ఘటనలు జరుగుతున్నవి. వీరందరు రిమాండెడ్ ప్రిజనర్స్. రిమాండెడ్ ప్రిజనర్స్‌కు, కన్విక్టెడ్ ప్రిజనర్స్‌కు తేడా ఉంది. అక్టోబరు 1 వ తేదీన వారు ఒక ఫంక్షన్ జరుపుకొంటే వారిపైన లాఠీచార్జీ చేయుటము, వారిని అమానుషంగా తీసుకువెళ్లి పగలు కూడా సెల్స్‌లో లాకప్ చేయటం జరిగింది. వారు తమకు ఇచ్చే ఆహారపదార్థాలు సరిగా లేవని మొరపెట్టుకుంటే (సాధారణంగా అక్కడ ప్రిజనర్సే వంట వండుకొంటారు) కిచెన్ వారి చేతినుంచి తీసివేసి అధికారులే అక్కడ నడిపి వీరికి సక్రమంగా భోజనం పెట్టకుండాపోయిన సంఘటనలు ఉన్నవి. మూడవవంతు ప్రిజనర్స్‌కు సాయంకాలము భోజనం లేదు అంటే ఆశ్చర్యము లేదు. వారు స్వయంగా తమ బాధలు చెప్పుకుంటే వారికి పట్టిన గతి ఏమిటో చదివి వినిపిస్తాను. "I have been penalised with such a treatment that I was twisted in my legs, and pushed into the shelf and locked up for a few days."

ఈ విషయాలు జైలు అథారిటీస్‌కు చెప్పుకొంటే Is this Democracy?

ఇంత ఘోరంగా అక్కడ ఘటనలు ఉంటే Are these Jails in Democracy?

అది మనం ఆలోచన చేయాలి, అక్కడ జరుగుతున్న ఘటనలు చాలా ఘోరంగా ఉన్నవి. ఈ ఘటనలు చాలా కొద్ది, ఇంకా చాలా అన్యాయాలు అక్కడ జరుగుతున్నవి. వారికి కప్పుకోవటానికి దుప్పట్లు ఇవ్వటం లేదు, వారు లెటర్సు వ్రాసుకోటానికి లెటర్సు పంపించటానికి అవకాశం లేకుండా చేస్తున్నారు, వారికి లెటర్సు వ్రాస్తే అవి వారికి అందకుండా చేస్తున్నారు. వారు కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియాలో చేరతామని ఇక్కడి నాయకులకు స్పష్టంగా వ్రాసినా ఆ లెటర్సు ఇక్కడకు రాకుండా నిలిపివేసినారు. వారితో ఇంటర్వ్యూలు కూడా లేకుండా చేశారు. ఆ జైలు కండిషన్స్ చాలా అమానుషంగా ఉన్నవి. వాటిని వెంటనే పరిష్కారం చేయాలి కపాడియా పైన చర్య తీసుకొనటానికి ఎందుకు ప్రభుత్వ అధికారులు జంకుతున్నారో అర్థం కావటం లేదు వారిపైన వెంటనే చర్య తీసుకోవాలి. ఆ ఖైదీల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. లేకపోతే పరిస్థితులు చేయిజారి పోతాయి. ఆ పరిస్థితి గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) — అధ్యక్షా, విశాఖ జైలులో ఖైదీలు సత్యాగ్రహం చేస్తున్నట్లు 5 వ తేదీ పత్రికలలో చూసిన తర్వాత నేను అక్టోబరు 12 వ తేదీ స్వయంగా ఆ జైలుకుపోయి వారితో ఇంటర్వ్యూ చేయటానికి పర్మిషన్ అడిగాను. కాని వారు ఇంటర్వ్యూ ఇవ్వలేదు. నేను లెటర్ ఆ ఖైదీలకు యిచ్చి సమాధానం తీసుకు వచ్చి యిమ్మని సూపరింటెండెంటు దగ్గరకుపోయి అడిగితే లెటరు కూడా యివ్వటానికి రెఫ్యూజ్ చేశారు. నా కోడలు కూడా జైలులో ఉంది. ఆవిడను తీసుకువచ్చి చూపించమంటే చూపించలేదు. లెటర్సు కూడా వారికి ఇవ్వటానికి రెఫ్యూజ్ చేస్తే, యిది ప్రజాస్వామ్యమా? అని అడుగుతున్నాను. మనం కూడా జైళ్ళలో ఉండి వచ్చినాము. మనము యిది వరకు బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఏట్లా తిట్టామో, అట్లాగే వారు ఇవాళ యీ ప్రభుత్వాన్ని తిడుతున్నారు. అని యీ ప్రభుత్వంతె లుసుకోవలసి ఉంటుంది నేను జైలు మంత్రిగారికి ఒక లెటరు వ్రాశాను. దానికి వారు ఎక్నాలెడ్జిమెంట్ కూడా యివ్వలేదు. మనం జైళ్లలో ఉండి అనుభవించినవారమే. యీ కాంగ్రెసు రాజ్యంలో ఇట్లాంటి అక్రమాలు జరగటం చాలా ఘోరమైన విషయం. నేను కలెక్టరుకు ఉత్తరము వ్రాస్తే వారు రిప్లయి యిచ్చారు. నేను వెళ్లి చూశాను, అక్కడి కండిషన్స్ చూశాను. మీరు వర్రీ పడవద్దు అని వారు జవాబు వ్రాశారు. నేను మంత్రిగారికి, బోర్డు సెక్రటరీగారికి, ఐ. జి. గారికి మూడు రిపోర్టులు పంపించాను. కనీసం అవి అందినట్లు ఎక్నాలెడ్జిమెంట్ కూడా లేదు. యిది ప్రజారాజ్యమా? ఆనాడు మనం బ్రిటీష్ ప్రభుత్వాన్ని తిట్టినట్లే యీనాడు వారు మనలను తిడతారు అనేది యోచన చేసుకొని, అక్కడ జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని కోరుతున్నాను. వారు అక్కడ ఉన్న సూపరింటెండెంటును బదిలీ చేయమని కోరుతున్నారేగాని, వేరే పెద్ద కోరికలేమి కోరటం లేదు. యీ స్వల్ప విషయం ప్రభుత్వం చేయకపోవటం అన్యాయం. అక్కడ యీ అక్రమాలు జరగకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు — అధ్యక్షా, చాలా మంది మిత్రులు ఈ జైలు విషయం గురించి మాట్లాడారు. నేను రిపెన్ స్టేట్‌మెంటు చదవటానికి టైమ్ పడుతుంది గనుక, అందులో వున్న పాయింట్స్ చెబుతాను.

శ్రీ బి రత్నసభాపతి — గౌ, సభ్యులు తమ‌కే ఉత్తరాలు వ్రాసినట్లు తెల్పారు కదా. వాటికి కూడా సమాధానం యిస్తూ మంత్రిగారు స్టేట్‌మెంట్ చేస్తే వారి స్టేట్‌మెంట్‌కు గౌరవం ఉంటుంది. చౌదరి సత్యనారాయణగారు గాని, వారితో పని చేసే రాజకీయ వాదులు గాని, ఆ జిల్లాలో పైశాచిక కృత్యాలు, దారుణాలు చేస్తున్నటువంటి నక్సలైట్స్ పైన కఠినంగా చర్యలు తీసుకోవాలని వాదించిన....

Sri C V K .Rao, What is 'that relevance I ask ? We are asking those that are put in Jail who are inhumanly treated, What have we got to do with the Nixalitism ? We are concerned with your prisoners and not our prisoners.

Sri B Ratnasabhapathi — If I remember Sir, Chowdary Satyanarayana did not speak on Naxalites. He has spoken about the conditions existing in the Jails and the reports he has received When he has mentioned Chowdary Satyanarayana's name let him also remember what all he said. Let him truthfully comment on the statement he has made.

శ్రీ ఎ. భగవంతరావు:— Definitely. వారు చెప్పిన మాట నిజమే. శ్రీకాకుళం జిల్లాలో నక్సలైట్స్ యొక్క దారుణ హత్యాకాండలు ఎట్లా ఉంటినవో అందరికీ తెలుసు, విశాఖపట్నం జైలులో నక్సలైట్స్‌గా హత్యలు దోపిడీలలో పాల్గొన్న వారిని తీసుకువచ్చి పెట్టిన విషయం అందరికీ తెలుసు. నక్సలైట్స్ ఒక పాలసీ ప్రకారము జైలు నుంచి పారిపోయి దారుణకృత్యాలు చేయాలనే సిద్ధాంతాన్ని పెట్టుకొన్నారు యిది వరకు విశాఖ జైలు నుంచి ఆ విధంగా కొందరు పారిపోయారు. వారు జైలు నుంచి పారిపోయి దారుణకృత్యాలు చేయాలనే సిద్ధాంతాన్ని పెట్టుకొన్నారు. అందుచేత విశాఖపట్నం జైలులో ఒక ప్రత్యేకమైన చరిత్ర వున్నదనే మాట సభ్యులు కాని, ప్రభుత్వము కాని మరచిపోకూడదు. వచ్చినటువంటి నక్సలైట్స్ ఏ విధంగా అయినా సరే పారిపోయి తిరిగి కార్యక్రమాలు రాజకీయంగా చేయాలనే ఉద్దేశ్యంతో వున్నారనే మాట ఆకాంక్షెక్స్‌లో మనం కొంత అర్థం చేసుకోగలిగితే మనం చేసే పనికి కొంత మీనింగ్ పర్పస్ ఉంటుందని భావించే వాళ్లలో నేను ఒకడిని. అట్లాంటి నక్సలైట్స్ 1-10-71 న మావో డే, చైనా డే జరపాలని ప్రయత్నం చేయడం, hoisting of red flag, taking procession inside the prison, shouting of slogans singing of songs. ఇలాంటివన్నీ చేశారు. అయితే వారు నక్సలైట్స్ కారని వారు ఇంకేదో రకంగా వచ్చారు అనే మాటకు ఏమైనా అర్థం ఉన్నదా అని అడుగుతున్నాను.

Sri P. Subbaiah:— Some of them changed their party. They are C. P. I. members. They are not Naxalite Members.

Sri C. V K Rao :— Is the Congress Party and the Communist Party talking about who is a naxalite and who is not We want human treatment for the prisoners Are you going to treat them as human beings or you want to support the Superintendent who is treating them so brutally ?

శ్రీ ఎ. భగవంతరావు :— అందులోవున్న ప్రిజనర్స్‌యొక్క రాజకీయ సిద్ధాంతము ఏదైనాగాని మాకు అభ్యంతరం లేదు. సిద్ధాంతానికి అనుగుణ్యంగా ఏ అట్రాసిటీస్ అయినా కమిట్ చేయడానికో ఏ వాయిలెన్స్ కమిట్ చేయడానికో, ఏ రకమైన యాజిటేషన్ అయినా చేయడానికో అక్కడ వున్నటువంటి యితర ప్రిజనర్స్‌లో ఒక విధమైన అలజడి రేకెత్తించడానికో ప్రయత్నం చేసేటటువంటి పరిస్థితిని యిక్కడ వున్నటువంటి ప్రిజనర్స్ కలుగజేస్తే మన ఆనరబుల్ మెంబర్సు చెప్పినట్లుగా గవర్నమెంటు మెదలకుండా ఊరుకోవలెనా. అక్కడవున్న సూపరింటెండెంటు మెదలకుండా ఊరుకోవలెనా అని నేను ప్రశ్నిస్తున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి :— జైల్‌లో నక్సలైట్స్‌గాని యింకొకరుగాని ప్రిజనర్స్ వారి వారి సిద్ధాంతానికి అనుగుణ్యంగా అమలు పెట్టడానికి ఏమైనా చేసినారు అని వారు చెప్పబోతున్నారా?

శ్రీ ఎ. భగవతరావు .— చెప్పానుగదా? 1-10-71 న చైనా విప్లవరోజు అని జరుపుకోడానికి మావోస్‌డే అని జరుపుకోడానికి వారు మిగతా కార్యక్రమం అంతా చేసినప్పుడు జరిగినటువంటి కార్యక్రమం యిది. shouting of slogans, singing of songs, taking processions inside the prison, etc

Sri B. Ratnasabhapathi :— They are not barred.

Sri A Bhagavantha Rao .— When there was no discipline .

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— షౌటింగ్ తప్పా? సింగింగ్ తప్పా? ఉత్సవం చేసుకుంటే తప్పు ఏమిటి? మనంఅంతా జైలులోఉన్నప్పుడు చేసుకోలేదా?

Sri B Ratnasabhapathi — Freedom of speech and freedom of expression are allowed even inside the prison Unless they go beyond their limits indulging in violence, you cannot take any sort of measures They are permitted according to law. That is a different matter Solong as they are peaceful, I do not know whether Government can take any action

Mr Deputy Speaker ,— The issue was whether such a treatment was given or not. That is only the point referred to If it is enquired into and is already proved, the Superintendent should be suspended. That is what they say. You restrict yourself to the points raised.

శ్రీ ఎ. భగవంతరావు :— దానికి కాంటెక్స్ట్ ఉన్నది. ఒకసూపరింటెండెంట్‌ను.

Sri C V. K. Rao — They are under trial prisoners. Unless and until a man is convicted by the Court, he cannot be punished.

శ్రీ కె. గోవిందరావు. — కాంగ్రెస్ మెన్ జైలులో ఉన్నప్పుడు మీటింగులు జరుపుకోవడం నేరంగా బ్రిటీష్‌వారుకూడా అంగీకరించలేదు

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య :— తమరు ఒకచిన్న ప్రశ్నఅడిగారు. దానిలో రెండు ఉన్నాయి. ఇండిపెండెన్స్ డే జరుపుకోవడం తప్పా అని. భగవంతరావుగారికి అనుభవంలేదు. మేము జైలులో ఉండగా జనవరి 26వ తారీఖు యిండిపెన్‌డెన్స్ జరిపించుకొన్నాము. డిఫరెన్స్ ఉన్నదా లేదా అనేది వేరేసంగతి. రెండవది, కాపాడియాగారిని యిందుకోసం అని రక్షిస్తున్నారా? ఆయన రాజమండ్రిలో జనాన్ని ఎందుకు చంపాడు, ఇక్కడ ఎందుకు చంపుతున్నాడు. రెండింటిని కలిపేటట్లయితే మీరు యిన్‌వాల్వ్ అవుతారు. మరచిపోవద్దు. మీరు అతనిని వెంటవేసుకొని వస్తున్నారు, అతను జనాన్ని చంపుతూ ఉంటే రాజమండ్రిలో ఎంక్వయిరి చేయించారు. ఇది యివ్వాళ జరుగుతున్నది మీరు అతనిని యిన్‌వాల్వ్ చేయకుండా మీరు యిన్‌వాల్వ్ అవుతారు ఎందుకు.

శ్రీ ఎ. భగవతరావు :— ఏ జైలులో అయినా యిన్‌డిసిప్లిన్ పెంచేందుకు ప్రయత్నం చేసే కార్యక్రమం.

Sri C V K Rao :— Let the Minister for Jails tell what is the type of discipline that is in the Code?

Sri A. Bhagavantha Rao :— Under all the circumstances, I mentioned, the Superintendent must be strict and maintain discipline. ఇన్‌డిసిప్లిన్ పెంచి జైలు యొక్క పరిస్థితులు, అక్కడఉన్న పద్ధతులు అన్ని చెడగొట్టాలని ప్రయత్నం చేసే ప్రిజినర్స్‌ఉంటే - వారి అయిడియాలజీ ఏమైనాగాని, వారు పొలిటికల్‌గా ఏమి చెప్పకుంటున్నారో మాకు అర్థంకాకపోయినా, జైలునుంచి పారిపోయి సొసైటి మీద పడి క్రిమినల్ యాక్టివిటీస్ కమిట్ చేయాలనే ఉద్దేశ్యం ఉన్నట్లు ఉంటే....

శ్రీ సి. వి. కె. రావు :— వీరు పారిపోయారు. పారిపోయినవారిని పట్టుకోవడం చేతకాదు. నేనుకూడా జైలునుంచి పారిపోయాను. జైలునుంచి పారిపోయిన వారిని పట్టుకోవడంచేతగాక....

Sri A. Bhagavantha Rao — First you hear what I say. Then, you can argue The Superintendent was strict. అందులో ఏమి అనుమానం లేదు. సూపరింటెండెంట్ ఆ మాత్రం స్ట్రిక్ట్‌గా అయినా ఉండకపోతే డిసిప్లిన్ మెయిన్‌టెయిన్ చేయడానికి ప్రయత్నం చేయకపోతే పరిస్థితులు నడపడం, అక్కడ పరిపాలించడానికి ఏ మాత్రం అవకాశం వుండదనేవిషయం మరచిపోకూడదు.

శ్రీ వై. వెంకటరావు : మానవతా దృష్టికూడ వుండాలి గదా?

శ్రీ ఏ. భగవంతరావు :— ఇంప్రిజిన్‌మెంట్ అంటే కాన్‌సెప్ట్ మారింది.

శ్రీ బి. రత్నసభాపతి — పాయింట్‌కు ఆన్సర్ చెప్పకుండా జనరల్‌స్పీచ్ యిస్తే ఎలా? Whether the atrocities as mentioned by the Hon'ble Members were committed by the Superintendent or not? జరిగినటు వంటి వ్యవహారం జరిగిందా లేదా? Don't waste the precious time on general matters

శ్రీ ఎ. భగవంతరావు :— మీకు తెలిస్తే సూపరింటెండెంట్‌ను ట్రాన్స్‌ఫర్ చేయమని అడగాల్సిన పని ఏమి యున్నది?

Sri B Ratnasabhapathi — If I were to ask for any thing I would not have asked for transfer Because transfer is not a punishment Whoever he might be, if he had gone out of way, he is liable for punishment

Sri A Bhagavantha Rao :— He has not gone of out way.

శ్రీ బి, రత్నసభాపతి — ఆనరబుల్ మెంబర్స్ చెప్పినది జరిగిందా లేదా అనేది చెప్పండి. జనరల్ బ్యాక్‌గ్రౌండ్ మాకు ఎందుకు?

Sri Vavilala Gopalakrishnayya — Are you going to defend Mr. Kapadia?

Sri A Bhagavantha Rao — It is not a question of defending anybody.

Sri C V K Rao — How could you come to a conclusion that he has done exceedingly well?

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— కపాడియా చాలా దుర్మార్గంగా ప్రవర్తించాడు.

Sri A. Bhagavantha Rao It is not correct

శ్రీ పి. సుబ్బయ్య.— అధ్యక్షా, కొల్లావెంకయ్యగారి కాళ్లు జైలు అథారటీస్ విరగ దీశారా, లేదా? ఆయన కుంటుతున్నారా, లేదా? ఆ విషయాన్ని ఆయన్ని స్వయంగా చూసి చెప్పమనండి.

శ్రీ ఎ. భగవంతరావు :— అది నిజంకాదు... అందుచేత ...

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, ఇందాక ముఖ్యమంత్రిగారు చెబుతూ— ఒక సర్కిల్ ఇనస్పెక్టర్ విషయం వచ్చినప్పుడు ఇందులో అఫిషియల్ వర్షన్ ఒకటి వున్నది. రెండో వర్షన్‌కూడా మరొకటి వున్నది అందువలన, దీనిగురించి నేను యిప్పుడు కమిట్ కాదలచుకోవడం లేదు. జాగ్రత్తగా ఆలోచించి చేస్తాం అన్నారు. అలాగే యీ మంత్రిగారుకూడా చెప్పాలిగాని, అక్కడనుంచి వచ్చిన రిపోర్టు చదివేయడం, ఎంక్వయిరీ చేయకుండా, స్వయంగాచూడకుండా, ఆయన కుంటుతున్నారా, లేదా అనేది చూడకుండా, విషయాన్నేమీ పరిశీలించకుండా అదినిజంకాదు. అనిచెప్పడం సరికాదు. మేము దానిని

ఛాలెంజ్ చేస్తున్నాం. ఆయన ఫాక్ట్సులోకి వెళ్లి ఆ విషయాన్నిగూర్చి చెప్పమనండి, మేము అందుకు సిద్ధంగావున్నాం.

Mr. Dr. Speaker — You have got opportunities and there are so many provisions to get it.

Sri k Govinda Rao — He should go and enquire and say whether it is a fact or not.

శ్రీ ఏ. భగవంతరావు .— ఇవాళ వుదయంవరకూ కూడా ఆజైలులో ఏమి జరిగినదో. ఎట్లా జరుగుతున్నదో ఆ ఇనఫర్మేషన్ తీసుకొచ్చాము. He is trying to enforce the discipline దానిని అపార్థం చేసుకోవడంగాని, దానిని యింకొకటికంగా చిత్రించడంగాని మంచిది కాదు. తరువాత, జైలులోవారికి సంబంధించినంతవరకు బాగనే ట్రీట్‌మెంట్ జరుగుతున్నది. ఏడుగురుమాత్రం హంగర్‌స్ట్రయికులో వున్నారు. న్యూస్ పేపర్సు యిప్పించే విషయం, ఇంటర్‌వ్యూస్ యిప్పించేవిషయం, జైలు మాన్యువల్‌లో లేనేలేదు. జైలు మాన్యువల్‌లో లేనివాటిని అధిగమించి యితర ఫెసిలిటీస్ యిప్పించటానికి అవకాశంలేదు. అసలు యీ హంగర్‌స్ట్రయిక్ చేస్తున్నవారు మాకు యీఫెసిలిటీస్ చేయాలి అని హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారా! ఆ విషయమైతానేకాదు. మావో డే సెలబ్రేషన్స్ సందర్భంలో ఇంటర్‌ఫియర్ అయినారని హంగర్‌స్ట్రయిక్ చేశారుగాని, యీ ఫెసిలిటీస్ యివ్వలేదు. కాబట్టి, మేము హంగర్‌స్ట్రయిక్ చేస్తున్నామనడం లేదు, ఆ వుద్దేశ్యముతో వారు చేయడంలేదు. ఈ ఫేసిలిటీస్ మాకు చేయలేదు. కాబట్టి మేము హంగర్‌స్ట్రయిక్ చేస్తున్నాము అని అంటే- I can ui der stand. మావో డెసెలబ్రేషన్స్ మమ్మల్ని జరుపుకోనివ్వలేదు కాబట్టి మేము హంగర్‌స్ట్రయిక్ చేస్తున్నామంటున్నారు. 'ఇజిట్ .... Is it the justsfication for hunger strike? Absolutely not. He has tried to enforce the manual ఇప్పుడేమీలేదు, అంతాబాగనేవుంది. వారుచెప్పినటువంటి ఫెసిలిటీస్‌కూడా ఇంటర్‌వ్యూస్‌గాని. న్యూస్ పేపర్సుగాని కాస్‌ఛెన్ ఫెసిలిటీగాని, లెటర్సు విషయంగాని. యీ ఫెసిలిటీస్ అన్ని కలుగజేయవలసినదిగా మేము డైరెక్షన్ యిచ్చినాము. అవియిప్పుడు రెస్టోర్ అయినవి. కాంగా పీస్‌ఫుల్‌గావుంటే, చేస్తామని చెప్పి మేము రెస్టోర్‌చేశాము. ఇందులో పెద్దగా యిబ్బంది పెట్టిందిఏమీలేదు. The officer is a good and strict man. He is strictly adhering the Manual. The Government is certainly there to take action

శ్రీ చౌదరి సత్యనారాయణ :— సత్యాగ్రహం చేసినవారి విషయం చెప్పారు. సత్యాగ్రహం చేయనివారు కూడా వున్నారుగదా. వారికి ఎందుకు ఇంటర్‌వ్యూస్ రెఫ్యూజ్ చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అన్నిచేశామన్నారు, కిచెన్ కూడా రెస్టోర్ చేశారా?

శ్రీ ఏ. భగవంతరావు :— నావద్ద దానికిసంబంధించి ఇన్‌ఫర్మేషన్ లేదు. మిగతావన్నీ చేశారు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు. — ఒక క్లారిఫికేషన్, డెక్రైము లాకప్ విషయం వుంది. అది రెస్టోర్ చేశారా?

శ్రీ ఎ. భగవంతరావు — ఆ ఇన్‌ఫర్మేషన్ ఇప్పుడు నా వద్ద లేదు.

శ్రీ యస్. వేమయ్య: — అధ్యక్షా, కొల్లా వెంకయ్యగారి విషయం యిక్కడ వచ్చింది. ఆయన కాళ్లు విరిగారా, లేవా? అనేదివిషయం నేను గూడూరులో 21 వ తేదిన యిక్కడకు, శాసనసభకు వచ్చేటప్పుడు రైల్వే స్టేషన్‌లో చూశాను. నడవలేక, మనుష్యులను పట్టుకుని కుంటుతున్నారు. ఆయన శాసనసభ్యులుగావున్నారు ఎం. పి. గా ఉన్నారు. ఎంతో ఇన్‌హ్యూమన్‌గా ఆయనను ట్రీట్ చేయడం జరిగింది. ఆయన కర్ర పట్టుకుని నడుస్తుంటే, కనీసం కర్రను కూడా ఉండనివ్వకుండా, ఆ కర్ర కూడా తీసి వేశారు. కర్ర లేకపోతే మనుష్యులైనా ఉండాలి యిది ఇన్‌హ్యూమన్ ట్రీట్‌మెంట్ అవునా, కాదా? నేను కళ్లారా చూశాను. తిరుపతి వెళ్తుంటే, గూడూరు స్టేషన్‌లో నేనుస్వయంగా చూశాను, మాట్లాడాను. నడవడానికి కనీసం కర్ర కూడా లేకుండా చేశారు మేము యివన్నీ వ్రాసి పంపించాము. అలాగే కిచెన్ విషయమున్నది. వారి డిమాండ్సును కొన్ని అంగీకరించామన్నారు. సంతోషం. ఇన్‌హ్యూమన్‌గా అక్కడ వారిని ట్రీట్‌చేయకుండా చూడాలని చెబుతున్నాను. వెంకయ్యగారు మనందరికి తెలుసు. నేను స్వయంగా చూసి, మాట్లాడి వచ్చాను. ఆ విషయమై మంత్రిగారేమైనా ఎస్యూరెన్సు యిస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు — వెంకయ్యగారు, ప్రత్యేకంగా, యిప్పుడు యింకా సఫర్ అవుతుంటే నేను చూస్తాను.

(5) re · Opening of fair price Shops in the State.

శ్రీ ఆర్. మహానంద: — అధ్యక్షా, మన సివిల్ సప్లయ్స్‌శాఖామాత్యులు యిచ్చిన ఇన్‌ఫర్మేషన్‌బట్టి చూస్తే మన రాష్ట్రంలో 25 వేల గ్రామాలలో 17,353 కరువు గ్రామాలు ఉన్నాయనే విషయాన్ని వారే ఒప్పుకున్నారు. వాటి కొరకు 5 596 షాప్స్, అగస్టు నుంచి యిప్పటివరకు, ఒక లక్ష 39 వేల 319 టన్నులు, బియ్యమైతేనేమి, గోధుమలైతేనేమి, అంతా కలిసి యిచ్చామన్నారు. ఆలెక్కన చూస్తే ఒక్కొక్క షాపుకు నాలుగు మాసాలకూ 185 క్వింటాల్సు వస్తాయి. అధ్యక్షా, కుటుంబంలో అయిదుగురు వుంటే, యిప్పుడు వీరు చెప్పిన 5,596 లో యిచ్చిన కార్డ్సు ప్రకారంగా గాని, వ్రాసిన లిస్టు ప్రకారంగా గాని చూస్తే ఒక నెలకు ఒక కుటుంబానికి ఒకటిన్నర క్వింటాల్‌వంతున యీ షాప్సుకు మొత్తానికి, నెలకు 3,41,830 టన్నులు కావాలి. అంటే నాలుగు మాసాలకు 13,67,280 టన్నులు కావాలి, యిది వారు యిచ్చిన లెక్కల ప్రకారంగానే. కాని, గవర్నమెంటువారు ఎంత యిచ్చారు? 1,39,919 టన్నులు యిచ్చారు. ఇది ఏవిధంగా సరిపోతుంది? కొన్నిచోట్ల వారానికి కిలోవంతున తప్ప యివ్వడం లేదు. ఒక ఉదాహరణ. నా తాలూకాలో పదిహేను వేల కార్డ్సు టెంటెటివ్‌గా యిచ్చారు. ఆ పదిహేను వేల కార్డ్సుకు నెలకు 140 టన్నులు యిస్తే ఏమి సరిపోతాయి? అసలు ఈ మొత్తం విలేజస్‌లో

ఎన్ని విలేజెస్‌లో కరువు ఉన్నదో వారే వారి స్టేట్‌మెంటులో ఒప్పుకున్నారు. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోని వివరాలనే ఒకసారి చూడమనండి. అందువలన, వారు ఇస్తున్న కోటా యీ విలేజెస్‌కు ఏ మాత్రం కూడా చాలడం లేదు. కరువు ప్రాంతాలలో ప్రతి పంచాయతి వద్ద కూడా ఫెయిర్ ప్రైస్ డిపో పెట్టవలసిన బాధ్యత ఉన్నది. లోగడ వున్నది అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు సెంట్రలు గవర్నమెంటు అడిగితే వేల, లక్షల టన్నుల ఆహారధాన్యాలు అధికారయుతంగానూ, అనధికారయుతంగానూ యిచ్చేయడంవల్ల యీనాడు మన రాష్ట్రానికి యీ డిఫిసిట్ వచ్చింది. యిప్పటికైనా సరే కొంత మంది మిల్లర్సు తక్కువకు యిస్తామంటున్నారు, ఆ ఫుడ్ కార్పొరేషను వచ్చే పరిస్థితి కనబడటం లేదు. మంత్రిగారు ధాన్యం ఎక్కువగా సేకరించి యితర ప్రాంతాలు అడిగినప్పుడు, అవతలివారు దుర్భిక్షంతో బాధపడుతున్నప్పుడు లక్షలాది టన్నులు పంపించటం జరిగింది ఈనాడు మనకు సెంట్రలుపూల్‌నుంచి, యితర రాష్ట్రాల నుంచి ఎందుకు ఇవ్వరు? లక్షలాది టన్నులు తెప్పించి. స్టాకు పెంచి ప్రతి పంచాయతీకి ఫెయిర్‌ప్రైస్ షాప్సు ఓపెన్ చేసే ఏర్పాటు చేయాలి మన వల్లా సుబ్బారాయుడుగారు చల్లదనంతో, మెత్తతనంతో వున్నట్లయితే మేము నాశనమైపోతాము. వారు చురుకుతనం పెట్టుకోవాలి. మనకున్న కొద్ది ధాన్యం కూడా యితర ప్రాంతాలకు పోకుండా అరికట్టాలి ఎక్కువగా స్టాఫును వేసి, విజిలెన్సు సెల్‌ను బలపరచాలి. గుంటూరునుంచి, ఒంగోలు ప్రాంతానికి తెచ్చుకోవాలంటే దొంగతనంగా లారీలు తెప్పుకుంటే యిక్కడకు వచ్చేటప్పటికి రు. 1-60 లకు అమ్ముతున్నారు. దానిని అరికట్టి ఎక్కువగా సప్లయి చేయడానికి ప్రభుత్వం పూనుకోక పోతే ఆకలి చావులు తప్పవు. ఇంక మూడు నాలుగు మాసాలకు గాని తిండి గింజలు రావు యిదివరకు మనం సెంట్రలు గవర్నమెంటుకు పంపించాము. ఇప్పుడు అన్నపూర్ణ యింటిలోనే అన్నమే కరువాయనే అన్నట్టుగా యీగతి పట్టింది. కాబట్టి మనం సెంట్రలు గవర్నమెంటుతో దెబ్బలాడి, అవసరమైతే డెప్యూటేషనుపోయి ఎక్కువ కోటాలు తెప్పించుకొని ప్రజలు చావకుండా చూడవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీద వున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్ వేమయ్య — అధ్యక్షా, సి. వి. కె, రావుగారు చెప్పినట్లు రూపాయికి కె. జి. బియ్యం చొప్పున అమ్మిస్తామని చెప్పినమాట మాటగానే ఉండిపోయింది. కొంత మంది కె. జి. రూపాయికి కాదు. రూపాయి పది పైసలకూ, రూపాయి ఇరవై పైసలకూ అమ్ముతున్నారన్నారు. కానీ నెల్లూరు జిల్లాలో రు. 1-38 లకు అమ్ముతున్నారు. అదికోర్సు రైసు కాదని చెప్పవచ్చు. కాని రు. 1-38 లకు అమ్ముతున్నారు. అదే బయట కొనుక్కోవాలంటే రు. 1-75 లకు కాని దొరకడం లేదు. ఫెయిర్‌ప్రైస్ షాపులు ఉన్నాయి కాని వాటిలో గింజలు లేవు. అన్నిచోట్లా ధాన్యాలున్నాయి కాని ఫెయిర్‌ప్రైస్ షాపులలో మాత్రం బియ్యం లేవు. అంటే దీనిని బట్టి ప్రొఫిటీరింగు, బ్లాకుమార్కెటింగు, హోర్డింగు గవర్నమెంటు ఎంకరేజీ చేస్తున్నదా? స్టాక్సు బయటకు వెళ్లడం లేదు. ఫుడ్ కార్పొరేషను ఉన్నది. అక్కడ కొంత ధాన్యమున్నది. ఆ ధాన్యం ఎందుకు రిలీజు చేయరు? కోర్సు

రైసు లేదు. రు. 1-38 పైసలైతే కొనుక్కోండి లేకపోతే లేదు అంటారు. మంత్రిగారు ధాన్యం పంపించే ఏర్పాటు చేస్తామన్నారు. మాకు నాలుగు వేల టన్నులు కావాలి. అక్కడ ఏమి లేవు సామాన్యమైన మనిషికి పనికి వచ్చే రైసు లేవు కాబట్టి వెంటనే సప్లయి చేయాలని చెప్పాము. కొన్ని చోట్ల బియ్యం లేవని ప్రజలు గోల చేస్తున్నారు. వర్కర్సు వుండే చోట్ల ఫెయిర్ ప్రైస్‌షాపులు నామకః మాత్రమే ఉన్నాయి. సప్లయి లేదు. ఫుడ్ కార్పొరేషన్ నుంచి వెంటనే స్టాక్సు రిలీజు చేయమని చెప్పాలి. రు. 1-75 లకు అమ్ముతున్నారనే విషయం మంత్రిగారికి కూడా తెలుసు. ప్రొక్యూరుమెంటుచేసే విధానం మానుకున్నారు. అటువంటప్పుడు ఫుడ్ కార్పొరేషననే వైట్ ఎలిఫెంటును మనం ఎందుకు భరించాలి? వారు చెప్పే ఖర్చులన్నీ వేసుకొని దానిని కన్సూమర్సు భరించాలనడము న్యాయమా? సబ్సిడైజు చేసి ఆ ఖర్చు గవర్నమెంటు భరించాలి కాని శాసనసభలో కిలో బియ్యం రూపాయికి అమ్మిస్తామని ప్రభుత్వం చేసిన వాగ్దానాలను క్రియారూపంలోకి తేకపోవడం న్యాయంకాదు. స్టాక్సు లేవు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోకపోతే ఆకలి దప్పులు తప్పవు. నెల్లూరు జిల్లాలో లారీ పోతుంటే పట్టుకున్న పరిస్థితులు తెలుసు, పొలిస్ పర్మిట్స్ అనీ, కాదని, రైసు వుంటే నూకలనీ, ఇట్లా ఉంటాయి. అకలిదప్పుల బాధలు వచ్చి లా అండ్ ఆర్డరు సమస్యగా పరిణమించే స్థితి రాకుండా ప్రభుత్వం వెంటనే కదలాలి. అన్నిచోట్లా ఫెయిర్‌ప్రైస్ షాప్సు పెట్టాలి. రూపాయికి అమ్మాలని, ఆఖర్చులు అమ్మే వారి నెత్తి మీద వేసుకోవాలంటే వేసుకోలేదు. గవర్నమెంటు ఇచ్చిన వాగ్ధానాన్ని నెరవేర్చడానికి ప్రయత్నం చేయడం లేదు, ట్రాన్సుపోర్టు చార్జీలు అయినవి అందువల్ల రు. 1-20 లు అయినదనేది సరైనదికాదు. ప్రజల యిబ్బందులు తొలగించడానికి క్రొత్త మంత్రివర్యులు చురుకుగా పనిచేస్తారని ఆశిస్తూ, వెంటనే ధాన్యం రవాణా చేయాలని కోరుతున్నాను. నెల్లూరులో చాలా అలజడిగా ఉన్నది, కాబట్టి వెంటనే రెండు మూడు వేల టన్నుల ధాన్యం పంపించాలి

శ్రీ సి. వి. కె. రావు: అధ్యక్షా, గతసారి శాసనసభలో ఈ ఆహార సమస్యగురించి బియ్యం సప్లయి గురించి చర్చకు వచ్చినప్పుడు తమరే అధ్యక్షత వహించారు. అప్పటి విషయం కూడా తమకు జ్ఞాపకం ఉంటుంది. చౌక డిపోల ద్వారా బియ్యం సరఫరా చేయిస్తామని ప్రభుత్వం అన్నది కిలో బియ్యం రూపాయికి సప్లయి చేయిస్తామని ప్రభుత్వము అన్నది. కాని మేము ఆయా ప్రాంతాలకు వెళ్ళి చూచినప్పుడు యిదంతా కూడా మాయ గారడిగానే ఏర్పడింది. నేను స్వయంగా చూచిన కాకినాడ పట్టణంలో చౌక డిపో అని బోర్డు ఉన్నది కాని డిపో లేదు. నేను వెంటనే కలెక్టరుకు ఉత్తరం వ్రాశాను. దాని మీద నేను ఒక స్టేట్‌మెంటు కూడా యిచ్చాను. ఇదంతా మాయగారడీ క్రింద ఉన్నది. ప్రజలు ఆకలి బాధ చేత నానా కష్టాలకు గురైపోతున్నారన్నాను. నాకు కలెక్టరు నుంచి సంతృప్తి కరమైన సమాధాన మేమీ రాలేదు. 4-10-71 న నేను కలెక్టరుకు వ్రాశాను. ప్రభుత్వము యిచ్చిన హామీని సరకు చేయకుండా, ఒక బ్యూరోక్రాట్ త్రోక్కేయడమే కాకుండా కె. జి. రు. 1-20 లకు అమ్మిస్తున్నానని కలెక్టరు అన్నారు. అయితే ప్రభుత్వ హామీ

ఎక్కడ అసలులో ఉన్నది? కలెక్టరు ఉత్తరం 27-9-71 వ తేదీని నాకు 4-10-71 న వచ్చింది. తిరిగి జవాబు వ్రాశాను. రు. 1-20 లకు అమ్మిస్తానని నాకు వచ్చిన లెటరు కాపీలు సివిల్ సప్లయిశాఖ మంత్రిగారికి ఇస్తాను. అప్పుడు యీ మంత్రిగారు బాక్ బెంచ్‌లో వున్నారు. ఇంకొక వెరైటీ రు. 1-11 లకు అమ్మిస్తానన్నారు ఆయన, రూపాయి అమ్మే అప్పుళ్లు రు 1-03 లు అన్నారు. చూచినట్లయితే అప్పుళ్లు ఎక్కడా లేనే లేవు. మామూలు బియ్యం రు. 1-05 లకు, రు. 1-10 లకు అమ్ముతున్నారు. తక్షణం నేను రెవిన్యూ మంత్రిగారికి టెలిఫోను చేశాను రెవిన్యూ మంత్రిగారు వచ్చిన వెంటనే సెప్టెంబరులో ఉత్తరం వ్రాశాను, టెలిఫోన్ చేశాను. రెవిన్యూ మంత్రిగారు అచ్యుతరెడ్డిగారి ఆరోగ్యం బాగా లేదు అనుకొండి. వారిని అనవలసింది లేదు. సివిల్ సప్లయిస్ మంత్రిగారు క్రొత్తగా వచ్చారు వారికి ఉత్తరం వ్రాయలేదు. వారు నాతో సహచరులుగా బాక్ బెంచీలలో కూర్చుంటూ వచ్చినవారు. 19-11-71 వ తేదీన ముఖ్య మంత్రిగారికి ఉత్తరం వ్రాసాను. అవన్నీ ఫైలులో ఉన్నాయి ఎంత బ్యూరాక్రెటిక్, వుడెన్ హార్టెడ్‌నెస్ ఉందో తమ దృష్టికి తెస్తున్నాను. నేను రకరకం పద్ధ నుంచి అసిస్టెంటు పర్చేజ్ ఆఫీసరు నుంచి కలెక్టరు వరకు ముఖ్యమంత్రి వరకు అందరిని అడిగాను. ఈ పద్ధతిలో ఏడిపిస్తున్నారు కాబట్టి సరిదిద్దాలని కోరాను, ఉదాహరణలు యిచ్చాను, రు. 1-30 లకు అమ్ముతున్నారని చెప్పాను. డిప్యూటీ కలెక్టరుగారికి వ్రాశాను. ముఖ్య మంత్రిగారినుంచి నాకు సమాధానం మొన్ననే వచ్చింది. నేను సివిల్ సప్లయిస్ సెక్రటరీకి యిచ్చాను అన్నారు. ఆయన చెక్కు చేసాడో లేదో తెలియదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. — మనం ఎక్కడ ఉన్నాం. కాల్ ఎటెన్షన్‌లో ఉన్నామా?

శ్రీ సి. వి. కె. రావు·— ఇది ఆహార సమస్య గురించి. ధనికవర్గ సమస్యకాదు. లాలూచీ సమస్యకాదు. ముఖ్యమంత్రిగారిని వావిలాల గోపాలకృష్ణయ్యగారు సమర్థించవచ్చును. 2-11-71 వ తేదీన ముఖ్యమంత్రిగారికి ఉత్తరం వ్రాశాను. సెక్రటరీ ఫుడ్ అండ్ అగ్రికల్చర్‌కు వ్రాశాను. ఈ ఫెయిర్ ప్రైసు షాపు లనేవి లేవు. అంతా మాయ, మోసం.

I et him sit here. I am hauling up your Chief Minister.

(Sri Vavilala Gopalakrshnayya was seen standing.)

Mr Deputy Speaker :— He is your Chief Minister also.

Sri C. V. K Rao — Yes, I am hauling uy my Chief Minister. Why should he run away ?

Mr Deputy Speaker.— Don't make personal insinuations.

Sri C. V. K. Rao·— I say "our Chief Minister". With due respect to the Chair, I correct myself.

Are you convinced that the state of affairs is bad? What a bogus thing? What a callous attitude? How they divert from the

subject ? What is the reply from the Secretary, Food and Agriculture Department ? 'I acknowledge receipt kindly address the Chief Minister " I brought this Call Attention Motion, Should they not have the responsibility ? Should they not feel the suffering of the people ? They are so callous I want to tell you how they are implementing I warn them Let them open more fair price shops, and sell rice at rupee one per kilo Let there be no irregularities. Are they considering the complaints I brought to their notice ? Let them deal with the officers who violated it, from the Collector down to commonman They are paying Rs 340 per fair price shop, which goes to the dinner parties of the Collector and dinner parties of the men concerned He must bend his head in shame

Smt T N Anasuyamma — I want a clarification from the Minister for Civil Supplies I want to know the basis on which fair price shops have been opened ? Is it on the basis of population or on the basis of area or whatever it is There are about 2000 villages in my constituency and for the entire taluk of Madanapalle 19 shops are opened of which 9 shops are in the town and 5 only in my constituency, It is a hilly region and it is the biggest constituency in the whole district And each of the fair price shops is 20 to 30 miles apart There are famine road works and about 150 workers are engaged, but only 100 K Gs are supplied The workers do not get any rice from these shops. I want the Minister to tell us whether he is supplying rice to workers engaged in famine works There are only 5 shops in my constituency and I want to ask the Minister if he can open more shops and supply rice to each shop

Sri B. Ratnasabhapathi.— This is part of the debate on Drought conditions. The Minister may reply to the points raised now in his reply on the discussion on Drought conditions

Sri C. Subbarayudu — I have no objection

Sri Pragada Kotaiah — We require at least two hours for discussion on Drought condition.

Mr Deputy Speaker.— Now, the House has agreed to have a discussion sepatately for 2 or 2½ hours. Now, there is only half an-hour left The Opposition Leader alone wants one hour to speak and there are many members who would like to speak. There is no alternative except to continue this on Monday evening It is a very important matter.

Smt. B Jayaprada :— We cannot come on Mondy evening as we have got the Party meeting. Today we have no objection.

Mr. Deputy Speaker:— Would it be all right today ?

Sri C. V K. Rao.— We have other engagements for today evening.

Sri B. Ratnasabhapathi:-- Today we have got the meeting of the Committee on Public Undertakings

Smt. B. Jayaprada — I will consult the Leader and tell you shortly.

PAPERS LAID ON THE TABLE

(1) Amendment to the A P. Sugarcane (Regulation of Supply and Purchase) Rules, 1961

Sri Kakani Venkataratnam:— Sir, I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Rules, 1961 made in exercise of the powers conferred by sub-sections (1) and (2) of section 23 of the Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Act, 1961 and published in Rules Supplement to Part I of the Andhra Pradesh Gazette No 29 dated 28—10—1971.

(2) Amendments to the A. P. Bhoodan and Gramdan Rules, 1965.

Sri A. Bhagavantha Rao:— Sir, on behalf of the Minister for Revenue I beg to lay on the Table a copy of the amendments issued to the Andhra Pradesh Bhoodan and Gramdan Rules 1965 in G. O. Ms. No. 531 Revenue, dated 17—9—1971. and published at pages 353-354 of the Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette dated 14—10—1971 as required under sub-section (3) of section 34 of the Andhra Pradesh Bhoodan and Gramdan Act, 1965.

Mr. Deputy Speaker:— Papers laid on the Table.

DISCUSSION ON DROUGHT CONDITIONS AND FOOD SITUATION IN THE STATE.

శ్రీ బి రత్నసభాపతి:— అధ్యక్షా, ఈ సంవత్సరం కరువు అన్నది చరిత్రలో ఎన్నడూ విననంత భీభత్సం కలిగించింది. అంత ఇంటెన్సిటీతో కరువు వచ్చిందనే దానితో మంత్రివర్గం అంతా ఏకీభవిస్తుందనుకుంటాము. మనం గతంలో కరువు చూచినది 52 వ సంవత్సరంలో. ఆ తరువాత వర్షాభావం వల్లనూ తరువాత సైక్లోను బాధలుకొంత వరకు ఎదుర్కొన్నప్పటికి కూడా 52 సంవత్సరంలో మనం నిజమైన కరువును యెదుర్కొన్నాం. అప్పటినుంచి యింతవరకు ఏదో ఒక రకంగా ఆంధ్రదేశం అప్పుడప్పుడు కరువును ఎదుర్కొంటున్నప్పటికి కూడా యింత తీవ్రమైన కరువు ఇంతవరకు రాలేదని చెబితే దానితో ప్రభుత్వం ఏకీభవిస్తుందనుకుంటాను. కాని ప్రభుత్వం యొక్క చర్యలు ఇంతవరకు ఉన్న తీవ్రతను ఎదుర్కొనడానికి సమగ్రమైన చర్యలు తీసుకున్నదా అనే

ప్రశ్న ప్రతి ఖబురలో ఉదయిస్తుంది. మంత్రులు ఆంధ్రదేశం అంతా తిరిగారు. ఏ జిల్లాలో ఏ ప్రాంతంలో కరువు ఉందో చూశారు. ఆ ప్రాంతాలకు వచ్చినప్పుడు వారి ఉపన్యాసము కూడా వినేటటువంటి అదృష్టం నాకు కలిగింది. కడప జిల్లాకు వచ్చారు. నా జిల్లాకు ఉప ముఖ్యమంత్రిగారు వచ్చారు. ఆహార మంత్రి వచ్చారు. తరువాత మీడియం ఇరిగేషను మంత్రి, మా జిల్లా వారు, బి.సి. రెడ్డిగారు కూడా వచ్చారు. తిరుపతి పోయే మార్గంలో కడప ఉంది కాబట్టి ప్రతి మంత్రి క్రొత్తగా ఉద్యోగం వచ్చినందుకు తిరుపతి పోయేటప్పుడు దారిలో కడపకు వస్తారు. అందుచేత మంత్రులందరూ మా జిల్లా చూసి ఉంటారు. వారు ఉపన్యాసములు యిచ్చారు. అయితే వారి ఉపన్యాసములకు ఈ రోజు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఏలాంటి సంబంధం లేదు అని చెప్పడానికి విచారిస్తున్నాను. యీ రోజు కరువు వల్ల ఉద్భవించినటువంటి సమస్యలు సైక్లోనువల్ల వచ్చిన ప్రాబ్లెమ్సు ప్రప్రథమముగా ఆహార సమస్య. ఆహార ధాన్యాలలో ఈ రోజు ఎందుకు కరువు ఏర్పడింది?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు — అధ్యక్షా, ఇంత ముఖ్యమైన సమస్య చర్చిస్తున్నప్పటికి కాంగ్రెసు బెంచీల మీద ఎవరూ లేకపోవడం విచారకరం.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు — ఆ వైపు డ్రాట్ ఉంది.

Sri Ch. Rajeswara Rao.— Sir, there is no quorum There is drought, as it were, on the Congress benches It is an insult to the House when we are discussing a serious situation

(The quorum bell was rung)

Mr. Dy. Speaker — On Monday evening, we will continue discussion on drought from 4 P M to 6 P M

శ్రీ బి. రత్నసభాపతి — ఈ రోజు తీవ్రమైన కరువు ఉద్భవించడానికి ప్రధానమైన సమస్య ఆహార ధాన్యాల కొరత. ఆహారశాఖామాత్యులుగారు 10 పేజీల నోటు ఒకటి, 7 పేజీల నోటు ఒకటి యిచ్చారు అందుకు వారిని అభినందిస్తున్నాను. వారు యిచ్చిన నోట్ ఇంతా చదివితే ఆశాజనకంగా కనిపించలేదు. ఇంత తీవ్రమైన కరువును ఎదుర్కొంటూంటే ఏమి సమగ్రమైన చర్యలు తీసుకున్నారు. ఏమి ఉపాధి కలిగించారు? కొన్ని కోట్ల జనం కూలి మీద ఆధారపడి ఉన్నారు. వారికి పనులు కలిగించడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారనేది యిదమిద్ధమైన సలహా కాని చేస్తున్నటువంటి కార్యక్రమము గాని లేకపోవడం శోచనీయం. ఆహారశాఖ మంత్రిగారు చాలా క్లియర్గా స్టేట్మెంటు ఇచ్చినందుకు అభినందిస్తున్నాను. ఆహార కొరత ఎందుకు ఏర్పడినదో చాలా వివరంగా చాలా క్లియరుగా యిచ్చారు. అందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. కొరత ఎందుకు వచ్చింది? 67-68 సంవత్సరంలో వారు యిచ్చిన స్టాటిస్టిక్సులో 45,73,630 టన్నుల ధాన్యం ఆంధ్రదేశంలో పండింది. ఆ సంవత్సరం వర్షం బాగా వచ్చింది. పంటలు బాగా పండినవి. మొత్తంవున్నటువంటి 33,99,415 హెక్టారులు ఆంధ్ర దేశంలో సాగుబడి క్రిందకు వచ్చింది. 46,73,630 టన్నులు పండినవి. 70-71 సంవత్సరంలో 33,95,700 హెక్టార్సులో 46,50,100 టన్నులు పండినవి. ఆ సంవత్సరంలో కూడా దాదాపు అంతే వచ్చింది. ఈ రోజు

ఆహార ధాన్యాల కొరత వచ్చిందంటే వర్షాభావం వల్ల కరువు వచ్చిందా లేక ఎందుకు ఆహార ధాన్యాల కొరత వచ్చిందని ఎగ్జామిన్ చేయవలసిందని ప్రశ్నిస్తున్నాను. ఈ రోజు కేవలం నవంబరులో డిసెంబరులో వచ్చిన కరువుకాదు. జూను నుంచి కరువు వచ్చింది. తొలకరి రావలసినప్పుడు రాలేదు. అందుచేత అప్పుడే పంటలు పండడానికి అవకాశం లేదని హెచ్చరించాము. సెప్టెంబరు వరకు సమావేశం ఉన్నప్పుడు వర్షాభావం వస్తున్నది, దానివల్ల కరువు ఏర్పడుతున్నదని హెచ్చరిక చేయడం సుదీర్ఘమైన చర్చలు చేయడము జరిగింది. ఆ చర్చను ఆధారం చేసుకుని ఏమి చర్య తీసుకున్నారని కరువును తీర్చ డానికి ఏమి చర్య తీసుకొన్నారని అడుగుతున్నాను, ఆనాడు తగినంత ప్రొక్యూరుచేశారా? 67-68 లో 6,80,000 టన్నులు ప్రొక్యూరు చేశారు. అది సెంట్రలు గవర్నమెంటు పూల్‌కి పంపించారు 70-71 లో 4,70,000 టన్నులు ప్రొక్యూరు చేశారు. సెంట్రల్ పూల్‌లో గోడౌన్సు లేని కారణం చేత- తగిన కారణాలు కావనుకోండి- 4,70,000 టన్నులు మాత్రమే ప్రొక్యూరు చేశారు. మిగతా ధాన్యం ఎక్కడికి పోయింది? ఏవిధంగా ఆర్టిఫిషియల్‌గా తాత్కాలికంగా మీరు సృష్టించిన కరువుతో పాపాలతో మీరు చేసిన క్రయిమ్స్‌వల్ల ప్రభుత్వం చేసిన దారుణ కార్యక్రమంవల్ల ఈ రోజు ప్రజలు బాధ పడుతు న్నారు ప్రజలు తీవ్రమైన కరువు కాటకాలను ఎదుర్కొంటున్నారు. ఇది ప్రభుత్వము సృష్టించినదని అక్యూజ్ చేస్తున్నాను. అయితే ఒక కారణం చెప్పవచ్చు. ఆ రోజు ఉన్న ముఖ్యమంత్రి ఆ రోజు ప్రభుత్వం మారిపోయింది అని చెప్పవచ్చు. కాని ప్రజలకు వ్యతి రేకంగా ఎవరు ఏ నేరం చేసినా బయటపెట్టి తగు చర్య తీసుకోవలసిన బాధ్యత మీ మీద ఉందా లేదా అని అడుగుతున్నాను. ఆ తరువాత లెక్కలు ఇచ్చారు. 1967-68 సంవత్స రంలో గవర్నమెంటు ప్రొక్యూరు చేసి ఎక్స్‌పోర్టు చేసినది 3,30,330 టన్నులు అన్నారు ఇది గవర్నమెంటువారు స్వాధీనం చేసుకొని ప్రొక్యూరు చేసుకుని ఎక్కడ తరుగు రాష్ట్రములున్నాయో అక్కడ సెంట్రల్ గవర్నమెంటు పాలసీ ప్రకారం పంపారు. 1968-69 లో 69-70 లో ఏ కొద్దిపాటి ప్రొక్యూరు చేసి తరుగు రాష్ట్రాలకు పంపారు. 70-71 లో 5,66,634 టన్నులు ఎగుమతి జరిగింది. అధ్యక్షా, 67-68లో మనకు ఉత్పత్తి ఎంత వుంది? ప్రొక్యూరు చేసినది 4 లక్షల 70 వేల టన్నులు. కాని 5 లక్షల 60 వేలు టన్నులు ఏ విధంగా ఎక్స్‌పోర్టు జరిగింది? గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు ప్రొక్యూర్ చేయగా ప్రైవేటు వర్తకుల ద్వారా 2 లక్షల 13 వేల టన్నులు ఎక్స్‌పోర్టు అయినవి. బ్రోకెన్ రైసు అనే పేరుతో 24,589 వేల టన్నులు ఈ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రా లకు ఎగుమతి చేయబడినవి, పనికిరాని రైసు, మిల్సులో చెడిపోయిన రైస్, డీ కలర్డ్ రైసు అని కారణాలు యిచ్చారు, ఇతర రాష్ట్రాలలో వీటిని ఎవరు తింటున్నారు? పశు వులు తింటున్నవా? మనుష్యులు తింటున్నారా? సోషలిజాన్ని అమలు జరుపుతామని చెబు తున్నారు యీ ప్రభుత్వంవారు. గరీబీ హటావో అంటూ చెబుతూ దేశాన్ని మోసము చేస్తు న్నారు? అక్కడ ఎవరు తింటున్నారు. అటువంటివారు ఈ రాష్ట్రంలో లేరా? ఈ దేశ ములో ఉన్న జనాభాలో 75 పెర్సెంటుకు రోజుకు తలసరి ఆదాయం 65 పైసలు అని

వారి స్టాటిస్టికల్ డిపార్టుమెంటు వారే విశాఖపట్నంలో పబ్లిష్ చేశారు. ఇక్కడి పేదవారు గరీబ్ కాదా? వీరికి ఏమి సౌకర్యాలు కలుగచేస్తున్నారు? ఇక్కడనుంచి ఎక్స్‌పోర్టు చేసి లక్షల రూపాయలు ఆర్జించారు. ఈ ఎక్స్‌పోర్టుకి కారణం ఎవరు? 68 నుంచి 70 వరకు ప్రయివేట్ ట్రేడర్స్ ద్వారా ఎక్స్‌పోర్టు లేనిది ఈ సంవత్సరంలో అనుసరించి కొన్ని లక్షలు గడించి, పేదలకు ద్రోహం చేస్తున్నారని మనవి చేస్తున్నాను This is nothing but unalloyed hypocrisy This Government is nothing but a direct inheritor of Smt India Gandhi's Government What is it doing ? What action are you taking on those people who are criminals ?

నక్సలైట్స్ అని చెప్పి ఎవరినో జైలులో పెట్టి హింసిస్తున్నారు? ఈ ఫ్రీ సొసైటీలో ప్రచారము చేసుకొనడానికి వారికి అవకాశం ఉంది. If they are within the limits of eonstitutionalism, I am telling you, these are the worst criminals, real criminals, not even the Naxalites What action are you taking ? ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పిన మాటలను జ్ఞాపకం చేసుకోవాలి. ఎవరైతే బ్లాకుమార్కెట్ చేస్తారో, పేదవారి కడుపు కొడతారో, ధనాన్ని ఆర్జించడానికి ప్రయత్నం చేస్తారో "on the next trce he must be hanged " అన్నారు. Are you hanging them ? The people running the Government are the real criminals Who are to hang you ? You are in power, you are the people who abuse power and you are the people who cheat the poorest of the poor That is the position now Thereforc, Sir 5 లక్షల 66 వేల టన్నులు ఆంధ్రదేశము నుంచి ఎక్స్‌పోర్ట్ చేయడానికి ప్రైవేట్ ట్రేడర్సుని అలౌ చేసి, ఆర్టిఫిషియల్‌గా, తాత్కాలికముగా స్వలాభము కోసము స్కార్సిటీనికి కలిగించి ఈ విధంగా చేస్తున్నారు. ఇప్పుడు పంటలు పండిస్తున్నారు కాని మనము ఇంకొకరిని భిక్షాటనము అడిగే స్థితికి తీసుకు వచ్చారు అంటే I do not know what to call this Government. I do not know what name is to be given to this Government I do not know whether this Government deserves to exist even for one day It is peoples' condemnation If they have any conscience, their conscience should condemn them This is one thing Secondly You sit there and now you are under the corridors of power and you forget yourself I will put another question, Sir. This question which I am now raising has been discussed in the last Assembly session రూపాయికు కిలో బియ్యం అమ్ముతున్నామన్నారు. ఇవాళ ప్రొద్దున డిస్కషన్ జరిగింది. ప్రభుత్వమువారు ఎంతకు కొన్నారు? వారు చిన్న రైతుల నుంచి, మిల్లర్సు నుంచి ప్రొక్యూర్ చేస్తున్నారు. ఈ రకము రైస్ ఎంతకు కొంటున్నారు? పోయిన సమావేశ కాలములో ఏర్పాటు చేసిన మీటింగుకు ఎఫ్. సి. ఐ. వారు వచ్చారు సివిల్ సప్లయిస్‌వారు వచ్చారు. అపొజిషన్ సభ్యులు, ముఖ్యమంత్రిగారు, ఫుడ్ మినిస్టరుగారు వచ్చారు. అంతా కూర్చొని చర్చ చేస్తే క్వింటాలు 75 రూపాయలకు కొంటున్నట్లు

చెప్పారు. కాని ఎంతకు అమ్ముతున్నారు? రు. 100 లకు అమ్ముతున్నారు. There is difference of Rs. 25/- per quintal in your selling. How do you sell this? Where is this difference going? 35% of the profit you are making. Whatever you call it, whether it is profit or difference there is an actual difference of 35%. I am asking you, Sir, అది ప్రయివేటు ట్రేడర్స్ కాని, ఇంకొకరుకాని 35 పెర్సెంటు పర్చేజింగ్ ప్రైస్ పైన లాభము తీసుకొన్న వారు ఎవరైన వున్నారా? If free trade is allowed, can a private trader expect 35% margin over his purchase price? It is unimaginable. It cannot happen in a competitive society. This is nothing short of unalloyed black-marketing. Can there be greater black-marketing than this? You are cheating the people. It is nothing but cheating and fraud. You are playing on the people. I, therefore, suggest one thing.

If this Government is really genuine in its intentions, in its proclamations, in its professions that it is for socialism, for the poor and for Gharib Hatao, I suggest, let this difference be written off by the Government. Let this difference be underwritten. Let this be subsidised by the Government. This is not the only country or the only State where prices are subsidised by the Government. The neighbouring country, Ceylon, has subsidised its food-stuffs. The prices of foodstuffs have gone up too far. I know the subsidising policy will certainly affect the rural economy of the country; but the amelioration of the poorest of the poor is of greater significance and importance to this Government, or any Government than the economy of the State. So, no economy has greater sanctity than the economic conditions of the poor. Therefore are you prepared to subsidise the prices which are soaring higher than the limits put by any scientific economy. అది లేదు. ప్రతి క్వింటాలుకు రు. 8 లు సర్‌చార్జి చేస్తున్నారు And the Central Government which says that it has invested so much of capital in the purchase of this procured price was collecting so much per quintal as interest. గవర్న్మెంటు కమర్షియల్ కన్సరన్ కాదు. Today, you are purchasing the paddy, procuring the paddy, for the purpose of storing to face situations like this in order to go to the rescue of the poor. I ask this Government or anybody who laughs behind his seat exhibiting his ignorance whether this Government is being run on scientific lines, whether this Government stands for the poor classes about whose lot they proclaim their sympathy from house tops, whether their profession for socialism is real, whether they know the meaning of the word 'socialism', and whether they can allow the procured prices to go up in that manner. Therefore, what I say is నార్మల్ పరిస్థితులలో ఎట్లా అయినా కాని కరువు కాటకాలు, వర్షాభావ

ములో ఉపాధి లేని సమయంలో బ్రతకడమే కష్టముగా వున్నప్పుడు కిలో రూపాయకు ఇస్తున్నాము అంటే అర్థము ఏమిటి? 75 పైసలకు కొని 100 పైసలకు అమ్ముతున్నారు. ఇంత లాభము పొందుతారా? కరువు ఉన్న ప్రాంతాలలో, కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేసిన ప్రాంతాలలో 75 పైసలకు అమ్మండి. వారికి కావలసిన ఆహార ధాన్యాలను దిగుమతి చేసి సప్లయి చేస్తే ప్రభుత్వము చిత్తశుద్ధితో ఫంక్షను చేస్తున్నట్లు చెప్పడానికి ఆస్కారం ఉంటుంది. 1947 నుంచి చూస్తున్నాము మనము ఏ సమావేశములోనూ ఏ ఒక సమస్య గురించి ఎగ్జహాస్ట్ కాలేదు. ఎప్పుడూ అలసిపోలేదు. ప్రతిసారి పునశ్చరణ చేస్తున్నాము. ప్రతి గ్రామానికి మంచినీటి వసతి కల్గించడమనేది ప్రథమ కర్తవ్యం, ప్రతి గ్రామమునకు మంచినీరు కావాలి. బావులు త్రవ్వాలి. వీలైతే ప్రొటెక్టెడ్ వాటరును సప్లయి చేయాలి అని గత 25 సం.ల నుంచి అలసిపోకుండా చెప్పుకొనడము జరుగుతున్నది. 25 సం.ల తరువాత అయినా మంచినీటి సమస్య తీరినదా అని అడుగుతున్నాను. రాయలసీమ అంతా తీసుకోండి. ఉపముఖ్యమంత్రిగారు వచ్చారు. బసిరెడ్డిగారు వచ్చారు. చల్లా సుబ్బారాయుడుగారు వచ్చారు. ఏ గ్రామానికి వారు వెళ్లినా, మాకు ఈనాడు అత్యవసరమైనటువంటి సమస్య మంచినీటి కొరత, ఏ గ్రామంలోనూ మంచినీరు లేదు, రోజు రోజుకు ఊటల లెవల్ తగ్గిపోతున్నది, యీ సమస్యను వెంటనే పరిష్కారము చేయాలి. యీ రోజు అన్నము లేకపోయినా బ్రతుకుతాముగాని నీరు లేకపోతే ఎట్లా బ్రతికేది అని అడిగారు. ఇది ఎట్లా పరిష్కారము అవుతుంది' ఒక సలహా చెబుతాను. యీ డ్రౌటు పరిస్థితి పైన ఎంత మాట్లాడినా, కరువు వల్ల ఉత్పన్నము అయిన సమస్యలను యీ ప్రభుత్వము కల్పించినా కూడా మళ్ళీ ఒక సలహా చెబుతాను. అది తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను ప్రతి హెడ్ క్వార్టర్సులో ఒక రిగ్‌ను ప్రొవైడ్ చేయాలి ప్రత్యేకించి రాయలసీమలో కేవలము బావులు త్రవ్వినందువల్ల మంచి నీరు వస్తుందనే నమ్మకము లేదు. సర్కారు జిల్లాలలో అప్ లాండ్స్‌లో ఇట్లాగే ఉందనుకుంటున్నాను. అదే విధమైన సమస్యలు ఉత్పన్నము అవుతున్నాయి. కేవలము నూతులు త్రవ్వినందువల్ల లాభం లేదు. రిగ్స్ కావాలి. ప్రతి సమితికి రాయలసీమలో ఒక రిగ్‌ను సప్లయి చేయవలసిన అవసరము ఉంది. ఇంతవరకు అంటే జూన్ నుండి నవంబరు ఆఖరు వరకు ఏదో రకంగా ప్రజలు నెట్టుకొనిపోయినారు. That is their intrinsic capacity; they have been accustomed to it ఎన్నో ఏండ్ల నుండి, ప్రతి సంవత్సరం ఒక పైపు గాకపోతే మరొక పైపు కరువు ఉన్నందువల్ల యీ బాధలు అన్ని వారి పార్ట్ ఆఫ్ ది లైఫ్ అయిపోయినాయి వారు భరించకుంటూ వచ్చారు. ఈ జూన్ జులై నుంచి ఇంతవరకు వర్షాలు లేవు. ఒక పైపు కరువు వుంది. ఉపాధి కల్పించాలి. అన్నిటికంటే ముఖ్యమైనటువంటి సమస్య డ్రింకింగ్ వాటర్. ఇంతవరకు ఎట్లాగో నెట్టుకొనిపోయారు. నేను చెప్పబోయేదేమంటే, యీ రోజు నుండి జూన్ వరకు ఉన్నటువంటి పీరియడ్ వెరీ క్రిటికల్ పీరియడ్ ఇక వర్షాలు రావు. ఆ సీజను వెళ్లిపోయింది. రాయలసీమలో డిశంబరు నుండి నిజమైనటువంటి వేసవి వస్తుంది. ఆ రోజున బావులలో వున్నటువంటి నీరు ఎండిపోతుంది.

ఊటలు ఉండవు. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వానికి ఒక బాధ్యత వుంది. ఏ విధంగా మంచినీటి కొరతను తీర్చాలనేది ప్రభుత్వం దీర్ఘంగా ఆలోచించాలని కోరుతున్నాను. దానికి ఒక సలహా. ప్రతి సమితి హెడ్ క్వార్టర్స్‌లో ఒక రిగ్‌ను సప్లయి చేసే ప్రోగ్రాంను యీ రోజు నుండే ఆలోచన చేయాలి. అట్లాగాక మంచినీటి కొరత వచ్చినప్పుడే, ప్రజలు ఆలజడి చేసి ఆర్త నినాదాలు మొదలు పెట్టినప్పుడే చేయి కాల్చుకుంటామంటే కుదరదు. ముందుగానే దూరదృష్టితో యీ సమస్యను పరిష్కారం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటే తప్ప యీ మంచినీటి కొరతను ఎదుర్కొనలేరు. తగిన చర్యలు తీసుకోకపోతే యిది పెద్ద ప్రమాదమైన సమస్యగా తయారవుతుందని మనవి చేస్తున్నాను. మరొకటి, ఆర్థికశాఖామాత్యులుగారు ఇచ్చినటువంటి స్టేట్‌మెంటులో చెప్పారు. ఈ ల్యాండ్ రెవిన్యూ కలక్షన్స్ గురించి కొయర్సివ్ ప్రొసీజరు ఎడాప్ట్ చేయవద్దని చెప్పామని, అటువంటిది జరిగితే సంబంధించిన వారిపై యాక్షన్ తీసుకుంటామన్నారు. ఇది చాలా విచిత్రమైనటువంటి స్టేట్‌మెంటు. ఈ ప్రభుత్వము ఏర్పడినది మొదలుకొని యీ ల్యాండ్ రెవిన్యూ పైన విచిత్రమైన పరస్పర విరుద్ధమైన స్టేట్‌మెంట్లు రావడం చాలా విచారకరంగా ఉంది. మొట్ట మొదట ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. నేను నెల్లూరులో వున్నాను. లచ్చన్నగారు కూడా ఉన్నారు. చాలా సంతోషించాము. పత్రికలో వచ్చింది, ల్యాండు రెవిన్యూ అనేది కేవలం సామాన్య ప్రజల పైన సన్నకారు రైతుల పైన దీని ప్రభావం ఎక్కువగా పడుతున్నది వారికి అన్యాయం జరుగుతున్నది. యిది ఎబాలిష్ చేసే ప్రయత్నములో ప్రభుత్వము ఉందన్నారు. చాలా సంతోషించాము. ప్రత్యేకించి స్వతంత్రపార్టీ వారము చాలా సంతోషించాము. ఎందుకంటే మొట్టమొదటినుండి స్వతంత్రపార్టీ చెబుతూ వచ్చింది. ల్యాండు రెవిన్యూ అక్రమమైనదని అన్యాయమైనదని, దానిని తీసివేయాలని దాని వల్ల ప్రజలకు లాభం లేదు, ప్రభుత్వానికి లాభం లేదు, దానివల్ల సాంఘిక న్యాయము జరుగదు, దానిని తీసిపారవేయడం వల్ల సాంఘిక న్యాయము జరుగుతుందని మౌలికంగా సిద్ధాంతరీత్యా స్వతంత్రపార్టీ చెబుతూ వచ్చింది. దానితో ఇప్పటికైనా యీ ప్రభుత్వము ఏకీభవించింది, దానికి యీ విజ్ఞానము వచ్చిందని చాలా సంతోషించాము. మేము సలహా యిచ్చాము. పేపర్లో వచ్చింది. మేము వెల్‌కం చేస్తున్నాము, యిటువంటి ఆలోచన జరగడం ప్రోగ్రెసివ్‌గా ఈ ప్రభుత్వం నడుపుతుందనేదానికి ఇదొక మచ్చుతునక అని స్టేట్‌మెంటు ఇచ్చాము. ఇంతలో ఇంకొక స్టేట్‌మెంటు వచ్చింది. ప్రభుత్వములో ఇటువంటి ఆలోచన లేదు. ల్యాండు రెవిన్యూ ఉంటుందన్నారు. చాలా విచిత్రంగా వుంది. యిట్లా యీ స్టేట్‌మెంట్లు ఎందుకు ఇచ్చారో తెలియదు. ఆర్థిక మంత్రిగారిని అడుగుతున్నాను. యీ స్టేట్‌మెంట్లలో ఏది నిజం? నిజంగా మీరు ఆలోచన చేస్తున్నారా? ఇటువంటి అక్రమమైన అన్యాయమైన ప్రజావిరుద్ధమైనటువంటి లెజిస్లేషన్‌ను తీసివేయడానికి ప్రయత్నము చేస్తున్నారా? లేకపోతే అట్లాగే వుంచి మళ్ళీ అక్రమంగా చట్టాలు తీసుకు వచ్చి రెవిన్యూ వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా? మీరు ఒకవైపు కరువు ఉందని ఒప్పుకుంటున్నారు. దానికి కావలసిన డబ్బును ఖర్చు పెడుతున్నారు. కరువువున్న

ప్రాంతాలలో ఉపాధి కల్పిస్తున్నామని చెబుతున్నారు మరి ఇంకొక వైపు ల్యాండు రెవిన్యూను స్టాప్ చేయడానికి ప్రయత్నాలు జరగడం లేదు ఒకప్పుడు ఒక స్టేట్‌మెంటు వచ్చింది. కరువువున్న ప్రాంతాలలో ల్యాండు రెవిన్యూను స్టే చేస్తున్నామని దాని మీద మేము రియాక్ట్ చేశాము. ల్యాండు రెవిన్యూ స్టే అంటే ఇంకొకసారి వసూలు చేయాలి. యీ రోజు రైతు ఎట్లాంటి దుస్థితిలో ఉన్నాడు? పంటలు పండించుకున్నా ఆ వచ్చిన పంట సరిపోదు. అతని ఖర్చులకు సరిపోదు. అటువంటప్పుడు నెక్స్ట్ ఇయర్, ఈ సంవత్సరముది ఆ సంవత్సరముది రెండు కలిపి వసూలు చేయాలంటే అది కేవలము అన్యాయము అవుతుంది. అసలు ప్రభుత్వము కరువు ఉందని చిత్తశుద్ధితో నమ్మితే ఈ రోజు, ఆ కలక్షన్సును స్టాప్ చేయాలి. స్టాప్ చేయబడుతుందని ఒక డిక్లరేషన్ ఇవ్వాలి. స్టేచేస్తే లాభము ఏమిటి? ఈ సంవత్సరం వదిలిపెట్టి రేపు పీనల్ ఇంటరెస్టుతో వసూలు చేసే పెద్ద మనుష్యులు తాబేదార్లుగా మీ క్రింద ఉన్నారు, ఇప్పుడు వసూలు చేస్తున్నారు ఒక వైపు కరువుఉంది. ప్రభుత్వము ఇది చేస్తున్నది అందచేస్తున్నది అని చెప్పుకుంటున్నారు. మరొకవైపు అక్కడ వసూల్లు జరుగుతున్నాయి. మాకు తెలియదు, గవర్నమెంటువారు కావలసిన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. ల్యాండు రెవిన్యూ వసూళ్లు స్టాప్ చేయమని వచ్చివుంటుందని ఊహించుకొని వచ్చాను. లేకపోతే కేసులు తీసుకువచ్చివుండేవాడిని. అయినా ఈ విషయములో నేను కాల్‌ఎటెన్షన్ ఇవ్వదలచుకున్నాను- మా ప్రాంతంలో ల్యాండు రెవిన్యూ వసూలు చేయడము అప్పుడే మొదలు పెట్టారు. పంటలు లేని చోట వసూలు చేస్తున్నారు. గ్రామాధికారులు తింటున్నారో, రెవిన్యూ అధికారులు తింటున్నారో ప్రభుత్వానికి వస్తుందో నాకు తెలియదు, వసూలు మాత్రం జరుగుతున్నది. కరువు ఎక్కడైతే వుందని మీరు డిక్లేరు చేశారో అక్కడ ఈల్యాండు రెవిన్యూస్టాప్ చేయవలసిన బాధ్యత, అవసరం వుంది. నేను అడుగుతున్నాను. ల్యాండ్ రెవిన్యూ ఎక్కడైనా కొయెర్సివ్‌మెతడ్స్ ఉపయోగించకుండా వసూలు చేయగలుగుతారా? చిత్తశుద్ధితో దేముడి మీద ప్రమాణము చేసి యీ ప్రభుత్వం కొయెర్సివ్‌మెతడ్స్‌ను ఉపయోగించకుండా ల్యాండ్ రెవిన్యూను వసూళ్లు చేయగలుగుతుందని చెప్పగలరా? కొయర్సివ్‌మెతడ్స్ లేకుండా సడలించి వసూలు చేస్తున్నామని చెప్పడం వట్టి బూటకము, ఇది తమను తాము మోసము చేసుకోవడం తప్ప ప్రజలను మోసము చేయలేరని మనవి చేస్తున్నాను. మొట్టమొదట మీరు చేయవలసింది, ఎక్కడెక్కడైతే కరువు వుందని మీరు అనుకుంటున్నారో అక్కడ తగిన పనులు చేస్తున్నారో, వాటికి సంబంధించి డిక్లేర్ చేయండి. These are the areas which are seriously effected by famine Therefore, collection of land revenue should be immediately stopped'' అనేటటువంటి స్టేట్‌మెంటు యివ్వండి. ఆ స్టేట్‌మెంటు యిస్తేగాని యీ రోజు అక్కడ జరుగుతున్నటువంటి కర్మకాండ ఆగదు. వసూలు అవుతున్న ల్యాండు రెవిన్యూ స్టాప్‌కాదు. అక్కడ ఉపయోగిస్తున్న కొయర్షన్ స్టాప్ కాదు యీ సంవత్సరం, పోయిన సంవత్సరం ఇచ్చినటువంటి లోన్స్ వున్నాయి. అవి యీ రోజు వసూలు చేస్తున్నారు. రైతులు పన్నులు కట్ట

లేని పరిస్థితిలో వుంటే బకాయిలు వసూలు చేస్తే ఎట్లా? రైతులకు ఉపాధిలేదు. నీరులేదు యీనాడు బావులను పూడిక తీయించడానికి అప్పులు యిస్తున్నారు. సబ్సిస్టెన్స్ లోన్స్ యిస్తున్నారు. సీడ్స్‌కు ఎరువులకు లోన్సు యిస్తున్నామని స్టేట్‌మెంటులో చెప్పారు, ఏ పరిస్థితులలో యిస్తున్నారు? వారికి ఆర్థిక పరిస్థితి లేదు. వారు దుస్థితిలో ఉన్నారు. అందువల్ల ప్రభుత్వము వారి రక్షణకు పోవాలి. వారికి సహాయం చేయాలనే ఉద్దేశముతో యిస్తున్నారు. మరొక వైపు లోన్స్ వసూలు చేయాలంటే అట్లాంటి ఉత్తర్వులు యిస్తే దీనిలో ఏమైనా అర్థం వుందా? సెల్ఫ్‌కాంట్రడిక్టరీ ఆర్డర్స్ వల్ల మీరు ఏమి సాధించాలనుకుంటున్నారు.

The House then adjourned till Half past Eight of the Clock on Monday. the 29th November 1971.